RNI NO.TELTEL / 2013 /50370

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

జనంసాక్షి

www.janamsakshi.org

బుధవారం 20.11.2024 | సంపుటి : 11 సంచిక : 129 | పేజీలు : 12 వెల: రూ. 4/-

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

పెరుగుతున్న చలి తీవ్రత..

హైదరాబాద్(జనంసాక్షి): రాష్ట్రంలో చలి తీవ్రత రోజురోజుకు పెరుగుతున్నది. దీంతో పగటి ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. సంగారెడ్డి జిల్లా కోహిర్‌లో 9.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈ సీజన్‌లో రాష్ట్రంలో సింగిల్ డిజిట్ ఉష్ణోగ్రతలు నమోదవడం ఇదే మొదటిసారి. రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి, ఆదిలాబాద్,

మిగతా 2లో..

25 నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు



24న అఖిలపక్ష పార్టీల భేటి

న్యూఢిల్లీ(జనంసాక్షి): పార్లమెంటు శీతాకాల సమావేశాలకు ముహూర్తం ఖరారైంది. ఈ నెల 25 నుంచి డిసెంబర్ 20 వరకు సమావేశాలు కొనసాగనున్నాయి. డిసెంబరు 20 వరకు సమావేశాలు జరపాలని నిర్ణయించినట్లు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి

మిగతా 2లో..

హైదరాబాద్‌కు దీటుగా
వరంగల్ అభివృద్ధి
కిరాయి గూండాల దాడులను చీల్చిచెండాడుతాం

- అభివృద్ధిని అడ్డుకునే కుట్రలను సహించం
- దుర్బుద్ధి పనులను మార్చుకోకుంటే జైలుకే..
- కేసీఆర్ ఫామ్‌హౌజ్ వీడి ప్రజల్లోకి రావాలి
- తెలంగాణను నిండా అప్పుల్లో ముంచారు
- తాగుబోతుల రాష్ట్రంగా తీర్చిదిద్దిన ఘనుడు
- మహిళల అండతోనే అధికారంలోకి కాంగ్రెస్
- వారి అభ్యున్నతికి కట్టుబడి ఉన్నాం
- వరంగల్ ఎయిర్‌పోర్టు నిర్మాణానికి కట్టుబడి ఉన్నాం
- విజయోత్సవ సభలో సీఎం రేవంత్ రెడ్డి

వరంగల్‌బ్యూరో(జనంసాక్షి): తెలంగాణ అభివృద్ధిని అడ్డుకునేలా బీఆర్ఎస్ నేతలు కుట్రలు చేస్తే జైల్లో పెడతాం అని సిఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. కుట్రలు కుతంత్రాలతో అభివృద్ధిని అడ్డుకోలేరని అన్నారు. పదేళ్లపాటు తెలంగాణను దోచుకున్న సొమ్ముతో కిరాయిమనుషులతో అడ్డుకుంటే ఊరుకోబోమని హెచ్చరించారు. వరంగల్ వేదికగా బీఆర్ఎస్ పార్టీపై, ఆ పార్టీ అధినేత కేసీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. గత ప్రభుత్వం చేయలేని పనులు తాము చేస్తుంటే పనులు చేస్తుంటే కుట్రలు, కిరాయి రౌడీలతో అభివృద్ధిని

అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. దుర్బుద్ధితో అభివృద్ధి పనులను అడ్డుకుంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు. కేసీఆర్ అనే మొక్కను తెలంగాణ గడ్డపై మళ్ళీ మొలవ నివ్వనని శపథం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ తెచ్చిన బెల్ట్ షాపులు ఊరురా ఉన్నాయని విమర్శించారు. రాష్ట్రంలో తాగుబోతుల సంఘానికి ఏకైక అధ్యక్షుడు కేసీఆర్ అని.. ఆయన ఫుల్ బాటిల్‌కు బ్రాండ్ అంబాసిడరని ఎద్దేవా చేశారు. అధికారంలో ఉన్న పదేళ్ల పాటు కేసీఆర్ జనాన్ని మత్తులో ముంచెత్తాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తోన్న సందర్భంగా ప్రభుత్వం- ప్రజా పాలన-ప్రజా విజయోత్సవ వేడుకలు నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా మంగళవారం వరంగల్ ఆర్ట్స్ కాలేజీలో

మిగతా 2లో..

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు
సర్వం సిద్ధం
ఝార్ఖండ్‌లో రెండో విడతకు పూర్తైన ఏర్పాట్లు

ముంబై(జనంసాక్షి): మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఒక 'మినీ' సంగ్రామాన్ని తలపించింది. ఆరు ప్రధాన పార్టీలు, ఆ పార్టీలకు చెందిన రాష్ట్ర, కేంద్ర అగ్రనేతల హోరాహోరీ ప్రచారంతో ఇక్కడ తీవ్ర ఉత్కంఠనెలకొంది. 288 అసెంబ్లీ నియోజకవర్గాల్లో నవంబర్ 20న బుధవారం పోలింగ్ జరగనుంది. అధికార మహాయుతి కూటమి, విపక్ష మహా వికాస్ అఘాడి మధ్య పోటీ నువ్వా-నేనా అన్న రీతిలో ఉండనున్న నేపథ్యంలో ఓటర్లు తమ ఓటును వినియోగించుకోబోతున్నారు. ఎన్‌డిఎ కూటమి మళ్లీ అధికారంలోకి వస్తుందని ప్రధాని మోడీ ధీమాగా ఉన్నారు. ఈ క్రమంలో పోలింగ్ కోసం ఎన్నికల సంఘం భారీగా ఏర్పాట్లు చేసింది. ఉద్యోగులు తమ సామాగ్రిని తీసుకుని ప్రత్యేక వాహనాల్లో తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాకు చేరుకున్నారు. ప్రధానంగా 5 నియోజకవర్గాల పైనే అందరి దృష్టి నెలకొంది. ఇక్కడ పోటీ మహా సంగ్రామాన్నే తలపించనుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. వర్లి నియోజకవర్గంలో త్రిముఖ పోటీ నెలకొంది. ఏక్‌నాథ్ షిండే సారథ్యంలోని శివసేన అభ్యర్థిగా మిలంద్ దేవర పోటీ

మిగతా 2లో..

లగచర్ల ఘటన కీలక నిందితుడు
సురేశ్ లొంగుబాటు

కోర్టులో హాజరు పర్చిన పోలీసులు

కొడంగల్(జనంసాక్షి): లగచర్లలో అధికారులపై దాడి కేసులో కీలక నిందితుడు బోగమోని సురేశ్ ఎట్టకేలకు పోలీసుల ఎదుట లొంగిపోయాడు. దీంతో సురేశ్‌ను కొడంగల్ కోర్టులో పోలీసులు హాజరు పర్చారు. కలెక్టర్‌పై దాడి కేసులో సురేశ్‌ను ఏ2గా పోలీసులు ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. ఘటన జరిగిన నాటి నుంచి పరారీలో ఉన్న నిందితుడు మంగళవారం ఉదయం పోలీసుల ఎదుట ప్రత్యక్షమయ్యాడు. కలెక్టర్

మిగతా 2లో..

కాగ్ అధిపతిగా సంజయ్‌మూర్తి
ఏపీ అధికారికి అవకాశం

న్యూఢిల్లీ(జనంసాక్షి): కాగ్ అధిపతిగా ఏపీకి చెందిన సంజయ్‌మూర్తి నియమితులయ్యారు. రాష్ట్రపతి ముర్ము కాగ్ చీఫ్‌గా ఆయనను నియమించినట్టు కేంద్ర ఆర్థికశాఖ వెల్లడించింది. కేంద్ర ప్రభుత్వం ఖర్చు పెట్టే ప్రతీ రూపాయి సరిగా ఖర్చు

మిగతా 2లో..

పీడీఎస్ లీకేజీ నియంత్రణలో
తెలంగాణ రికార్డ్

- అన్ని రాష్ట్రాల కంటే తక్కువ స్థాయిలోనే లీకేజీ
- సివిల్ సప్లై అధికారులను అభినందించిన మంత్రి ఉత్తమ్

హైదరాబాద్ బ్యూరో (జనంసాక్షి) : ఆహార ధాన్యాల లీకేజీలో దేశంలో అన్ని రాష్ట్రాల కంటే తక్కువ స్థాయిని తెలంగాణ నమోదు చేసింది. ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) నుంచి కేవలం 0.3 శాతం మాత్రమే తెలంగాణలో లీకేజీ ఉన్నట్టు వెల్లడి కావడం పట్ల నీటిపారుదల, ఆహారం, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు పీడీఎస్ లీకేజీని విజయవంతంగా నియంత్రించినందుకు సివిల్ సప్లై కమిషనర్, ఆ శాఖ సిబ్బందిని అభినందించారు. అన్ని రాష్ట్రాల్లో ఆహార ధాన్యాల లీకేజీపై ఐసీఆర్ఐఆర్ అధ్యయనం చేసి నివేదికలు వెల్లడించిందని పేర్కొన్నారు. పీడీఎస్ ద్వారా 2.8 కోట్ల మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 6 కిలోల ఉచిత బియ్యాన్ని సరఫరా చేస్తున్నట్టు మంత్రి తెలిపారు. అదనంగా మధ్యాహ్న భోజన పథకం కింద 49 లక్షల మంది విద్యార్థులు, ఖైదీలు, హాస్టళ్లు, అంగన్‌వాడీ కేంద్రాలకు ఉచితంగా ఫోర్టిఫైడ్ బియ్యాన్ని అందజేస్తున్నామని తెలిపారు. బిపిఎల్ కుటుంబాలకు పిడిఎస్ కింద

మిగతా 2లో..

అక్రమ కట్టడాలు కూల్చడమే కాదు..
చెరువుల రక్షణకూ కఠిన చర్యలు
హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడి

సంగారెడ్డి(జనంసాక్షి): అక్రమకట్టడాలు కూల్చివేతలే కాదు..కబ్జా చేసిన చెరువులను పునరుద్ధరిస్తామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నారు. అమీన్‌పూర్ మున్సిపాలిటీలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ పర్యటించారు. వెంకరమణ కాలనీ, శంభునికుంట, అమీన్‌పూర్ పెద్ద చెరువు, హెచ్ఎంటీ స్వర్ణపురి కాలనీ, పద్మరావు నగర్ సరిహద్దు ప్రాంతాల్లో పర్యటించిన రంగనాథ్.. స్థానికులతో మాట్లాడారు. అక్కడ భూములు ఆక్రమించి వేసిన లేఅవుట్లు, ఇతర సమస్యలపై పలువురు స్థానికుల రంగనాథ్ దృష్టికి తీసుకొచ్చారు.

మిగతా 2లో..

కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ
రాజ్యాంగ విరుద్ధం
రెగ్యులరైజ్ జీవో 16ను కొట్టివేస్తూ హైకోర్టు కీలక ఉత్తర్వులు

హైదరాబాద్(జనంసాక్షి): కాంట్రాక్ట్ ఉద్యోగులకు హైకోర్టు షాకిచ్చింది. వారి రెగ్యులరైజేషన్ చెల్లదని తీర్పునిచ్చింది. రెగ్యులరైజ్ అయిన కాంట్రాక్ట్ ఉద్యోగులకు తెలంగాణ హైకోర్టు షాకిస్తూ...సెక్షన్ 10ఏ ప్రకారం తీసుకొచ్చిన జీవో 16ను తెలంగాణ హైకోర్టు మంగళవారం నాడు కొట్టివేసింది. కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేయడం రాజ్యాంగ విరుద్ధం అని హైకోర్టు స్పష్టం చేసింది. జీవో 16 ద్వారా గత బిఆర్ఎస్ ప్రభుత్వం వేలాది మందిని రెగ్యులరైజ్ చేసింది. ముఖ్యంగా విద్య, వైద్య శాఖల్లోనే ఎక్కువ మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించింది. తాజాగా హైకోర్టు సంచలన తీర్పుతో రెగ్యులరైజ్ అయిన కాంట్రాక్ట్ ఉద్యోగుల భవితవ్యం మళ్లీ ఆందోళనలో పడింది. బీఆర్ఎస్ ప్రభుత్వం రెగ్యూలరైజ్ చేసిన ఉద్యోగులను తిరిగి కాంట్రాక్ట్ ఉద్యోగులుగా కొనసాగించాల్సి ఉంటుందని హైకోర్టు ఆదేశాలు ఇచ్చిందని పిటిషనర్లు తెలిపారు. అయితే దీనిపై హైకోర్టు నుంచి తమకు ఆర్డర్ కాపీ వస్తే స్పష్టత వస్తుందని అధికారులు చెబుతున్నారు. తెలంగాణలో కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తూ సెక్షన్ 10ఏ ప్రకారం జీవో 16ను కెసిఆర్ ప్రభుత్వం తీసుకుని వచ్చింది. డిగ్రీ, జూనియర్, పాలిటెక్నిక్ కళాశాలల్లో

మిగతా 2లో..

ఎన్‌కౌంటర్‌లో కీలక మావోయిస్ట్ నేత మృతి
ఉడిపిలో జరిగిన ఎదురుకాల్పుల్లో మరణించిన విక్రమ్ గౌడ్

హైదరాబాద్(జనంసాక్షి): 20 ఏళ్లుగా కర్ణాటకకు కంటిలో నలుసుగా ఉన్న మోస్ట్ వాంటెడ్ మావోయిస్ట్ కిల్లర్ విక్రమ్ గౌడ్ ఎన్‌కౌంటర్‌లో హతమయ్యాడు. ఉడిపిలో జరిగిన ఎదురుకాల్పుల్లో విక్రమ్ గౌడ్ మృతిచెందాడు.నక్సల్ నాయకుడు విక్రమ్ గౌడ హతమైనట్లు రాష్ట్ర హోంమంత్రి జి పరమేశ్వర ధృవీకరించారు. విక్రమ్ గౌడ్ మావో కార్యకలాపాల్లో చురుగ్గా ఉంటాడని.. రాష్ట్రాల మధ్య నిత్యం తిరుగుతున్నాడని తెలిపారు. 2018 నుంచి

మిగతా 2లో..

రాజ్యహింసతో రాష్ట్రం తల్లడిల్లుతోంది
రోజుకో చావుతో తెల్లవారుతోంది: కేటీఆర్

హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అసమర్థ పాలన కారణంగా ఆర్థికంగా చితికిపోయి రైతులు, ఆటోడ్రైవర్లతోపాటు వివిధ వర్గాలకు చెందిన వారు నిత్యం ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. దీనిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా కవితాత్మంగా, తీవ్రంగా స్పందించారు. రోజుకో చావుతో తెలంగాణ తెల్లారుతోందని, కాంగ్రెసోడి కుట్రలకు బలైపోతున్నదని మండిపడ్డారు. రాజ్యహింసతో

మిగతా 2లో..

జీ 20 సదస్సులో మోదీ బిబీ.. బిజీ..
ప్రపంచ దేశాధినేతలతో కీలక భేటీలు..

రియో డి జనిరో(జనంసాక్షి): బ్రెజిల్‌లోని రియో డి జనిరోలో జరుగుతున్న జీ 20 సదస్సులో భారత ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఆయన పలువురు దేశాధినేతలతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు.ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్‌తో ప్రధాని మోదీ భేటీ అయ్యారు. 'నా స్నేహితుడు, అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్‌ను కలవడం ఎంతో సంతోషంగా ఉంది. భారత్, ఫ్రాన్స్‌లు అంత రిక్షం, ఇంధనం, ఏఐ వంటి ఇతర రంగాలలో సన్నిహితంగా పనిచేయడంపై చర్చించాం. ఇరుదేశాల ప్రజల మధ్య సంబంధాలను బలపరిచేందుకు పనిచేస్తాం' అని మోదీ ఎక్స్ వేదికగా తెలిపారు. ఈ ఏడాది ప్రారంభంలో పారిస్ వేదికగా జరిగిన ఒలింపిక్స్‌ను సమర్థంగా నిర్వహించారని మెక్రాన్‌ను ప్రశంసించినట్లు మోదీ వెల్లడించారు. ఈ సమావేశం భారత్- ఫ్రాన్స్ వ్యూహాత్మక భాగస్వామ్యంగా విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ అభివర్ణించింది. బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్‌తోనూ మోదీ చర్చించారు. 'రాబోయే కాలంలో సాంకేతికత, గ్రీన్ఎనర్జీ, భద్రత, ఆవిష్కరణ వంటి రంగాల్లో బ్రిటన్‌తో కలిసి పనిచేసేందుకు ఆసక్తిగా ఉన్నాం. వాణిజ్యంతో పాటు సాంస్కృతిక సంబంధాలను సైతం బలపరచాలను కుం టున్నాం' అని మోదీ తెలిపారు. మరోవైపు ఇటలీ, యూకే, ఇండోనేషియా, నార్వే, పోర్చుగల్‌తో సహా పలు దేశాధినేతలతోను మోదీ సమావేశమయ్యారు.

కాంగ్రెస్‌వి అపజయోత్సవాలు
మాజీ మంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్(జనంసాక్షి): కాంగ్రెస్ ప్రభుత్వంవి విజయోత్సవాలు కాదు.. అపజయోత్సవాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు విమర్శలు చేశారు. అన్ని వర్గాలను సక్సెస్ ఫుల్‌గా కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ రెడ్డి వరంగల్ వేదికగా అన్ని వర్గాల

మిగతా 10లో..

ఏం చేశారని సంబరాలు?
హామీల చర్చపై రేవంత్ సవాలును స్వీకరిస్తున్నా ఎంపి ఈటెల రాజేందర్

మోడీ ఆహ్వానం మేరకు ..
భారత్‌కు పుతిన్

న్యూఢిల్లీ(జనంసాక్షి): రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ త్వరలో భారత్ సందర్శిస్తారని క్రెమ్లిన్ ఈ రోజు తెలిపింది. మాస్కో-న్యూఢిల్లీలు షెడ్యూల్ ఖరారు చేసేందుకు పనిచేస్తున్నట్లు వెల్లడించింది. పుతిన్ తన పర్యటనలో ప్రధాని నరేంద్రమోడీని కలవనున్నారు. అక్టోబర్ చివరలో బ్రిక్స్ సదస్సులో ఇరువురు నేతలు కలిశారు. ఈ పర్యటన సందర్భంగా పుతిన్‌ని భారత్‌లో పర్యటించాల్సిందిగా ప్రధాని మోడీ ఆహ్వానం పంపారు. రష్యా-ఉక్రెయిన్ సమస్యని ప్రస్తావిస్తూ.. శాంతియుత పరిష్కారాన్ని భారత్ విశ్వసిస్తుందని మోడీ పుతిన్‌కి తెలియజేశారు. "రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో తాము అన్ని వర్గాలతో టచ్‌లో ఉన్నాము. అన్ని వివాదాలను చర్చలతో పరిష్కరించుకోవాల నేది మా వైఖరి.

మిగతా 2లో..

రష్యాపై ఉక్రెయిన్ క్షిపణుల వర్షం
యుద్ధంలో అణ్వాయుధాల వినియోగానికి పుతిన్ గ్రీన్ సిగ్నల్

న్యూఢిల్లీ(జనంసాక్షి): ఉక్రెయిన్-రష్యా యుద్ధంలో కీలక పరిణామం సంభవించింది. ఇటీవల అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ రష్యాలోని సుదూర ప్రాంతాల్లో దాడి చేసిందుకు వీలుగా క్షిపణుల వాడకానికి అనుమతి ఇచ్చాడు. తాజాగా ఉక్రెయిన్ అన్నంత పనిచేసింది. రష్యాలోని పలు ప్రాంతాలపై %ూూూజమీ% క్షిపణులతో దాడులు చేసినట్లు తెలుస్తోంది.ఈ పరిణామంలో ఉక్రెయిన్ మరింత సంక్షోభంలో చిక్కుకోబోతోంది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మంగళవారం అణ్వాయుధ విస్తృత వినియోగానికి అనుమతిని ఇచ్చే డిక్రీపై సంతకం చేశారు. తమపై దాడులు నిర్వహిస్తే అణ్వాయుధాలను ఉపయోగించేందుకు ఈ నిర్ణయం సహకరిస్తుంది. అయితే, తాజాగా ఉక్రెయిన్ చేసిన

మిగతా 2లో..

ఇండియా - చైనా చర్చల్లో పురోగతిని స్వాగతిస్తున్నాం
ఆ దేశ విదేశాంగ మంత్రితో జైశంకర్ భేటీ..

న్యూఢిల్లీ(జనంసాక్షి): బ్రెజిల్‌లోని రియో డి జనిరోలో కొనసాగుతున్న జీ20 శిఖరాగ్ర సదస్సులో భాగంగా కేంద్రమంత్రి జైశంకర్ చైనా విదేశాంగ శాఖ మంత్రి వాంగ్ యితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా భారత్-చైనా సరిహద్దు ప్రాంతాల్లో వాస్తవాధీన రేఖ వెంబడి బలగాల ఉప సంహరణ విషయంలో ఇరు దేశాలు కొంత పురోగతి సాధించాయని చెప్పుకొచ్చారు. ఇది స్వాగతించదగ్గ విషయం అని పేర్కొన్నారు. ఇది ఇతర

మిగతా 2లో..

మణిపూర్ వ్యవహారంలో రాష్ట్రపతి జోక్యం చేసుకోవాలి
మల్లికార్జున ఖర్గే లేఖ

న్యూఢిల్లీ(జనంసాక్షి): ఈశాన్య రాష్ట్రం మణిపుర్‌లో కొంతకాలంగా మళ్లీ హింసాత్మక ఘటనలు చోటు చేసుకుంటున్నాయని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపుతప్పాయని, వాటిని పునరుద్ధరించేందుకు ఈ వ్యవహారంలో జోక్యం చేసుకోవాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కోరారు. ఈ మేరకు ఆయన రెండు పేజీల లేఖ రాశారు. మణిపుర్‌లో మానవహక్కుల

మిగతా 2లో..

జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం
20.11.2024

ఈదమ్మ మాత అనుగ్రహముతో అందరూ సంతోషంగా వుండాలి

ఉప్పల శ్రీనివాస్ గుప్త

హైదరాబాద్(జనంసాక్షి): ఈదమ్మా మాత అనుగ్రహముతో అందరూ సంతోషంగా ఉండాలని ఱఖఅఅ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. నాగోల్ లోని ఈదమ్మ మాత తృతీయ వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల శ్రీనివాస్ గుప్త ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో అందరూ సంతోషంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తుంది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణ , చుకయ్య, శంకర్, లక్ష్మి నారాయణ, శ్రీనివాస్, మధు, కార్తిక్ , విజయ్, సంజీవ్, విష్ణేష్, చైతన్య కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌కౌంటర్‌లో కీలక మావోయిస్ట్ నేత మృతి

కర్ణాటకలో నక్సల్స్ కార్యకలాపాలు చాలా తక్కువగా ఉన్నాయని పేర్కొన్నారు. రెండు దశాబ్దాలుగా విక్రమ్ గౌడ్ పోలీసులకు తప్పించుకుని తిరుగుతున్నాడు. సోమవారం ఉడిపిలోని కబ్బినాలే అడవుల్లో యాంటీ నక్సల్ ఫోర్స్ ఆపరేషన్ నిర్వహించింది. వారికి ఎదురుపడ్డ విక్రమ్‌ను యాంటీ నక్సల్ ఫోర్స్ హతమార్చింది. ఉడిపి జిల్లాలో మావోయిస్టుల ఎన్‌కౌంటర్ జరగడం ఇదే మొదటిసారి. ఐదుగురు మావోయిస్టులు కిరాణా సామాగ్రి తీసుకునేందుకు వచ్చినట్లు ఉడిపి పోలీసులకు సమాచారం అందింది. దీంతో ఉడిపి పోలీసు సిబ్బంది హెబ్రీ తాలూకా సమీపంలోని ఒక ప్రదేశానికి వెళ్లారు. విక్రమ్ గౌడ్ నక్సల్స్ ఉద్యమంలో కీలక వ్యక్తి అని, దశాబ్దాలుగా పట్టుబడకుండా తప్పించుకున్నాడని హోంమంత్రి పరమేశ్వర తెలిపారు. "నక్సల్ గ్రూప్ చురుకుగా ఉండేది, మరియు విక్రమ్ చాలా కాలంగా వాంటెడ్ నక్సల్ నాయకుడు. ఆపరేషన్ సమయంలో అతను పోలీసు అధికారులపై కాల్పులు జరిపాడు, ప్రతీకార చర్యను ప్రేరేపించాడు, దాని ఫలితంగా అతని మరణానికి దారితీసింది,"అని పరమేశ్వర చెప్పారు. కబ్బినాలే అటవీ ప్రాంతంలో ఎన్‌కౌంటర్ జరిగిందని పేర్కొన్నారు. విక్రమ్ గౌడ్ ఎదురుపడగా.. అతనితో పాటు మరో ఇద్దరు ముగ్గురు వ్యక్తులు అడవిలోకి తప్పించుకున్నారని హోంమంత్రి వెల్లడించారు. మిగిలిన అనుమానితుల జాడ కోసం ఏఎన్ఎఫ్ బృందం కూంబింగ్ కార్యకలాపాలను ముమ్మరం చేసిందని మంత్రి తెలిపారు.

25 నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు

కిరణ్ రిజిజు తెలిపారు. సమావేశాల్లో భాగంగా 24న అఖిలపక్ష భేటీని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. పార్లమెంట్‌అనెక్స్‌లో ఈ భేటీ ఉంటుంది. పార్లమెంట్ సమావేశాలకు ముందు అఖిలపక్ష భేటీ నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ సమావేశాల్లో నిర్మాణాత్మక చర్చ ఉంటుందని భావిస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశాల్లో పలు బిల్లులు, అంశాలపై చర్చిస్తామన్నారు. నిర్మాణాత్మక చర్చ కోసం ఎదురు చూస్తున్నామని పేర్కొన్నారు. నవంబర్ 24న కేంద్రం అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసింది. పార్లమెంట్ హౌస్ అనెక్స్‌లో ఉదయం 11 గంటలకు ఈ సమావేశం జరగనుందని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజుజు మంగళవారం ప్రకటించారు. పార్లమెంట్ ఉభయసభల్లోని అన్ని రాజకీయ పార్టీల ఫ్లోర్ లీడర్లను సభా వ్యవహారాలపై చర్చించేందుకు కేంద్రం సమావేశానికి ఆహ్వానించింది. సభ సజావుగా సాగడంతో పాటు ముఖ్యమైన అంశాలపై భేటీలో చర్చించే అవకాశం ఉన్నది. నవంబర్ 25 నుంచి డిసెంబర్ 20 వరకు పార్లమెంట్ శీతాకాల సమావేశాలు నిర్వహించనున్నట్లు కేంద్రం ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. అదేవిధంగా రాజ్యాంగాన్ని ఆమోదించి 75 ఏండ్లు పూర్తయిన సందర్భంగా సంవిధాన్ సదన్ సెంట్రల్ హాల్‌లో ఈ నెల 26న ప్రత్యేక వేడుకలు జరగనున్నాయి. 1949 నవంబర్ 26న రాజ్యాంగ సభ మన రాజ్యాంగాన్ని ఆమోదించిన న్యూఢిల్లీలోని సంవిధాన్ సదన్ సెంట్రల్ హాల్‌లో ఉభయ సభల సభ్యులు సమావేశం కానున్నారు. కాగా ఇదివరకూ నవంబర్ 26ను జాతీయ న్యాయ దినోత్సవంగా నిర్వహించేవారు. కానీ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 125వ జయంతిని పురస్కరించుకొని 2015 నుంచి నవంబర్ 26ను కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ దినోత్సవంగా ప్రకటించిన విషయం తెలిసిందే. మరోవైపు ఈ శీతాకాల సమావేశాల్లో జమిలి ఎన్నికలు, వక్ఫ్ సవరణ బిల్లు మొదలైనవి సభ ముందుకు రాబోతున్నట్టు తెలిసింది. ఈ సమావేశాల్లోనే వక్ఫ్ సవరణ బిల్లును ఆమోదింపజేస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఇప్పటికే ప్రకటించారు. గురుగావ్ ఎన్నికల ప్రచారంలోనూ ఆయన ఈ అంశాన్ని ప్రస్తావించారు. మరోవైపు విపక్షాలు జమిలి ఎన్నికలు, వక్ఫ్ సవరణ బిల్లు-2024ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. దీంతో విపక్షాలు, అధికార ఎన్డీయే కూటమి సభ్యుల మధ్య పార్లమెంట్‌లో వాడి వేడి చర్చ సాగే అవకాశం ఉంది.

ఇండియా - చైనా చర్చల్లో పురోగతిని స్వాగతిస్తున్నాం

అవకాశాలకు ద్వారాలు తెరుస్తుందని చెప్పుకొచ్చారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలతో పాటు తదుపరి కార్యాచరణపై చర్చలు జరిపినట్లు భారత విదేశాంగ మంత్రి జైశంకర్ చెప్పుకొచ్చారు. అలాగే, అంతర్జాతీయ రాజకీయాల్లో ఇరు దేశాల ప్రాముఖ్యతను ఈ భేటీలో తమకు గుర్తు చేసిందని వెల్లడించారు. ఇక, 2020 జూన్ 15వ తేదీన తూర్పు లద్దాఖ్‌లోని గల్వాన్ లోయలో భారత్- చైనా సైనికుల మధ్య జరిగిన ఘర్షణ ఉద్రిక్తతకు దారి తీసింది. ఈ ఘర్షణలో తెలంగాణకు చెందిన కర్నల్ సంతోష్ బాబు సహా 20 మంది భారత సైనికులు మరణించారు. చైనా సైనికులు కూడా భారీగా చనిపోయారు. కానీ ఆ సంఖ్యను తెలపలేదు. ఈ పరిస్థితుల నేపథ్యంలో ఇరు దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తత కొనసాగింది. వాటిని నివారించేందుకు భారత్- చైనా మధ్య అనేక దఫాల చర్యలు జరిగాయి. నాలుగేళ్లుగా కొనసాగుతున్న ఉద్రిక్తతలకు తాజాగా ముగింపు పలుకుతూ ఇటీవల ఇరు దేశాలు కీలక గస్తీ ఒప్పందం చేసుకున్నాయి. కాగా ఈ నేపథ్యంలోనే అక్కడ ఓ ఆసక్తికరమైన ఘటన జరిగింది. ఈ సమ్మిట్ తర్వాత సంప్రదాయంగా ప్రపంచ దేశాధినేతలు దిగే ఫోటోలో అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, కెనడా ప్రధాన మంత్రి జస్టిన్ ట్రూడో, ఇటలీ ప్రధాని జార్జియా మెలొనీలు కనిపించకపోవడం చర్చనీయాంశమైంది. అయితే, ఫొటో దిగే సమయంలో బైడెన్, ట్రూడోలు ద్వైపాక్షిక అంశాలపై చర్చ జరుపుతున్నట్లు సమాచారం. అయితే, సరైన ఏర్పాట్లు చేయకపోవడం వల్ల నాయకులంతా రాక ముందే పలువురు దేశాధినేతలు ఫోటో దిగేశారని అమెరికాకు చెందిన ఓ అధికారి చెప్పుకొచ్చారు. చివరకు జో బైడెన్, జస్టిన్ ట్రూడో, జార్జియా మెలోనీలు ప్రత్యేకంగా ఫోటో దిగారు. ఇక, యూఎస్ అధ్యక్షుడిగా జో బైడెన్‌కు చివరి జీ20 సమ్మిట్ అయినందున ఆయన ఫొటోలో కనిపించకపోవడం ప్రస్తుతం చర్చ కొనసాగుతుంది. మరోవైపు ఈ శిఖరాగ్ర సమావేశానికి రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సైతం గైర్హాజరు అయ్యారు.

రాజ్యహింసతో రాష్ట్రం తల్లడిల్లుతోంది

రాష్ట్రం నిత్యం తల్లడిల్లుతోందని, గాయాలతో గోడుగోడునా విలపిస్తోందని విమర్శించారు. రైతు రారాజుగా బ్రతికిన తెలంగాణలో అన్నదాతల ఆత్మహత్యలు నిత్యకృత్యమాయెనని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధికి చిరునామాగా మారిన రాష్ట్రంలో జీవనోపాధి కరువై బడుగులు బలిపీఠం ఎక్కవట్టెనని ఆయన వాపోయారు.

హైదరాబాద్‌కు ధీటుగా వరంగల్ అభివృద్ధి

ప్రజా పాలన విజయోత్సవ తొలిసభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతి థిగా హాజరై సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించారు. భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్ మాట ఇచ్చి.. పదేళ్లలో రుణమాఫీ చేయలేదని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఆరు నెలల్లోనే రుణమాఫీకి రూ.18వేల కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పారు. ఒక్కసారి ఓడిస్తే.. మళ్లీ ప్రజల మొహం చూడరా? అధికారం ఇస్తే దోచుకోవడం.. ఓడిస్తే ఫామ్‌హౌస్‌లో కూర్చోవడమేనా మీ పని అని ప్రశ్నించారు. ప్రజల మీద ప్రేమ ఉంటే ఎందుకు ప్రజల మధ్యకు రావడం లేదని నిలదీశారు. నిజంగా ప్రజలు కష్టాల్లో ఉంటే వాళ్ల మధ్యకు వచ్చి ఎందుకు అడగటం లేదన్నారు. రాహుల్ గాంధీని చూసి కేసీఆర్ బుద్ధి తెచ్చుకోవాలన్నారు. మూడుసార్లు అధికారం దక్కకపోయినా.. రాహుల్ గాంధీ ప్రజల మధ్యే ఉన్నారని గుర్తు చేశారు. ప్రధాన ప్రతిపక్ష నేతగా కేసీఆర్ తన బాధ్యతను ఎందుకు నిర్వర్తించడం లేదని నిలదీశారు. రాష్ట్ర ఆదాయం నెలకు రూ.18500 కోట్లలో రూ.6500 కోట్లు జీతాలు రూపంలో.. మరో రూ.6000 కోట్లు కేసీఆర్ చేసిన అప్పులకు వడ్డీ రూపంలో పోతున్నాయని తెలిపారు. దీనిపై అసెంబ్లీలో చర్చ పెడదాం రావాలని కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్‌కు సవాల్ విసిరారు. నువ్వు అసెంబ్లీకి రావు.. ఇద్దరు చిల్లరగాళ్ళను పదిలావని కేటీఆర్, హరీష్ రావుపై ఘాటు విమర్శలు చేశారు. అభివృద్ధిని అడ్డుకోవాలని ఎవరైనా కుట్రలు కుతంత్రాలు చేస్తే జైల్లో పెట్టీ ఊచలు లెక్క పెట్టిస్తామని హెచ్చరించారు. 11 నెలల్లోనే ప్రజలు ఏం కోల్పోయారో వాళ్లకు తెలిసొంచ్చిదన్న కేసీఆర్ వ్యాఖ్యలకు సైతం కౌంటర్ ఇచ్చారు. కేసీఆర్ మీరు ఫామ్ హౌజ్‌లోనే ఉండండి.. ప్రజలు ఏం కోల్పోలే.. మీ ఇంట్లో నలుగురి పదవులు మాత్రం పోయాయని రివర్స్ కౌంటర్ ఇచ్చారు. దీంతో 50వేలమందికి ఉద్యోగాలు వచ్చాయని అన్నారు. బీఆర్ఎస్ అధికారం దిగిపోతే కేసీఆర్, కుటుంబ సభ్యుల ఉద్యోగాల ఊడాయి తప్ప.. రాష్ట్రానికి ఏం కాలేదు. కేసీఆర్.. హాయిగా మీరు ఫామ్ హౌస్‌లో పడుకోండి. అవసరమైతే అక్కడే వైన్ షాప్ ఏర్పాటు చేయిస్తా. మీ ఉద్యోగాలు పోయాయి కాబట్టి రైతులకు రుణమాఫీ జరుగుతోంది. ఇంకా కొంతమందికి సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీ జరగలేదు. కచ్చితంగా చేసి తీరుతాం. అభివృద్ధిపై చర్చకు బిర్లా-రంగాలు సిద్ధమా..? రైతు రుణమాఫీ చేస్తే అభినందించాల్సింది పోయి విమర్శిస్తున్నారు. వరి వేస్తే ఉరే అని కేసీఆర్ అనలేదా?. ఆయన ఏం చెప్పాలనుకుంటున్నారో అసెంబ్లీకి వచ్చి చెప్పాలి. నువ్వు ఎప్పుడంటే అప్పుడు అసెంబ్లీ పెట్టిస్తా. కేసీఆర్ ప్రజల్లోకి వచ్చి మాట్లాడాలి. ఆయన రాకుండా ఇద్దరు చిల్లరగాళ్లను పంపుతున్నారని మండిపడ్డారు. వరంగల్‌ను అభివృద్ధి చేస్తే సగం తెలంగాణను వృద్ధిలోకి తీసుకొచ్చినట్లేనని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఉత్తర తెలంగాణకే తలమానికంగా వరంగల్ ను అభివృద్ధి చేస్తామన్నారు. వరంగల్ జిల్లా మంత్రి, ఇన్‌ఛార్జ్ మంత్రి పట్టుబట్టి అభివృద్ధి పనులను సాధించుకున్నారని చెప్పారు. విమానాశ్రయంతో వరంగల్ రూపురేఖలు మారనున్నాయన్నారు. చాలా రాష్ట్రాల్లో నాలుగైదు విమానాశ్రయాలు ఉన్నాయని.. తెలంగాణలో మాత్రం ఇప్పటివరకు ఒకేఒక ఎయిర్‌పోర్టు ఉందన్నారు. ఇందిరమ్మ రాజ్యం రావాలని ప్రజలంతా కోరుకున్నారని.. తమను దీవించి పదవులిచ్చిన ప్రజలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆడబిడ్డలను కోటీశ్వరులుగా మార్చేందుకు ఈ ప్రభుత్వం కంకణం కట్టుకుందన్నారు. గత ప్రభుత్వంలో కొన్నేళ్లపాటు మహిళా మంత్రి కూడా లేరని గుర్తు చేశారు. కాళోజీ కళాక్షేత్రాన్ని పూర్తి చేసేందుకు గత ప్రభుత్వానికి పదేళ్లపాటు మనసొప్పలేదని, ఎంతో పట్టుదలతో కాళోజీ కళాక్షేత్రాన్ని పూర్తి చేశామన్నారు. వరంగల్ గడ్డ నుంచి రైతులందరికీ మరోసారి మాట ఇస్తున్నా. సాంకేతిక కారణాల వల్ల కొందరికి రూ.2లక్షలలోపు రుణమాఫీ వర్తించలేదు. ఇచ్చిన మాట ప్రకారం రుణాలన్నీ మాఫీ చేస్తాం అని సీఎం ప్రకటించారు. తెలంగాణ గడ్డపై సూర్య, చంద్రులు ఉన్నంత వరకూ ఇందిరమ్మ రాజ్యంలో పేద ప్రజలు, ఆడబిడ్డలకు సంక్షేమ పథకాలు అందిస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణ ఆడబిడ్డల ఆశీర్వాదంతోనే తాను టీపీసీసీ అధ్యక్షుడిగా, ముఖ్యమంత్రిగా ఎన్నిక అయ్యానని రేవంత్ రెడ్డి చెప్పారు. మీరు భుజాల మీద మోయబట్టే మేమంతా ఇవాళ వివిధ హోదాల్లో ఉన్నామని ముఖ్యమంత్రి చెప్పారు. అందుకే ఆడబిడ్డల రుణం తీర్చుకోవాల్సిన బాధ్యత మా ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీపై ఉంది. 2014 నుంచి 2019 వరకూ బీఆర్ఎస్ మంత్రివర్గంలో ఒక్క మహిళా మంత్రిగా లేరని ఆయన చెప్పారు. ప్రస్తుతం తెలంగాణ మహిళలు ఇచ్చిన తీర్పుతో మొదటి మంత్రివర్గంలోనే కొండా సురేఖ, సీతక్కకు మంత్రులుగా అవకాశం కల్పించామని సీఎం చెప్పుకొచ్చారు. ఈ ఓరుగల్లు ఆడబిడ్డలకే

మంత్రివర్గంలో ప్రముఖస్థానం ఇచ్చి నేటి సభా నిర్వహణ కార్యక్రమాన్ని సైతం వారి చేతుల్లోనే పెట్టామని రేవంత్ తెలిపారు. ఇదే కాకుండా వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి కడియం కావ్యను పార్లమెంట్‌కు పంపించామని ఆయన చెప్పారు. ఆమె తెలంగాణ సమస్యలపై పార్లమెంట్‌లో గళం విప్పుతోందని అన్నారు. పాలకుర్తిలో ఓ రాక్షసుడు రాజ్యమేలుతుంటే యశస్విని రెడ్డి అనే సోదరి ఆ రాక్షసుడిని ఎన్నికల్లో ఓడించి పాలకుర్తి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేసిందని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. తెలంగాణ చీఫ్ సెక్రటరీ కూడా ఆడబిడ్డనే అని ఆయన తెలిపారు. అనేక మంది మహిళా అధికారులు పలు జిల్లాలకు కలెక్టర్లుగా ఉన్నారని వెల్లడించారు. వరంగల్ కార్పొరేషన్ మేయర్‌గా కూడా ఓ మహిళలే ఉందని సీఎం చెప్పుకొచ్చారు. వారి రుణం ఇంకా తీర్చుకోవాల్సిన అవసరం ఉందని ప్రజాపాలన విజయోత్సవ సభలో రేవంత్ రెడ్డి చెప్పారు. తెలంగాణను అవమానించిన, వ్యతిరేకించిన ప్రధాని మోదీకి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఊడిగం చేస్తున్నారని రేవంత్ రెడ్డి విమర్శించారు. గెలిపించిన సికింద్రాబాద్ ప్రజలను కిషన్ రెడ్డి ఎందుకు పట్టించుకోవడం లేదన్నారు. గుజరాత్‌లో సబర్మతి సుందరీకరణను సమర్థించి.. మూసీ సుందరీకరణను ఎందుకు వ్యతిరేకిస్తున్నారని ధ్వజమెత్తారు. మంత్రులు భట్టి విక్రమార్క,కోమటిరెడ్డి,శ్రీధర్ బాబు, పొంగులేటి,జూపల్లి, పొన్నంప్రభాకర్, కొండా సురేఖ, సీతక్క, ఎంపి కడియం కావ్య, కడియం శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు రూ.లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు

అస్తవ్యస్తంగా ఉన్న రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దుతున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఇచ్చిన వాగ్దానాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామన్నారు. హనుమకొండలో ప్రజా పాలన విజయోత్సవ సభలో భట్టి మాట్లాడారు. వచ్చే పదేళ్లలో మహిళలకు రూ.లక్ష కోట్ల మేర వడ్డీ లేని రుణాలిస్తాం. వారిని లక్షాధికారులను చేయడమే ఈ ప్రభుత్వ లక్ష్యం. మహిళలను పారిశ్రామికవేత్తలుగా మార్చే కార్యక్రమాలను చేపడుతున్నాం. సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేసే అవకాశం వారికి కల్పిస్తున్నాం అని భట్టి తెలిపారు.

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు సర్వం సిద్ధం

చేస్తుండగా, ఉద్ధవ్ ఠాకరే శివసేన తరఫున ఆయన కుమారుడు ఆదిత్య ఠాకరే బరిలో ఉన్నారు. మహారాష్ట్ర నవనిర్మాణ సేన నేత సందీప్ దేశ్‌పాండే సైతం తన అదృష్టం పరీక్షించుకుంటున్నాడు. సౌత్ ముంబై మాజీ ఎంపీ అయిన మిలంద్ దేవర అర్బన్ మిడిల్ క్లాస్ ఓటర్లపైనే ప్రధానంగా దృష్టి సారించారు. యూపీఏ-2 ప్రభుత్వంలో ఆయన సమాచార, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, షిప్పింగ్ శాఖ సహాయ మంత్రిగా కూడా పనిచేశారు. ఇక ఆదిత్య ఠాకరే 2019లో ఎన్నికల్లోకి అడుగుపెట్టి వర్లి నియోజకవర్గం నుంచి 89,248 ఓట్ల ఆధిక్యంతో ఘనవిజయం సాధించారు. కోవిడ్-19 సమయంలోనూ ఆదిత్య అందించిన సేవలకు మంచిపేరు వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వ ఆసుపత్రుల్లో కోవిడ్ పాజిటివ్ పేషెంట్ల అడ్మిషన్ వ్యవహారాలను స్వయంగా ఆయన పర్యవేక్షిస్తూ వచ్చాయి. వర్లిలో మహా నవనిర్మాణ సేనకు పెద్దగా ఓటర్ల బలం లేకున్నప్పటికీ స్థానిక సమస్యలను పరిష్కరించడంలో సందీప్ దేశ్‌పాండేకు మంచి పేరుంది. ముఖ్యంగా మరాఠీ మాట్లాడే ఓటర్లలో ఆయనకు గుర్తింపు ఉంది.

ఝార్ఖండ్‌లో రెండో విడత పోలింగ్!

ఝార్ఖండ్‌లో రెండో విడత పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్‌డీఏ, ఇండియా కూటమి హోరాహోరీకి సిద్ధమయ్యాయి. 2019లో పోగొట్టుకున్న అధికారాన్ని ఎలాగైనా దక్కించుకోవాలని బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏ ప్రయత్నిస్తుండగా, మళ్లీ అధికారాన్ని నిలబెట్టుకోవాలని ఝార్ఖండ్ ముక్తి మోర్చా(జేఎంఎం)- కాంగ్రెస్ కూటమి చూస్తోంది. దీనితో పోటీ హోరాహోరీగా జరిగే అవకాశం ఉంది. ఝార్ఖండ్‌లో మొత్తం 81 అసెంబ్లీ స్థానాలు ఉండగా, మొదటి దశలో 43 స్థానాలకు పోలింగ్ జరిగింది. రెండో దశలో మిగిలిన 38 స్థానాలకు పోలింగ్ జరగనుంది. నవంబర్ 23న ఓట్ల లెక్కింపు జరుగుతుంది. ఝార్ఖండ్‌లో గిరిజన ప్రాంతాలు ఎక్కువగా ఉన్నాయి. ముఖ్యంగా బుధవారం జరగనున్న పోలింగ్?లో ఏకంగా 18 అసెంబ్లీ స్థానాల ఫలితాలను సంతాల్ గిరిజనులే తేల్చనున్నారు. ఇది ఝార్ఖండ్ ముక్తి మోర్చాకు (జేఎంఎం) అత్యంత కీలకం కానుంది. ఎందుకంటే జేఎంఎంకు ఈ ప్రాంతం కంచుకోట. పైగా ఈసారి ఇక్కడ రక్త సంబంధీకుల మధ్యే ప్రధానంగా పోటీ నెలకొనడం ఆసక్తికరంగా మారింది. ప్రస్తుత ఝార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ బర్హైట్ నుంచి బరిలో నిలిచారు. గత ఎన్నికల్లో ఆయన పోటీ చేసిన మరో నియోజకవర్గం దుంకా నుంచి ఈసారి ఆయన సోదరుడు బసంత్ సోరెన్ పోటీ చేస్తున్నారు. హేమంత్ గతంలో దుంకాను వదులుకోవడం వల్ల బసంత్ ఉపఎన్నికల్లో గెలిచారు. జమాలో హేమంత్ వదిన సీతా సోరెన్ బీజేపీ తరఫున పోటీ చేస్తున్నారు. ఆమె ఇటీవలే జేఎంఎం నుంచి బీజేపీలోకి మారారు. గాండేయ్‌లో హేమంత్ సతీమణి కల్పనా సోరెన్ పోటీ చేస్తున్నారు. ఇక్కడ గిరిజనులు, ముస్లింలు కలిపి 40 శాతం వరకు ఉన్నారు. ఇది కల్పనకు కలిసొచ్చే అంశమని చెప్పవచ్చు.

లగచర్ల కీలక నిందితుడు సురేశ్ లొంగుబాటు

బృందాన్ని ప్రజాభిప్రాయ సేకరణ వేదిక వద్ద నుంచి ఊరిలోకి తీసుకెళ్లడంలో సురేశ్ కీలకంగా వ్యవహరించాడు. అక్కడికి వెళ్లిన వెంటనే ఆందోళనకారులు నినాదాలు చేస్తూ ముందుకు దూసుకు రావడంతో గందరగోళం నెలకొంది. ఆ సమయంలో సురేశ్ సైతం నినాదాలు చేసినట్లు వీడియోల్లో కనిపించడంతో ఆయనే పక్కా పథకంతో అధికారుల్ని అక్కడికి రప్పించి ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు. అప్పటికే వారిని రెచ్చగొట్టి దాడికి సిద్ధం చేసి ఉంటాడని.. కలెక్టర్ వాహనం దిగిన క్షణాల వ్యవధిలోనే ఆందోళనకారులు ఆయనపైకి దూసుకురావడంతోపాటు వెంకట్‌రెడ్డిని వెంటాడి కొట్టేందుకు అదే కారణమై ఉంటుందని నమ్ముతున్నారు. సురేశ్‌ను పోలీస్ కస్టడీకి తీసుకొని విచారించే అవకాశముంది. అయితే ఘటన జరిగిన నాటినుంచి సురేశ్ అదృశ్యమయ్యాడు. పోలీసుల వేట ముమ్మరం కావడంతో పోలీసులు ఎదుట లొంగిపోయాడు.

పీడీఎస్ లీకేజీ నియంత్రణలో తెలంగాణ రికార్డ్

పంపిణీ చేసే ఆహార ధాన్యాల నాణ్యతను మరింత మెరుగుపరచడానికి రాష్ట్ర ప్రభుత్వం త్వరలో సూపర్‌ఫైన్ రకాల ఆహార ధాన్యాలను సరఫరా చేయనున్నట్టు మంత్రి ఉత్తమ్ వెల్లడించారు.

కాగ్ అధిపతిగా సంజయ్‌మూర్తి

చేసిందా పక్కదారి పట్టిందా చూసే బాధ్యత కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్. ప్రభుత్వం ఖర్చుల గురించి ఏడాదికి ఒకసారి నివేదిక ఇస్తుంది. దాన్ని పార్లమెంటులో ప్రభుత్వాలు ప్రవేశపెడతాయి. దాని ఆధారంగా అధికార-విపక్షాల మాటల యుద్ధం జరుగుతుంది. సింపుల్ చెప్పాలంటే ఇది చాలా కీలకమైన పదవి కూడా. ఇలాంటి వాటికి అధిపతి కావాలని చాలామంది ఐఏఎస్‌లు ఉవ్విళ్లూరుతారు. కొందరి మాత్రమే అలాంటి అదృష్టం వరిస్తుంది. అలాంటి వారిలో తెలుగు వ్యక్తి సంజయ్‌మూర్తి ఒకరు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకి చెందినవారు కె. సంజయ్ మూర్తి. ఆయన తండ్రి కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీ కెఎస్ఆర్ మూర్తి. 1964లో జన్మించిన సంజయ్ మూర్తి, మెకానికల్ విభాగంలో ఇంజనీరింగ్ చదివారు. 1989లో ఐఏఎస్ అధికారిగా హిమాచల్‌ప్రదేశ్ కేడర్‌కు ఎంపికయ్యారు. ప్రస్తుతం ఆయన కేంద్ర సర్వీసుల్లో పని చేస్తున్నారు. మూడేళ్లు కిందట అంటే 2021లో జాతీయ ఉన్నత విద్యా కార్యదర్శిగా పని చేశారు సంజయ్. ఇటీవల కేంద్రం ప్రవేశపెట్టిన నూతన విద్యావిధానం అమలులో తనవంతు పాత్ర పోషించారు.

పెరుగుతున్న చలి తీవ్రత

సిరిసిల్ల, సిద్దిపేట, మెదక్ జిల్లాల్లో 10 నుంచి 12 డిగ్రీల ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. ఇక హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్‌లో 12.4 డిగ్రీలు, బీహెచ్ఈఎల్‌లో 12.8 డిగ్రీలు, ఇబ్రహీంపట్నం, మంగల్‌పల్లిలో 11.4 డిగ్రీలు, దక్షిణ హైదరాబాద్‌లో 13 నుంచి 15 డిగ్రీలు, కోర్ సిటీలో 17 నుంచి 19 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఎనిమిది రోజులు వాతావరణం ఇలాగే ఉంటుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్ల డించింది. ఉష్ణోగ్రతలు మరింత పడిపోయే అవకాశం ఉందని, ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది.

కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ రాజ్యాంగ విరుద్ధం

లెక్చరర్లను గతంలో ప్రభుత్వం క్రమబద్ధీకరించింది. నిబంధనలకు విరుద్ధం గా కాంట్రాక్టు ఉద్యోగులను క్రమ టబద్ధీకరించారని.. ప్రభుత్వ నిర్ణయాన్ని నిరుద్యోగులు హైకోర్టులో సవాల్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పునకు ఇది విరుద్ధమని పిటిషనర్ల తరఫు న్యాయవాదులు కోర్టుకు వివరించారు. విచారణ చేపట్టిన హైకోర్టు జీవోను రద్దు చేస్తూ తీర్పు ఇచ్చింది. రాష్ట్రంలోని మొత్తం 40 విభాగాల్లో ఉన్న 5,544 కాంట్రాక్టు ఉద్యోగులను గత ప్రభుత్వం క్రమబద్ధీకరిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో 2,909 మంది జూనియర్ లెక్చరర్లు, 184 మంది జూనియర్ లెక్చరర్లు(ఒకేషనల్), 390 మంది పాలిటెక్నిక్, 270 మంది డిగ్రీ లెక్చరర్లు, సాంకేతిక విద్యాశాఖలో 131 మంది అటెండర్లు, వైద్య ఆరోగ్యశాఖలోని 837 మంది వైద్య సహాయకులు, 179 మంది ల్యాబ్ టెక్నీషియన్లు, 158 మంది ఫార్మాసిస్టులు, 230 మంది సహాయ శిక్షణ అధికారులు ఉన్నారు. ఎన్నో ఏళ్లుగా సగం జీతానికే సేవలు అందిస్తున్నట్లుగుర్తించిన గత ప్రభుత్వం వారి సేవలను గుర్తించి జీవో 16 ద్వారా రెగ్యులరైజ్ చేసింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సైతం కాంట్రాక్ట్ ఉద్యోగుల సేవల్ని గుర్తించి, వారి ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయడానికి సెక్షన్ 10ఏ ప్రకారం జీవో 16 తీసుకొచ్చింది. దీని ప్రకారం కాంట్రాక్ట్ ఉద్యోగులను కేసీఆర్ ప్రభుత్వం పర్మినెంట్ చేసి వారి కుటుంబాల్లో వెలుగులు నింపింది. అయితే నియామక పరీక్షలు నిర్వహించి ఖాళీలను భర్తీ చేయాలి కానీ, నేరుగా వారిని రెగ్యులరై

21 నుంచి 24 వరకు ప్రపంచ మత్స్యకార దినోత్సవ ఉత్సవాలు

హైదరాబాద్, నవంబర్ 19 (జనంసాక్షి) : ప్రపంచ మత్స్యకార దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ గారి ఆధ్వర్యంలో హైదరాబాద్ లో నవంబర్ 21 తేది నుండి 24 తేది వరకు ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమాన్ని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గారు ప్రారంభించనున్నారని చైర్మన్ మెట్టు సాయికుమార్ గారు తెలిపారు. ముఖ్య అతిథులుగా మంత్రులు శ్రీధర్ బాబు, కొండ సురేఖ, పొన్నం ప్రభాకర్, సీతక్క టీపీసీసీ చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ హాజరు కానున్నారు. పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు కూడా పాల్గొననున్నట్లు చైర్మన్ మెట్టు సాయికుమార్ పేర్కొన్నారు. ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమంలో మత్స్యకారులు వివిధ రకాల ఫిష్ వంటకాలు చేసి ప్రదర్శిస్తారని, ప్రతిభ కనబర్చిన మత్స్యకారులు ప్రముఖుల చేత అవార్డులు అందుకుంటారని తెలిపారు. హైదరాబాద్ మహా నగరంలో నవంబర్ 21వ తేది నుండి నవంబర్ 24 వ తేది వరకు నాలుగు రోజుల పాటు ఈ ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ కొనసాగుతుందని అన్నారు. ఈ నెల 21వ తేది నుండి 24వ తేది వరకు హైదరాబాద్‌లోని డా.బి ఆర్ అంబేద్కర్ విగ్రహం గ్రౌండ్ దగ్గర, ఐమాక్స్ థియేటర్ పక్కన జరగబోయే ఈ ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ ఉత్సవాలకు రాష్ట్రంలోనున్న నలుమూలల నుండి మత్స్యకారులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ ప్రపంచ మత్స్యకార దినోత్సవ ఉత్సవాలను విజయవంతం చేయాలని ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ కోరారు.

రోడ్లపై నమాజ్ చేయడానికి అనుమతించొద్దు

- హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌ని కోరిన రాజాసింగ్

హైదరాబాద్,నవంబర్19(జనంసాక్షి) : బీజేపీ ఎమ్మెల్యే రాజా సింగ్ సంచలన ట్వీట్ చేశారు. రోడ్లపై నమాజ్ చేయడాని ప్రజల్ని అనుమతించొద్దని హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌ని కోరారు. రోడ్లపై నమాజ్ చేయడానికి ప్రజల్ని అనుమతిస్తే, అది హనుమాన్ చాలీసా చదివేంచేలా ప్రోత్సహిస్తుందని వార్నింగ్ ఇచ్చారు. మన వీధుల్లో ప్రజల దైనందిత జీవితానికి అంతరాయం కలిగించే, మతపరమైన ఆచార స్థలాలుగా మార్చడానికి మేము అనుమతించమని సోషల్ మీడియా పోస్టులో పేర్కొన్నారు. ఇలాంటి చర్యలు ఇది సాధారణ ప్రజలకు అనవసరమైన ఆటంకాలను, అవాంతరాలను మాత్రమే సృష్టిస్తుందని చెప్పారు. ఏ సమూహం కూడా ఇతరులకు అసౌకర్యం కలిగించకుండా, రోడ్లు అందరికీ స్పష్టంగా, శాంతియుతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని పోలీసుల్ని కోరారు. గతంలో పలు రాష్ట్రాల్లో రోడ్లపై నమాజ్ చేయడం వివాదాలకు దారి తీసింది. దీనికి ప్రతిచర్యగా మరో వర్గం రోడ్లపైకి వచ్చి హనుమాన్ చాలీసాను పఠించారు.

గురువారం సాయంత్రానికి 10 మందుగోళీలు 2 ఇంజక్షన్లు

సంతకొచ్చిన అమాయక గిరిజనులు నిలువు దోపిడీ

- ఆర్ఎంపిల ముసుగులో శంకర్ దాదాలు
- పరిమితికి మించి వైద్యం చేస్తున్న బిఎంఎస్ లు, బీహెచ్ఎంఎస్ నిర్వాహకులు
- అధికారులు తనిఖీకి వస్తున్నట్టు ముందస్తుగానే సమాచారం
- క్లినిక్ లు బంద్ చేసి పరారవుతున్న వైనం
- జనంసాక్షి పరిశీలనలో నివ్వరపోయే నిజాలు

షాద్‌నగర్ (జనంసాక్షి) : వారానికి ఓ రోజు ఆరోజే గురువారం.. ప్రతి గురువారం ఆ మండల కేంద్రంలో పెద్ద ఎత్తున సంత జరుగుతుంది. గ్రామీణ గిరిజన ప్రాంతాలతో పాటు గిరిజన తండాల నుండి అమాయక నిరక్షరాసులైన గిరిజనులు సంత కోసం ఆ మండల కేంద్రానికి వస్తుంటారు. అదే రోజు ప్రైవేటు క్లినిక్‌లను ఆశ్రయిస్తుంటారు. దీన్ని ఆసరాగా చేసుకున్న కొందరు ఆర్ఎంపీలు బిహెచ్ఎంఎస్, బిఏఎంఎస్‌ల పేరుతో వచ్చే గిరిజనులకు నిరక్షరాస్యులకు ప్రతి గురువారం నాడు రెండు ఇంజక్షన్లు 10 యాంటిబయాటిక్స్ పెయిన్ కిల్లర్స్ టాబ్లెట్స్ ఇచ్చి చేతులు దులుపుకుంటారు. మళ్లీ తిరిగి మళ్లీ గురువారం సేమ్ సీన్ రిపీట్ అవుతూనే ఉంటుంది.

పెయిన్ కిల్లర్స్ వల్ల గిరిజనులు నిరక్షరాస్యులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి ఉంటే పెయిన్ కిల్లర్స్ కు యాంటీబయటిక్స్ కు అలవాటు పడకూడదని వైద్యశాస్త్ర నిపుణులు చెప్తున్నారు. డబ్బులే లక్ష్యంగా ప్రజలను మరింత ఇబ్బందులకు గురి చేస్తున్న పరిస్థితి నెలకొంది అయితే వైద్యధికారులు తనిఖీలకు వస్తున్నట్టు ఈ ప్రైవేటు క్లినిక్ నిర్వాహకులకు ముందస్తుగా సమాచారం లీక్ అవుతుంది దీంతో వెనువెంటనే క్లినిక్ లను మూసుకొని పరారవుతారని పెద్ద ఎత్తున అధికారుల తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి దీనిపై జనంసాక్షి పరిశీలన, పరిశోధనతో, రంగంలోకి దిగింది గిరిజన తండాలలోకి వెళ్లి పరిశోధించిన అంశాలను సమాజం ముందు ఉంచుతోంది ...

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ పరిధిలోని చౌదర్ గూడా మండలంలో గత ఎన్నో సంవత్సరాల నుండి ప్రతి గురువారం నాడు పెద్ద ఎత్తున సంత జరుగుతుంది. ఆ సంతకు సుమారు 24 గ్రామ పంచాయతీల తో పాటు పెద్ద ఎత్తున గిరిజన తండాల నుండి అమాయక ప్రజలు గిరిజనులు వస్తుంటారు కూరగాయలతో పాటు తమకు నిత్యం అవసరపడే వస్తువులను కొనుగోలు చేసిన ప్రజలు జ్వరము జలుబు తో ప్రైవేటు క్లినిక్ లను ఆశ్రయిస్తే ప్రథమ చికిత్స చేయాల్సిన ఆర్ఎంపీలు ఏకంగా రెండు ఇంజక్షన్లు 10 యాంటీబయటిక్స్ పెయిన్ కిల్లర్స్ రాసి పంపిస్తుంటారు ఇక అవి వాడిన ప్రజలు వారం రోజులపాటు వ్యవసాయ పనుల్లో నిమగ్నమై పోతారు మళ్ళీ తిరిగి వారం రోజులకు సంతకు వచ్చిన వీరు మళ్లీ ప్రైవేటు క్లినిక్ లను ఆశ్రయిస్తుంటారు ఇది నిత్యం జరుగుతున్న తంతు పెయిన్ కిల్లర్స్ యాంటీబయాటిక్స్ వాడడం వల్ల శరీరంపై పెద్ద ఎత్తున దుష్పరిణామాలు ఏర్పడతాయని ఓవైపు వైద్యశాస్త్ర సాంకేతిక నిపుణులు చెబుతున్నప్పటికీ ఆర్ఎంపీలకు బిఎఎమ్ఎస్ లకు బిహెచ్ఎంఎస్ లకు ఇవి ఏవి కూడా వర్తించనట్టు ఇంజక్షన్లతోపాటు పెయిన్ కిల్లర్స్ యాంటీబయటిక్స్ ఇస్తూనే ఉన్నారు ఇంత జరుగుతున్న వైద్య శాఖ అధికారులు మాత్రం ఆ క్లినికులపై కన్నెత్తి చూడకపోవడానికి కారణం ఏంటి అనే విమర్శలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి ఇక కొందరైతే ఏకంగా చిన్నారులకు ఇంజక్షన్లు ఇస్తున్న పరిస్థితి ఉంది చిన్నారులకు ఇంజక్షన్స్ ఇవ్వకూడదని నిబంధనలు ఉన్నప్పటికీ వాటిని తుంగలో తొక్కి ఇంజక్షన్లు చేస్తున్నారు గతంలో ఈ క్లినిక్లలో వైద్యం తీసుకున్న ఎంతోమంది ఇబ్బందులు పడ్డ పరిస్థితి లేకపోలేదు లాల్ పహాడ్ చౌదర్ గూడా మండలంలో చిన్న పిల్లల క్లినిక్ లతోపాటు వైద్యశాఖ నిబంధనలను తుంగలో తొక్కి తమ వ్యాపారాన్ని మూడు పూవులు ఆరు కాయలుగా కొనసాగిస్తున్నారు బిహెచ్ఎంఎస్ బిఏఎంఎస్ ఆర్ఎంపి క్లినిక్ లలో టేబుల్లపై డబ్బాల కొద్ది టాబ్లెట్స్ దర్శనమిస్తుంటాయి ఇక ఒక ప్లాస్టిక్ నీడిల్ తో ఇంజక్షన్ చేసిన ఆర్ఎంపీలు తిరిగి దాన్ని వేడి నీళ్లలో ఉపయోగించి మరొకరికి ఇస్తున్న పరిస్థితి ఉంది, ప్రభుత్వం నిబంధనల ప్రకారం ప్లాస్టిక్ నీడిల్ ఒకరికి వాడిన తర్వాత వేడి నీళ్లలో ఉపయోగించకూడదనే నిబంధనలు ఉన్నప్పటికీ వాటిని లెక్క చేయకుండా తమ ఇష్టా రీతిలో వ్యవహరిస్తున్నారు ఇప్పటికైనా వైద్యశాఖ అధికారులు అనుమతులు లేని నిబంధనలు తుంగలో తొక్కి కొనసాగుతున్న ప్రైవేటు క్లినికల పై తనిఖీలు చేసి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు...

విద్యా, వైద్యం, వ్యవసాయం రంగాల అభివృద్ధికి కృషి

- ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం

బెల్లంపల్లి, నవంబర్ 19, (జనంసాక్షి) : విద్యా, వైద్యం, వ్యవసాయ రంగాల అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. మంగళవారం బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండలం జోగాపూర్ స్వగ్రామానికి వచ్చిన సందర్భంగా అన్నారు. ఎమ్మెల్సీగా మొదటిసారి స్వగ్రామానికి వచ్చిన కోదండరాంను జోగపూర్ గ్రామస్థులు ఆత్మీయ సన్మానం ఏర్పాటు చేశారు. ఎమ్మెల్సీగా మొదటిసారి రావడంతో బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యే వినోద్ ఎమ్మెల్సీ కోదండరాంను సన్మానించగా, ఎమ్మెల్సీ కోదండరాం ఎమ్మెల్యే గడ్డం వినోద్ ను సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గడ్డం వినోద్ మాట్లాడుతూ ప్రొఫెసర్ కోదండరాం స్వగ్రామానికి గ్రామానికి రావడం సంతోషకరమని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేసిన గొప్ప వ్యక్తి కోదండరాం అని కొనియాడారు. ఎమ్మెల్సీ కోదండరాం తాను కలిసి బెల్లంపల్లి నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు పాటు పడతామని అన్నారు. ఎమ్మెల్సీ కోదండారం మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి అంకితమని అన్నారు. విద్యా, వైద్యం, వ్యవసాయ రంగాల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామాలకు నిత్యం సేవలు అందిస్తామన్నారు. రైతుల అభివృద్ధి కోసం ప్రాజెక్టుల మరమ్మత్తులు, కాలువ పూడిక తీత పనులు చేప్పట్టేందుకు కృషి చేసి, రైతులకు నీరు సక్రమంగా అందేలా చూస్తామన్నారు. పదవతరగతిలో మంచి మార్కులు సాధించిన ఐదుగురు బాలబాలికలకు నగదు బహుమానం ప్రతి దసర పండుగకు అందించి ప్రోత్సహిస్తానని హామీ ఇచ్చారు. గ్రామాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని బరోసానిచ్చారు. అనంతరం మైలారం, గొల్లపల్లి గ్రామాలను సందర్శించారు. హైస్కూల్లో పెండింగ్ బిల్లుల మంజూరు, పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని హామి ఇచ్చారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరొహించాలన్నారు. మైలారం గ్రామానికి చెందిన విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు దండనాయకుల ప్రకాష్ రావును ఎమ్మెల్సీ కోదండరాం సన్మానించారు. ఈకార్యక్రమంలో నెన్నెల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గట్టు మల్లేష్, గొల్లపల్లి మాజీ ఎంపీటీసీ హరీష్ గౌడ్, మహిళ నాయకురాలు మల్లిక దేవి, మాజీ సర్పంచ్ హేమలత, తోట శ్రీనివాస్, సింగతి తిరుపతి, శ్రీనివాస్, మల్లగౌడ్, జలీల్, మానుగు ప్రశాంత్, రాంటెంకి రాజేందర్, తెలంగాణ జనసమితి నాయకుడు తోటపల్లి ప్రశాంత్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, జోగాపూర్, గొల్లపల్లి, మైలారం గ్రామాల ప్రజలు పాల్గొన్నారు

కరీంనగర్‌లో ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

కరీంనగర్ బ్యూరో, నవంబర్ 19 (జనంసాక్షి) : మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భాన్ని పురస్కరించుకొని జిల్లా కాంగ్రెస్ కార్యాలయంతో పాటు నగరంలోని ఇందిరా చౌక్ వద్ద జయంతి వేడుకలు ఘనంగా జరిగినాయి. మొదట కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు కోడూరు సత్యనారాయణ గౌడ్, ఆరేపల్లి మోహన్, నియోజకవర్గ ఇన్చార్జ్ పురుమల్ల శ్రీనివాస్ లతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇందిరా చౌక్ వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమానికి కవ్వంపల్లి సత్యనారాయణ, కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి లతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లను పేదలకు కాంగ్రెస్ హయాంలో పంపిణీ చేయడం జరిగిందని, భూ సంస్కరణలు తీసుకువచ్చి భూమిలేని పేదలకు భూములను పంచి పేద ప్రజల మన్నలను పొందినారన్నారు. ఈ కార్యక్రమం లో నాయకులు వైద్యుల అంజన్ కుమార్, ఏండి తాజ్, గడ్డం విలాస్ రెడ్డి, పులి ఆంజనేయులు గౌడ్, కొరివి అరుణ్ కుమార్, అబ్దుల్ రహమాన్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, ఆకారపు భాస్కర్ రెడ్డి, హర్ష మల్లేశం, నిహాల్ , ఇర్ఫాన్, లింగంపల్లి బాబు, అహ్మద్ అలీ, కుర్ర పోచయ్య, ములకల ప్రవీణ్, పడిశెట్టి భూమయ్య, విక్టర్, సలీముద్దీన్, వంగల విద్యాసాగర్, కలువల రాంచందర్, కంకణాల అనిల్ కుమార్ గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

పిట్లం మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం

పిట్లం,నవంబర్19,(జనం సాక్షి) : మండల వ్యవసాయ మార్కెట్ కమిటి నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం రాజరాజేశ్వర ఫంక్షన్ హాల్లో అట్టహాసంగా జరిగింది.జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతరావ్ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ చికోటి మనోజ్ కుమార్,వైస్ చైర్మన్ మారెడ్డి క్రిష్ణారెడ్డి,పాలకవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. పిట్లం మార్కెట్ కమిటీ 1993లో ప్రారంభించడం జరిగిందని,ఈ మార్కెట్ కమిటీ 11ఎకరాల విస్తీర్ణంలో వివిధ వసతులను కలిగి ఉన్నదని తెలిపారు.. దీనికి అనుబంధంగా సబ్ కమిటీ నిజాంసాగర్లో 5ఎకరాల విస్తీర్ణంలో గిడ్డంగి సదుపాయంతో ఉన్నదని చెప్పారు.జుక్కల్ నియోజకవర్గంలో అన్ని మండలాలకు గాను 35 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని భద్రపరుచుకోవడానికి మాత్రమే గోదాములు ఉన్నాయని,మరో లక్ష మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాములను ఏర్పర్చుకుంటే రోడ్ల మీద ధాన్యాన్ని ఎండబెట్టుకునే పరిస్థితి ఉండదని వివరించారు.ఈ విషయమై తాను సంబంధిత మంత్రి గారితో మాట్లాడగా వారు సానుకూలంగా స్పందించారని తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా జుక్కల్ నియోజకవర్గంలో ఒక నూతన సాంప్రదాయాన్ని తీసుకొచ్చామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మండల అధ్యక్షుల సమక్షంలో ఆశావాహులందరినీ ఇంటర్వ్యూ చేసి ఎక్కువ మార్కులు సాధించిన వారిని చైర్మన్‌గా ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. విద్యావంతుడు అయిన చికోటి మనోజ్ కుమార్ సారథ్యంలో పిట్లం మార్కెట్ కమిటీ అభివృద్ధి చెంతుందని ఆశిస్తూ,రైతుల పక్షపాతిగా మార్కెట్ ను కార్పొరేట్ సంస్థ లాగా అభివృద్ధి చేయాలని మనోజ్ కు సూచించారు.

సిఎం పర్యటనలో దళిత సంఘాల నిరసన

- అదాలత్ వద్ద సంఘాలను అడ్డుకున్న పోలీసులు

వరంగల్, నవంబర్19 (జనంసాక్షి) : వరంగల్ నగరంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనలో స్వల్ప ఉద్రిక్తత చోటు చేసుకుంది. సీఎం రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా నిరసన తెలిపేందుకు దళిత సంఘాల నాయకులు పెద్దఎత్తున సిద్ధమయ్యారు. వరంగల్ అదాలత్‌లోని అమరవీరుల స్థూపం వద్ద ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన చేపట్టారు. దళిత సంఘాల నాయకులను పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీంతో ఇరువర్గాల మధ్య ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకుంది. పలువురు నిరసనకారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సీఎం రేవంత్ పర్యటన సందర్భంగా దళిత సంఘాల నాయకులు రోడ్డెక్కారు.

ప్లీజ్ నా షాపును కూల్చేయకండి..!

- కంటతడిపెట్టించిన వీడియో

హైదరాబాద్,నవంబర్ 19 (జనంసాక్షి) : రాష్ట్రంలో హైడ్రా కూల్చివేతలు కొనసాగుతున్నాయి. దీంతో సమాన్యులు భయాందోళనలకు గురవుతున్నారు. తాజాగా సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో హైడ్రా తరహా కూల్చివేతలు కొనసాగుతున్నాయి. కాగా, ఓ సెలూన్ షాప్‌ను కూల్చివేయడంతో బాధితుడి ఆవేదన పలువురిని కంటతడి పెట్టించింది. ప్లీజ్ నా మంగలి షాప్ కూల్చకండి సార్..బతుకు తెరువుపై కొట్టొద్దని వేడుకున్నారు. జేసీబీకి అడ్డంగా పడుకొని నిరసన తెలిపాడు. అయినా అధికారులు షాప్‌ను నేలమట్టం చేశారు. చేతి వృత్తిదారులపై అధికారులు ప్రతాపం చూపిస్తుం డటంతో బాధితులు లబోదిబోమంటున్నారు. మా పొట్ట కొట్టొద్దని వేడుకుంటున్నారు. మరోవైపు కూల్చి వేతలపై అన్ని వర్గాల ప్రజల నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతున్నది. పెద్దలను వదిలి రోడ్డు పక్కన పని చేసుకునే సామాన్యుల మీదేనా మీ ప్రతాపం అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

మహిళా సంఘాల జేఏసీ నేతలను అడ్డుకున్న పోలీసులు

- లగచర్లకు బయలుదేరిన నిజనిర్ధారణ కమిటీ
- అడ్డగించి సభ్యులను ఈడ్చి పాడేసిన పోలీసులు
- ప్రభుత్వ తీరుపై నాయకురాళ్ల మండిపాటు

హైదరాబాద్, నవంబర్ 19 (జనంసాక్షి) : లగచర్ల బాధితుల వద్దకు వెళ్లేందుకు ప్రయత్నించిన మహిళా సంఘాల జేఏసీ నేతలు సంధ్య, పద్మజా షా, ఝాన్సీ, అనసూయ, సజయ, సిస్టర్ లిస్సి, గీత సహా మహిళా సంఘాల నేతలను పోలీసులు అడ్డుకున్నారు. అనుమతి లేదంటూ వారిని వెళ్లనీయలేదు. దీంతో జిల్లా ఎస్సీ, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాంతో మాట్లాడినప్పటికీ లగచర్ల వెళ్లేందుకు అనుమతించలేదు. లగచర్లలో జరిగిన సంఘటనకు సంబంధించి వాస్తవాలను ప్రజలకు తెలియజేసేందుకు ఫ్యాక్ట్ ఫైండింగ్ కోసం వెళు న్నామని, అవసరమైతే తమతోపాటు పోలీసులూ రావచ్చని కోరినా వెళ్లనీయలేదు. మీడియా లేకుండా వెళ్తామన్నా అంగీకరించలేదు. ఈ సందర్భంగా మహిళా నేతలకు, పోలీసులకు పెనుగులాట జరిగింది. మహిళా నేతల దుస్తులు సైతం చినిగిపోయాయి. దీంతో ప్రభుత్వ తీరుపై మహిళా సంఘాల జేఏసీ నేతల ఆగ్రహం వ్యక్తం చేశారు. లగచర్లలో ఏం జరిగిందో తెలుసుకునేందుకు వెళ్తుంటే ఆపాల్సిన అవసరమేముందంటూ మండిపడ్డారు. పోలీసులు కూడా తమతో రావచ్చని చెప్పినప్పటికీ మహిళా సంఘాల నేతలను అనుమంతిచకుండా దౌర్జన్యమేంటని ప్రశ్నించారు. నిజంగా పోలీసులు మహిళలపై దౌర్జన్యాలు, లైంగిక వేధింపులకు పాల్పడకపోతే మమ్మల్ని ఎందుకు అనుమతించటం లేదంటూ నిలదీశారు. పోలీసులు తమను లైంగికంగా వేధించారంటూ, అసభ్యంగా తిట్టారంటూ లగచర్లలో మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని, తమకు అండగా ఉండాలంటూ ఫోన్లు చేసి కోరుతున్నారని, ఈ పోలీసులు, ప్రభుత్వం తీరు చూస్తుంటే అనుమానాస్పదంగా ఉందని ఆరోపించారు. బాధితులకు వద్దకు మమ్మల్ని వెళ్లనిస్తే నిజాలు ప్రపంచానికి తెలుస్తాయని భయమా అంటూ పోలీసులను ప్రశ్నించారు. లగచర్ల లో మహిళలపై జరిగిన లైంగిక వేధింపులు, దౌర్జన్యాలపై ప్రతి ఒక్కరూ స్పందించాలని పిలుపునిచ్చారు.

రాష్ట్రపతి దృష్టికి లగచర్ల ఘటన

- అపాయింట్‌మెంట్ కోసం బీఆర్ఎస్ నాయకుల ప్రయత్నాలు

కొడంగల్, నవంబర్ 19 (జనంసాక్షి) : లగచర్ల ఘటనను రాష్ట్రపతి దృష్టికి తీసుకెళ్లాలని ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ భావిస్తోంది. లగచర్ల ఫార్మా బాధితులను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దగ్గరికి తీసుకెళ్లాలని యోచిస్తోంది. ఈ మేరకు ఢిల్లీలోని ఆ పార్టీ నేతలు రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ కోరారు. ఇప్పటికే లగచర్లలో గిరిజన కుటుంబాలపై జరిగిన దాడులు, అక్రమ అరెస్టులపై ఎస్సీ, ఎస్టీ, మహిళ, మానవహక్కుల కమిషన్‌లను కలిసి కాంగ్రెస్ ప్రభుత్వంపై ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో లగచర్లలో గిరిజనులపై జరిగిన అణిచివేత తాలూకు సమాచారాన్ని రాష్ట్రపతి కార్యాలయ అధికారులు కోరారు. దాంతో బలవంతపు భూ సేకరణ, పోలీసులు చేసిన దుర్మార్గపు దాడులు, లైంగిక దాడి వంటి అంశాలతో కూడిన పత్రాలను బీఆర్ఎస్ నేతలు రాష్ట్రపతి కార్యాలయానికి అందజేసినట్లు సమాచారం. రాష్ట్రపతిని స్వయంగా కలసి తమ గోడు వినిపించాలని, అప్పటిదాకా హస్తినలోనే ఉండాలని గిరిజన మహిళలు నిర్ణయించుకున్న నేపథ్యంలో బాధితులను రాష్ట్రపతి దగ్గరకు తీసుకెళ్లాలని బీఆర్ఎస్ భావిస్తోంది.

మణిపూర్ పట్ల నిర్లక్ష్యం ఎందుకు?

ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్,
విశ్లేషకులు
9951865223

మణిపూర్ భారతదేశంలోని ఒక రాష్ట్రం అనేదే కేంద్రం మరచిపోయినట్లు ఉన్నది. కుకిలు,మెయితెయి ల మధ్యన ఘర్షణలు మొదలు అయి 18 నెలలు కావస్తున్నది. దాదాపు 300 మంది ప్రాణాలు కోల్పోయినారు. లక్ష మంది ఆశ్రయం కోల్పోయారు. ప్రార్థనా మందిరాల ధ్వంసం, దహనాలు 700 కుపైగానే ఉంటాయి. మంత్రుల, సీఎం ఇంటిమీద సైతం దాడులు జరిగాయి. ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించి, అత్యాచారం చేసిన సంఘటన అనంతరం కూడ పీఎం నరేంద్ర మోడీ మణిపూర్‌కు వెళ్ళలేదు. మణిపూర్ నిరంతరం జాతుల మధ్య ఘర్షణలతో మండిపోతున్నది.

ఒక వర్గంకు సీఎం మద్దతు

పాలకుడుగా అందరినీ సమానంగా చూడాల్సిన మణిపూర్ సీఎం బీరేంద్ర సింగ్ ఒక పక్షం వారికి మద్దతు ఇస్తున్నారని తీవ్ర ఆరోపణలను ఎదురుకున్నా, ఆయనను మాత్రం కదపడం అనే ముచ్చటే లేదు. ఎడిటర్స్ గిల్డ్ ప్రతినిధులు వచ్చి న్యాయ నిర్ధారణ రిపోర్ట్ ఇస్తే వారిమీద మణిపూర్ సీఎం కేసు పెట్టించారు.కాంగ్రెస్ నేత మూడు సార్లు మణిపూర్ కు వెళ్లి ఇరువర్గాల ప్రజలను కలిసి మాట్లాడారు. విపక్ష పార్టీల నేతలు, ముఖ్యంగా ఇండియా కూటమి ప్రతినిధి బృందం కూడ మణిపూర్ వెళ్లి పరిస్థితిని తెలుకోవడం జరిగింది.ఒక మహిళ మీద అత్యాచారం, హత్య, పసి గుడ్డు సహా అరుగురి హత్య ఇటీవల జరిగింది. దీంతో కేంద్రబలగాలను దింపారు. సీఎం ఇంటిమీద దాడిని కేంద్రం తీవ్రంగా పరిగణిస్తున్నది.సీఎం భీరేంద్రసింగ్ కారణంగానే మణిపూర్ ఈ రోజు ప్రస్తుత ఆందోళనకర స్థితి లో ఉన్నది, అంటే అతిషయోక్తి కాదు. దేశంలో మణిపూర్ కూడ ఒక భాగమే, అక్కడ బతికేది మనుషులే. వారిపై పక్షపాత, అణిచివేత ధోరణి వద్దు. ఒక వర్గం కు మద్దతు ఇవ్వడం, ఒకవర్గం ను నిర్లక్ష్యం చేస్తూ మాట్లాడడం వాళ్లే చిచ్చు చెలరేగింది. ఈ చిచ్చును ఆర్పే అవకాశం పీఎం మోడీ చేతిలోనే ఉన్నది. ఎందుకోగాని మోడీ విషయం ను పట్టించుకోలేదు, పీఎం మోడీ మణిపూర్ కు వెళ్లాలని, విపక్షా లు,ఎంపీలు, పార్లమెంట్ లో డిమాండ్ చేసినా ఆయన పట్టించుకోలేదు. మణిపూర్ సమస్య పరిష్కారం కోసం కనీసం అన్ని పక్షాల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడలేదు. రైతుల 378 రోజుల ఆందోళన, 750 మంది ప్రాణాలు కోల్పోవడం లాంటి అనంతరం రైతుల డిమాండ్ మేరకు తెచ్చిన మూడు వ్యవసాయ నల్ల చట్టాలను, ఆయనే ఏకపక్షంగా రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. మణిపూర్ విషయంలోను అలాగే నిర్లక్ష్యం కనిపిస్తున్నది. మణిపూర్ పరిస్థితి ఏమాత్రం బాగాలేదు,యునైటెడ్ క్రిస్టియన్ ఫోరం అఫ్ నార్త్ ఈస్ట్ ఇండియా ప్రతినిధి అలెన్ బ్రూక్స్ బిబిసి తో చెప్పిన దానిని బట్టి అక్కడి ఘర్షణలలో ఇప్పటిదాకా 508 చర్చిలు ధ్వంసం అయ్యాయి.మే మూడు నుంచి జూన్ రెండు మధ్యనే 260 చర్చిలు ధ్వంసం అయ్యాయి అంటున్నారు. ఈ రెండు తెగల్లో ఒక తెగ మణిపూర్ లో ఉద్యోగాలు, భూముల విషయంలో తమకు అదనపు కోటా కావాలని డిమాండ్ చేస్తూ వస్తున్నది. ఈ నేపథ్యంలోనే హింస చెలరేగింది అంటున్నారు. తుపాకులు,ఆధునాతన ఆయుధాలు ఆందోళన కారుల చేతుల్లోకి వచ్చి చేరాయి.అమెరికా మాదిరి లైసెన్స్ ఫ్రీ గన్స్ అనే పరిస్థితి వచ్చేసింది. హింసాకాండ అన్కంట్రోల్ అయ్యింది. ఇదంతా జరిగే దాకా చోద్యం చూసిన రాష్ట్రం, కేంద్రం, ఇప్పుడు లా అండ్ ఆర్డర్ సమస్యగా చూస్తున్నది. నిజానికి మణిపూర్ సమస్య కేవలం న్యాయం, అన్యాయం, పాలకుల వన్ సైడ్ మద్దతు, నీతికి సంబందించినది! అందుకే పీఎం అక్కడికి, అఖిలపక్షం సహా వెళ్ళాలి. మణిపూర్‌లో జాతుల మధ్యన, ప్రభుత్వం ద్వారా ఒక వర్గం ప్రజల అణిచివేత పైన సమగ్రంగా కేంద్రం కు రికార్డెడ్ రిపోర్ట్ ఉన్నప్పటికీ నిర్లక్ష్యం చేయడం వల్లె పరిస్థితి ఇలా తయారు అయ్యిందనే విషయం మీద దృష్టి పెట్టాలి. కేంద్రం, ముఖ్యంగా పీఎం నరేంద్ర మోడీ ఇప్పటికైనా కల్పించుకుని, అఖిలపక్షం నాయకులతో కలిసి ఒక టీమ్ గా మణిపూర్‌కు వెళ్ళాలి. ఇప్పటికే చాలా ఆలస్యం అయిపోయింది. ఇంకా ఆలస్యం ఏమాత్రం మంచిది కాదు. మణిపూర్ లో జరుగుతున్న మారణకాండకు భాద్యులు ఎవరు? అని విషయాన్ని కేవలం శాంతి భద్రతల సమస్యగా తీసుకోవద్దు. నేల మీద నిజంను తెలుసుకుని, పరిష్కారం చేయాలి, అసమానతలను దూరం చేయాలి.హిందూ, క్రిస్టియన్ అనే కోణం నుంచి మణిపూర్ ను చూడవద్దు!న్యాయం, అన్యాయం, కోణం నుంచి ఈ చిచ్చు ను పరిశీలించాలి.ఇప్పటికైనా మేల్కొనాలి. మణిపూర్ మంటలను ఆపండి పీఎం జీ.

బాలల హక్కులకు భరోసా ఏది?

ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవం (యూనివర్సల్ చిల్డ్రన్స్ డే) నవంబర్ 20న జరుపుకుంటారు. నేటి బాలలే రేపటి నవసమాజ నిర్మాతలు అనే ఆలోచనతో ఐక్యరాజ్యసమితి 1959లో బాలల హక్కుల ప్రకటన నవంబర్ 20వ తేదీన స్వీకరించడం జరిగింది. బాలల హక్కులు, బాలల మనుగడ, గుర్తింపు, ఆహారం, పోషకాహారం, ఆరోగ్యం, అభివృద్ధి, విద్య, వినోదం, కుటుంబం, సుపరిచితమైన పర్యావరణం, బాలలపట్ల నిర్లక్ష్యం, బాలల రక్షణ, బాలల అక్రమ రవాణా, లైంగికదాడులు మొదలైనవి పరిరక్షణ దృష్టిలో ఉంచుకొని బాలల హక్కుల ప్రకటన చేయడం జరిగింది. బాలల హక్కులపై అంతర్జాతీయ ఒప్పందం ఐక్యరాజ్య సమితి 1989లో బాలల హక్కులపై చట్టబద్ధమైన ఒక అంతర్జాతీయ ఒప్పందం 'కన్వెన్షన్ ఆఫ్ ద రైట్స్ ఆఫ్ ద చైల్డ్' తీసుకురావడం జరిగింది. ఇందులో బాలలకు, పౌర, సాంస్కృతిక, ఆర్థిక సామాజిక, రాజకీయ హక్కుల వంటి మానవ హక్కులను అన్నింటిని చేర్చారు.వీటి అమలును కమిటీ ఆన్ ద రైట్స్ ఆఫ్ చైల్డ్ పర్యవేక్షిస్తుంది. దీనిలో నాలుగు అంశాలను వివరించడం జరిగింది. జీవన హక్కు పిల్లలకు ఉండే ఈ జీవించే హక్కు కిందకు కనీస అవసరాలైన పోషణ, తలదాచు కోవడానికి గూడు, కనీస జీవన స్థాయి, వైద్య సేవల అందుబాటులో వుంచడం, అభివృద్ధి హక్కు పిల్లలు విద్య, ఆటలు, విరామం, సాంస్కృతిక కార్యక్రమాలు, సమాచారం తెలుసుకొనే హక్కులు, స్వేచ్ఛగా ఆలోచించే హక్కు, అభీష్టానికి అనుగుణంగా నడుచుకునే హక్కు కల్పించబడింది.రక్షణ హక్కు పిల్లలను అన్నిరకాల దుర్వినియోగాలు, నిర్లక్ష్యం, దోపిడీల నుంచి రక్షణ కల్పిస్తుంది. శరణార్థులుగా వచ్చిన పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ, నేర విచారణ వ్యవస్థలో పిల్లలకు రక్షణ, ఉద్యోగాల్లో పిల్లలకు భద్రత, దోపిడీ, వేధింపులకు గురైన బాలలకు రక్షణ, పునరావాస కల్పన చేయాలి. పాల్గొనే హక్కు పిల్లలు తమ సొంత జీవితాలను ప్రభావితం చేసే అంశాలపై భావాలను, ఉద్దేశాలను వ్యక్తీకరించే స్వేచ్ఛను, సంఘాలలో చేరడానికి శాంతియుతంగా సమావేశం కావడం హక్కులుగా కల్పింపబడ్డాయి. బాలల హక్కుల కన్వెన్షన్ ప్రభావం బాలల హక్కులపై కన్వెన్షన్ అంతర్జాతీయ మానవ హక్కుల శాసనంలో ఒక మైలు రాయిని దాటింది. బాలల హక్కులపై కన్వెన్షన్ ప్రపంచ వ్యాప్తంగా పిల్లల సమస్యలపై ఎప్పటికప్పుడు పరిష్కారం చూడానికి, పిల్లల హక్కుల పరిరక్షణలో, పిల్లల సమగ్ర అభివృద్ధి విస్తృతమైన చర్యలను చేపడుతుంది. భారతదేశ ప్రభుత్వం భారతదేశంలో బాలలను కాపాడటం, బాలల ఎదుగుదలకు ప్రోత్సహించడం, పిల్లల హక్కులు రక్షించడానికి 2007 మార్చి నెలలో చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ నేషనల్ కమిషన్ వంటి రాజ్యాంగ సంస్థను

ఏర్పాటుచేయడం జరిగింది.చైల్డ్ రైట్స్ ఆర్గనైజేషన్స్, ప్రభుత్వ విభాగాలు, ద్వాక్రా గ్రూపులు, యువజన సంఘాలు,స్వచ్ఛంద సంస్థలు అనేక రకాల కార్యక్రమాల ద్వారా ప్రజలలో చైతన్యం కలిగించడం జరుగుతుంది. బాలల హక్కుల ప్రకారం పిల్లల శారీరక మరియు మానసిక అనారోగ్యంలో పిల్లల రక్షణ, సంరక్షణ మరియు చట్టపరమైన రక్షణ చాలా అవసరం.బాలల హక్కులకు రక్షించడానికి టోల్‌ఫ్రీ నెంబరు 1098ను ఏర్పాటుచేయడం జరిగింది.బాలల హక్కుల లక్ష్యాలను చ్చుస్తే పిల్లలను ఒక వ్యక్తిగా గుర్తించాలి.వారిని అర్థం చేసుకోవడానికి, వారి అవసరాలను అంచనా వేయడం, మానవ హక్కులన్నీ పిల్లలకు కూడా వర్తింపజేయడం, పిల్లలు సమాజంలో ప్రత్యేక గౌరవం పొందడానికి, వారి భద్రతను కాపాడటానికి, బాలల హక్కుల చట్టాల పట్ల చైతన్యం కలిగించడం,పిల్లలలో సృజనాత్మకతను వెలికితీయడం,పిల్లలలో జీవితంపట్ల భరోసాను కల్పించడం,సామాజికంగా ఎదుగుదలకు తోడ్పడటం, బాలల హక్కుల రక్షణ అమలు తీరును సమీక్షించు కోవడం, పిల్లలకు 18 సంవత్సరాలు నిండేంతవరకు పిల్లల పట్ల తల్లిదండ్రుల బాధ్యతపై చైతన్యం కలిగించడం, లైంగిక దాడులు, పిల్లల అక్రమ రవాణాకు వ్యతిరేకంగా సామాజిక బాధ్యతను గుర్తించినట్లుగా చైతన్యం కలిగించడం, బాలలపై హింసాకాండను తగ్గించడం, లక్ష్యాలను దృష్టిలో ఉంచుకొని బాలల హక్కుల దినోత్సవ వేడుకలను ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతోంది. భారతదేశంలో పిల్లల హక్కుల పరిరక్షణ ప్రపంచవ్యాప్తంగా పిల్లల హక్కుల పరిరక్షణలో కొంతమేరకు పురోగతి సాధించినప్పటికీ, అభివృద్ధి చెందుతున్న దేశాలలో ముఖ్యంగా భారతదేశం పిల్లల హక్కులను గుర్తించడంలో కొంతమేరకు వెనుకబడి ఉందని చెప్పవచ్చు.పోక్సో చట్టం, నిర్భయ చట్టం, ఉచిత నిర్బంధ విద్య హక్కుల చట్టం,బాల కార్మిక నిర్మూలన చట్టం.ఇలా చట్టాలు చేసినప్పటికీ వాటి అమలుకు పూర్తి స్థాయిలో విజయవంతం కాలేకపోతోంది. శారీరకంగా శిక్షించడం నిషిద్ధం.విద్యా శాఖ కార్యదర్శి ఐవి సుబ్బారావు పిల్లలను శారీరకంగా శిక్షించకుండా ఉండేలా ఒక జీవోను జారీ చేశారు. అది 1966లో జారీచేసిన జీవోకు బదులుగా ఈ జీవో జారీచేశారు. 2002లో జారీచేసిన జీవో ప్రకారం అన్ని విద్యా సంస్థల్లో పిల్లలని శారీరకంగా శిక్షించడాన్ని నిషేధించింది. అతిక్రమించినవారిని పీనల్ కోడ్ కింద కఠినంగా శిక్షించడం జరుగుతోంది. పిల్లల మనసులపై ప్రతికూల ప్రభావం, శారరీక శిక్షలు, పిల్లల మనస్సులపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతున్నాయి. కసి, భయాందోళనలకు దారితీస్తుంది.

పిల్లలను దండిస్తే, వారు ఆ తప్పు మళ్లీ చేయరనడంలో కొంత నిజం ఉన్నా, శిక్షించడంవల్ల వారికి ఆ విషయాన్ని పూర్తిగా అర్థం చేసుకొనే అవకాశాన్ని మాత్రం ఇవ్వరు. బడి మధ్యలో మానేసిన పిల్లలు, రోడ్లపై తిరుగుతున్న చాలామంది వీధి బాలురు, హోటళ్లలో పనిచేసే పిల్లలు ఇంటినుంచి పారిపోవడానికి శారీరక హింసలే కారణం అని సర్వేలు చెబుతున్నాయి. బాలల చేతుల్లోనే దేశ భవిష్యత్తు ఒక దేశ భవిష్యత్తు బలంగా తయారుకావ డానికి బాలల నైపుణ్యాల వృద్ధిపైనే ఆధారపడి వుంటుందనడంలో సందేహం లేదు. అంతేకాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాలల హక్కుల పరిరక్షణకు అభివృద్ధికి రకరకాల పథకాలను అమలు చేస్తున్నాయి. చైల్డ్ లైన్ ప్రాజెక్ట్ అనేది బాలల అవసరాలు గుర్తించి హక్కులను పరిరక్షించడం కోసం, ఇంటిగ్రేటెడ్ చైల్డ్ ప్రొటెక్షన్ స్కీమ్ అనగా బాలలు వివిధ రకాలైన దోపిడీలకు గురికాకుండా రక్షించేందుకు చర్యలు తీసుకోవడం, ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్మెంట్ సర్వీసెస్ అనగా పోషక ఆహారం ఆరోగ్య సౌకర్యాలను అందించడం, సాక్ష్యం అనగా బాలురలో లింగపరమైన సున్నితత్వాన్ని అలాగే నైతిక ప్రవర్తనను పెంపొంది ంచడం, సర్వశిక్షా అభియాన్ అనగా ప్రాథమిక విద్యను అందించడం, సభల అనగా కౌమార దశలో ఉన్న బాలికలకు పోషక ఆహారం సరఫరా, బాలిక సమృద్ధి యోజన అంటే బాలికా విద్యను ప్రోత్సహించడం, బేటీ బచావో, బేటీ పడావో, బాలికా విద్య, పోషకాహారం, లింగ వివక్షకు సంబంధించి ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది.జీవన నైపుణ్యాలపై అవగాహన ద్వారా బాల్య దశ నుండే జీవిత విలువను గుర్తింప చేయవచ్చు. మానసిక వికాసం, విద్యా వికాసం, విలువ లను పెంపొందించే దిశలో కృషిచేయాలి. బాలల హక్కుల పరిరక్షణకు, బాలల మెరు గైన భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా గుర్తించాలి.

డాక్టర్ మోటె చిరంజీవి
సామజిక వేత్త, విశ్లేషకులు
సెల్ : 9949194327

ఓట్ల కోసం 3400 కోట్ల ఖర్చు..?

దొంగే దొంగ దొంగ అని అరచి, అరచి, అబద్దాలు ప్రచారం చేసి, ట్రోల్ చేసింది వారే. దొరికిన దొంగల మీద ఏ మేరకు, ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకుంటుందో వేచి చూడాల్సిందే. కొన్ని గంటల్లో పోలింగ్ ఉన్నది.

మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారం ఈ నెల 18న ముగిసింది. రెండో విడత పోలింగ్ ఝార్ఖండ్‌లోనూ ప్రచారం ముగిసింది. ఈ నెల 20న బుధవారం పోలింగ్ ఉన్నది. మహారాష్ట్రలో మొత్తం 288 సీట్లలో పోలింగ్ జరుగనున్నది. ఈ నెల 19న మహారాష్ట్రలో ఐదుకోట్ల రూపాయల బ్యాగ్‌తో బీజేపీ మహారాష్ట్ర ప్రముఖ నేత వినోద్ తావుడే పట్టుబడ్డాడు. ఇక్కడనే నాసిక్‌లోని మరో హోటల్‌లో రెండుకోట్లతో మరో బీజేపీ నేత పట్టుబడ్డాడు. ఈ ఎన్నికల్లో భారీగా అంటే వెయ్యి కోట్ల రూపాయలుదాకా మహారాష్ట్ర, ఝార్ఖండ్‌లో పట్టుబడ్డాయి. ఒక మహారాష్ట్రలోనే ఈ ఎన్నికలలో 3400 కోట్ల దాకా ఖర్చు చేసారని, ఇదంతా నల్ల ధనమే అని ప్రముఖ రాజకీయ విశ్లేషకులు, సీనియర్ జర్నలిస్ట్ అశోక్ వంక్డే అంటున్నారు. పై రెండు రాష్ట్రాల్లో నోట్ల వర్షం కురిసింది అంటున్నారు. ఝార్ఖండ్‌లో దేశంలోని మినరల్స్ లో 40 శాతం ఉన్నాయి. అదాని ఇక్కడ నుంచి 800 కిలోమీటర్లు ఉన్న బాంగ్లాదేశ్ కు విద్యుత్ సరఫరా చేస్తూ భారీ వ్యాపారం చేస్తున్నాడు. బొగ్గు, ఐరన్ ఓర్ ఇలా మొత్తం ఖనిజాల మీద అదానిదే అధిపత్యం, దానిని నిలబెట్టాలి, మిగిలిన సంపద మీద ఆధిపత్యం సాదించాలి, అందుకే ఇక్కడ బీజేపీ ఎన్నికల్లో గెలువడానికి ఆరాటపడుతున్నది. కాంగ్రెస్, జెఎంఎం, ఇండియా కూటమి ఇదే విషయాన్ని చెబుతున్నది. మహారాష్ట్రలో లక్షల కోట్ల విలువగల దారావి లాంటి పేద ప్రజలు నివాసం ఉంటున్న భూమి టార్గెట్, ఇలా ముంబైలో ఎయిర్పోర్ట్, పోర్ట్, ఇంకా ఇప్పటికే ఎన్నో ప్రాజెక్ట్స్ అదాని, అంబానీ కి ఇచ్చేసారు. ఇంకా ఇవ్వాలి, అదే లక్ష్యం అంటారు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ. 13 కోట్ల జనాభా ఉన్న మహారాష్ట్ర మీద, ముఖ్యంగా దేశం ఆర్థిక రాజధాని అయిన ముంబై మీద ఆధిపత్యం కోసం అదాని పోరు ఇది. అక్కడి గత మహా అఘాడి ప్రభుత్వం కూల్చడానికి కారణం అదాని. ఈ విషయం ఇటీవల వెలుగులోకి వచ్చింది. ఈ ఎన్నికల్లో ఖర్చు, మేనేజ్‌మెంట్ అంతా అదానిదే అంటున్నారు. ఇండియా కూటమి నేతలు! ప్రస్తుత సీఎం ఏక్ నాథ్ షిండే హయాంలో ముంబై కి వచ్చిన మూడు ప్రముఖ ప్రాజెక్ట్స్‌ను గుజరాత్‌కు తరలించారని, ఐదు లక్షల మందికి వీటివల్ల ఉపాధి వచ్చేదని, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ముంబై యువతకు రావాల్సిన ప్రయోజనం గుజరాత్‌కు వెళ్లిందని ఆయన అన్నారు. ఇలాంటి ఎన్నో విషయాలలో, రైతుల సమస్యలు, ఎమ్మెస్పి, ఆత్మహత్యలు ఇలా చాలా విషయాల ను, అన్యాయంను రాహుల్ గాంధీ బయటపెట్టారు. మొత్తానికి ఈ ఎన్నికలలో బీజేపీ డబ్బులు పంచుతున్న వ్యవహారం బట్టబయలు అయ్యింది. మాజీ సీఎం ఉద్దవ్ ఠాక్రే హెలికాప్టర్ ను తనిఖీ చేశారు, ఇండియా కూటమిని ఇబ్బంది పెట్టే ప్రతీ అవకాశం ను బీజేపీ, దాని కూటమి పార్టీ ల నేతలు ప్రయత్నం చేసారు. చివరికి డబ్బులు పంచుతూ పట్టుబడింది వారే అయ్యారు. దొంగే దొంగ దొంగ అని అరచి, అరచి, అబద్దాలు ప్రచారం చేసి, ట్రోల్ చేసింది వారే. దొరికిన దొంగల మీద ఏ మేరకు, ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకుంటుందో వేచి చూడాల్సిందే. కొన్ని గంటల్లో పోలింగ్ ఉన్నది. ఓటర్లు ఎలా స్పందిస్తారో వేచి చూడాల్సిందే.

ఎండి. మునీర్
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు
9951865223

మహా మనిషి.. మన రామయ్య

నిన్నటి తరువాయి భాగం

హక్కులు- బాధ్యతలు ఉద్యమానికి బొమ్మ-బొరుసు వంటివని ఉపాధ్యాయుల కనీస జీవన ప్రమాణాలు మెరుగైనప్పుడే విద్యారంగంలో ఫలితాలు ఆశావహంగా ఉంటాయని ప్రభుత్వంతో పోరాడి పలు సమస్యల్ని పరిష్కరించారు. రామయ్య సిద్ధాంతబలం ఉద్యమానికి క్రొత్త ఊపు నిచ్చిందనడంలో సందేహం లేదు. మారుతున్న సామాజిక పరిస్థితులకు అనుగుణంగా విద్యా రంగంలో మార్పులు తేవాలని కోరుతూనే- రానున్న మార్పులకు అనుగుణంగా ఉపాధ్యాయ లోకం తగిన శిక్షణ పొందడం అవసరమని చెప్పి విద్యాసంబంధమై పలు సదస్సులు నిర్వహించారు.

రామయ్యగారి సామ్యవాద భావజాలం ఉపాధ్యాయ ఉద్యమం ద్వారా బహుళ ప్రచారం పొందింది. 1976-80 మధ్యకాలంలో 03 సార్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాలల ఉపాధ్యాయ సంఘానికి అధ్యక్షులుగా, 1980-82 మధ్య కాలంలో అఖిలభారత విశ్వవిద్యాలయ ఉపాధ్యాయ సంఘానికి కార్యదర్శిగాను 1982-1984 మధ్యన ప్రభుత్వ కళాశాల ఉపాధ్యాయ సమాఖ్యల వ్యవస్థాపక కార్యదర్శిగా పనిచేశాడు. పద్మవిభూషణ్ డా? ఏ.ఎస్. రావు అవార్డు కమిటీకి వ్యవస్థాపక కార్యదర్శిగాను, గురుకుల విద్యాపీఠం-ఇబ్రహీంపట్నం విద్యాసంస్థకు ప్రధాన సలహాదారు గాను వ్యవహరించారు. 1983లో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం ఉద్యోగుల రిటైర్మెంట్ వయస్సును 58 ఏళ్ళ నుండి 55 ఏళ్ళకు తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయం వలన రామయ్యగారు నాగార్జున సాగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గా పదవీ విరమణ చేశారు. తర్వాత కాలంలో ఉద్యోగవర్గాలు కోర్టు నాశ్రయించి తిరిగి 58 ఏళ్ళ వరకు సర్వీసులో కొనసాగినా రామయ్యగారు మాత్రం అస్త్ర సన్యాసం చేసిన తర్వాత ఆయుధాన్ని ధరించరాదనే నియమానికే కట్టుబడినారు. అప్పటి ముఖ్యమంత్రి ఎన్. టి. రామారావు రామయ్యగారి ప్రతిభాపాటవాలను గుర్తించి రాజకీయరంగంలోకి రావాల్సిందిగా కోరినప్పటికి తన వ్యక్తిత్వానికి వ్యవహారశైలికి భిన్నంగా ఉండే శక్తుల వద్ద పనిచేయలేనని చెప్పి సున్నితంగా తిరస్కరించారు.

ఇదే సమయంలో 1983లో వామపక్ష భావజాలం పునాదిగా, అధ్యయనం అధ్యాపనం సామాజిక స్పృహలక్ష్యాలుగా పనిచేస్తున్న ఐక్య ఉపాధ్యాయ సంఘం శాసనమండలి ఎన్నికల్లో తనబలాన్ని నిరూపించుకోవాల్సిన చారిత్రక తరుణంలో రామయ్యగారిని అభ్యర్థిగా రంగంలోకి దించింది. దురదృష్టవశాత్తు రాజకీయాల్లో ధనబలం, కులబలం బాగా పనిచేసి స్వల్ప తేడాతో ఆయన ఓటమి పాలయ్యారు. కౌన్సిల్ ఎన్నికల తర్వాత విలువలు లేని రాజకీయాల్లో కొనసాగడం కన్న మిన్నకుండడమే మేలని భావించిన రామయ్య తన ఇష్టదైవమైన 'బాసర'కు వెళ్ళి కొన్నిరోజులు గడిపి హైదరాబాద్కు వచ్చారు. గణితశాస్త్రంలో అప్పటికే నిష్ణాతుడిగా పేరున్న రామయ్య దగ్గరకు కొంతమంది పూర్వవిద్యార్థులు వచ్చి ఐ.ఐ.టి. శిక్షణకై సలహాలివ్వవలసినదిగా కోరుతూ రావడం జరిగింది. అప్పటివరకు రాష్ట్రం నుండి ఐ.ఐ.టి.లో చేరే విద్యార్థుల సంఖ్య నామమాత్రంగానే ఉందని గ్రహించిన రామయ్య సహజంగా విద్యార్థుల మధ్య గడపడంలో ఉన్న ఆసక్తి కారణంగా అంగీకరించి 1984లో 10 మంది విద్యార్థులతో శిక్షణ ప్రారంభించారు. ఆ సంవత్సరంలో విద్యార్థులు ఎవరూ ఎంపిక కాలేదు. ఇంతింతె వటుడింతై అన్నట్లు 1985 నుండి క్రమక్రమంగా జైత్రయాత్ర ప్రారంభ మైంది. ఇదే సందర్భంలో గణితం కోసమై రామయ్య వద్దకు, ఫిజిక్సు కొరకై సురేంద్రనాద్, కెమిస్ట్రీ కొరకై మధుసూదన్ రావు వద్దకై-వివిధ సమయాల్లో ట్యూషన్కు వెళ్ళడం మూలాన విద్యార్థులకు సమయాభావం-ఇతర ఇబ్బందులు ఏర్పడుతుండ డంతో- విద్యార్థులే ముగ్గురు అధ్యాపకుల్ని ఒకర్నొకరికి పరిచయం చేసి, స్వయంగా ఉదయం పూట ఒక స్కూలును కిరాయికి మాట్లాడి "రామయ్య శిక్షణా సంస్థ" కు పునాదిరాళ్ళినారు. అంతేగాని రామయ్య స్వయంగా సంస్థ వ్యవస్థాపకులు కాదు. నాసికాత్ర్యంబకంలో పిల్లకాలువలా ప్రారంభమైన గోదావరి రాజమండ్రి వద్ద అఖండ గోదావరిగా రూపాంతరం చెందినట్లు 10 మంది విద్యార్థుల ప్రవేశంతో ప్రారంభమైన ప్రవేశ పరీక్షకు 10 వేల మంది విద్యార్థుల ప్రవేశ పరీక్షగా మారిందంటే, రామయ్య అకుంఠిత దీక్ష, సహచరుల సమన్వయం, సిబ్బంది అంకిత భావం, మిత్రుల ప్రోత్సాహం, తల్లిదండ్రుల అండదండలు, విద్యార్థుల ఆచంచల ఆత్మ విశ్వాసం-సంస్థకు పంచప్రాణాలని చెప్పక తప్పదు. విద్యార్థులను వారి తల్లిదండ్రులను అందమైన బ్రోచర్లతో, ఆకర్షణీయమైన పత్రికా ప్రకటనలతో, చౌకబారు ఎత్తుగడలతో రంగుల కలలో ముంచెత్తుతూ కోట్లాది రూపాయలను ప్రచారార్భాటాలకే వెచ్చిస్తున్న 'కార్పోరేట్ కల్చర్' గల విద్యా సంస్థలున్న నేటి రోజుల్లో కనీసం తన ఇనిస్టిట్యూట్కు గాని,ఇంటికి గాని నేమ్ ప్లేటు లేకుండ వంతెన క్రింద నీరులా నిశ్శబ్ద చైతన్యంతో తన పని తాను చేసుకుంటూ సుమారు 10వేల మంది విద్యార్థుల్ని ఐ.ఐ.టి.కి పంపారంటె మామూలు విషయం

కాదు. అందుకే రామయ్య ఐ.ఐ.టి.కి పర్యాయపదంగా నిలిచారు. బడుగు, బలహీన వర్గాలకు చెందిన గ్రామీణ విద్యార్థులకు ఐ.ఐ.టి. అందని మ్రాని పండు కారాదనే ఉద్దేశ్యంతో తెలుగులో తన సంస్థ తరఫున ప్రవేశపరీక్ష నిర్వహిస్తూనే ప్రభుత్వ ఆశ్రమ కళాశాల-విద్యార్థులకు తన మార్గదర్శకత్వంలో ప్రభుత్వ సమన్వయంతో శిక్షణ ఇచ్చారు. ఐ.ఐ.టి.ని గూర్చి రామయ్య చేసిన విస్తృత ప్రచారం వలనే ఈనాడు గ్రామ స్థాయికి చెందిన తల్లిదండ్రులు విద్యార్థులు, ఐ.ఐ.టి. చదువును గూర్చి, ఆలోచిస్తున్నారంటే అతిశయోక్తి కాదు.

ఐ.ఐ.టి.లో అపూర్వమైన ప్రతిభను కనబరుస్తున్న రాష్ట్ర విద్యార్థుల సంఖ్య అధికమవుతుండడంతో ఆదిలాబాద్ జిల్లా 'బాసర'లో ఐ.ఐ.టి. సంస్థను నెలకొల్పాలన్న రామయ్య విజ్ఞప్తిని శాసనసభలోని అన్ని రాజకీయ పక్షాలు ఏకగ్రీవంగా ఆమోదించాయి. అందుకనుగుణంగా ప్రవేశపెట్టిన తీర్మానాన్ని కూడా ఆమోదించాయి. ఆంధ్రప్రదేశ్లో ఐ.ఐ.టి ఏర్పడితే ఉన్నత విద్యారంగంలోనే ఒక మైలురాయి కాగలదన్నారు.

రాష్ట్ర విద్యారంగానికి రామయ్య చేసిన కృషిని ప్రశంసిస్తూ నాటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు He is an asset to our state అని వ్యాఖ్యానించారు. 98 వెళ్ళ వయస్సు దాటినా రామయ్య ఆలోచనలు పదును కోల్పేదు. స్వాతంత్ర్య సమరయోధులుగా, అభ్యుదయవాదులుగా, ఆదర్శ అధ్యాపకులుగా, రాజనీతిజ్ఞులుగా ,సామాజిక సమస్యల పట్ల ఒక స్పష్టమైన దృక్పథం కల్గిన విశిష్ట వ్యక్తి ఆయన. స్వాతంత్ర్యోద్యమకాలంలో వారు నిర్వహించిన పాత్రను గుర్తించి భారత ప్రభుత్వం 'తామపత్రం'తో సత్కరించింది. విద్యారంగంలో వారి సేవను గుర్తించిన కాకతీయ విశ్వవిద్యాలయం తేది. 03-6-2002 న గౌరవ డాక్టరేటును ప్రదానం చేసింది. అమెరికాలో స్థిరపడిన తెలుగువారు వారి సందేశాన్ని వినడానికై 'తానా' సభలకు ఆహ్వానించారు. హైదరాబాదులోని 'కిన్నెర' సంస్థ ఉగాది

**నిన్నటి వరకు రామయ్య తరగతి గదికే ఉపాధ్యాయుడు. ఈనాడు ఆయన సమాజానికే ఉపాధ్యాయుడు. ప్రభుత్వ రంగంలోనే విద్యావ్యవస్థ పటిష్టం కావాలనుకునే వారికి ఆయన మార్గదర్శ

నర్సింగ్ కళాశాల ఏర్పాటుకు భవనాన్ని సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటాం

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ బ్యూరో, నవంబర్ 19(జనంసాక్షి):

వైద్య కళాశాలలో పారా మెడికల్ డిప్లొమా ఇన్ ల్యాబ్ టెక్నీషియన్, డిప్లమా ఇన్ అనస్తీసియా టెక్నీషియన్ కోర్సులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులను కౌన్సిలింగ్ ద్వారా రిక్రూట్మెంట్ చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం మెదక్ పట్టణంలో విస్తృతంగా పర్యటించి వైద్య కళాశాల, పారా మెడికల్ సిబ్బంది నియామకం, నర్సింగ్ కళాశాల ఏర్పాటుకు భవనము సమకూర్చు టపై సంబంధిత వైద్య కళాశాలను, నర్సింగ్ కళాశాల ఏర్పాటుకు సంబంధించిన భవనాన్ని కలెక్టర్ పరిశీలించారు. ముందుగా వైద్య కళాశాలలో ల్యాబ్స్ ను పరిశీలించి ఎలక్ట్రికల్ వర్క్ త్వరితగతిన పూర్తి చేయాలని, హాస్టల్స్ లో

మరుగుదొడ్లు ఇంకా మిగిలి ఉన్న పనులను పూర్తి చేయాలన్నారు. మిషన్ భగీరథ తాగునీరు వైద్య కళాశాలకు వచ్చేలా చూడాలని సూపర్డెంట్ అభ్యర్థన మేరకు మిషన్ భగీరథ అధికారులతో సంప్రదించి సమస్త పరిష్కరించే విధంగా చూస్తామని చెప్పారు. నర్సింగ్ కాలేజ్ ఏర్పాటుకు భవనాన్ని సమకూర్చుటలో భాగంగా బిల్డింగ్ ఓనర్ తో సంప్రదించి చర్యలు చేపడతామన్నారు. నర్సింగ్ స్టూడెంట్స్ జాయిన్ అవుతున్నారని డిసెంబర్ నాటికి క్లాసులు ప్రారంభించాల్సి ఉందని అన్నారు. వైద్య కళాశాలలో పారా మెడికల్ సిబ్బంది గతంలో ఇచ్చిన ప్రకటన ఆధారంగా ప్రవేశాలకు దరఖాస్తు చేసుకున్నారని ఈనెల 25 లోపు కౌన్సిలింగ్ నిర్వహించి రిక్రూట్మెంట్ చేయాలని సంబంధిత సూపరిండెంట్ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్య కళాశాల ప్రిన్సిపల్ రవీందర్ రెడ్డి, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ కమలాదేవి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

చేవెళ్ల డిటెక్టివ్ సిఐ రమేష్ నాయుడు

చేవెళ్ల,నవంబర్ 19 (జనంసాక్షి)

విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని చేవెళ్ల డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ రమేష్ నాయుడు తెలిపారు. మంగళవారం చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యాంటీ డ్రగ్స్ పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..విద్యార్థులు చదువు క్రమశిక్షణ పట్టుదలతో చదువుకోవాలని, ఎలాంటి మర్తుపదార్థాలకు బానిస కాకుండా భవిష్యత్తులో తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చుకొని మిమ్మల్ని ఆదర్శంగా చెప్పుకునే విధంగా ఉండాలని సూచించారు. ఎక్కడైనా డ్రగ్స్ వాడుతున్నట్టు తెలిస్తే పోలీసులకు సమాచారం అందించాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు డ్రగ్స్ కు దూరంగా ఉండాలన్నారు డ్రగ్స్ కు అలవాటు పడితే బంగారు భవిష్యత్తు నాశనమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీకాంత్ రెడ్డి, అధ్యాపకులు రమేష్ బాబు, కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీ కార్యాలయం,1 టౌన్ పోలీస్ స్టేషన్‌లను తనిఖీ చేసిన జోగులంబ జోన్-7 డిఐజి

మహబూబ్ నగర్ బ్యూరో (జనంసాక్షి)

మహబూబ్ నగర్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయాన్ని, 1టౌన్ పోలీస్ స్టేషన్‌లో జోగులాంబ జోన్-7 డిఐజిఎల్ఎస్ చౌహాన్ మంగళవారం వార్షిక తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీ లో భాగంగా పోలీస్ స్టేషన్‌లోని రికార్డులు, కేసుల ప్రగతి, సిబ్బంది పనితీరు, ప్రజలతో సంబంధాలు, శాంతి భద్రతల నిర్వహణ వంటి అంశాలను సమీక్షించారు. సిబ్బందికి అవసరమైన సౌకర్యాలు, శిక్షణ, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం వంటి విషయాలపై కూడా దృష్టి పెట్టారు. ఈ తనిఖీ ద్వారా పోలీస్ స్టేషన్‌ల పనితీరును మెరుగుపరచడం, ప్రజలకు మెరుగైన సేవలు అందించడం లక్ష్యంగా పలు సూచనలు చేశారు. అనంతరం ఎస్పీ కార్యాలయంలో సాయుధ దళాల కార్యాలయం రికార్డ్స్, స్పెషల్ బ్రాంచ్ రికార్డ్స్, డిసిఆర్‌బి రికార్డ్స్, అడ్మినిస్ట్రేషన్ విభాగాల రికార్డ్స్ తనిఖీ నిర్వహించి జిల్లా ఎస్పీకి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డి. జానకి అదనపు ఎస్పీ రాములు, ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, డి.ఎస్పి వెంకటేశ్వర్లు, డిసిఆర్‌బి డిఎస్పి రమణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విజయోత్సవాలు,సాంస్కృతిక కార్యక్రమాలను విజయవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్

నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):

రాష్ట్రంలో ప్రజా పాలన ఏడాది పూర్తయి నసందర్భంగానారాయణపేట జిల్లా కేంద్రంలోని అంజనా గార్డెన్స్‌లో ఈ నెల 20న సాయంత్రం 5 గంటలకు ప్రజా పాలన విజయో త్సవాలు నిర్వహిస్తున్నట్లు విజయవంతం చేయాలనీ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ కోరారు. ఇందులో భాగంగా సంగీత నాటక అకాడమీ చైర్ పర్సన్ ఆద్వర్యం లో ప్రతిష్టా త్మకంగా అమలు చేస్తున్నసంక్షేమ పథకాల పై రూపొం దించినసంగీత, నాటక,నృత్య, స్కిట్ నుప్రదర్శించనున్నారని ఆమె చెప్పారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ ఏవో జయసుధ, డీపిఆర్ఓ ఎంఏ రషీద్, డిఆర్‌డీఓ మొగులప్ప, డీఎస్పీ నల్లపు లింగయ్య, డిపిఓ కృష్ణ, సిపిఓ యోగానంద్, డిఈఓ అబ్దుల్ ఘని, డిఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ సౌభాగ్య లక్ష్మి, డి, జిసిడిఓ పద్మ నళిని, తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ ఇంటికి మరుగుదొడ్లు నిర్మించుకోవాలి

జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

నారాయణపేట జిల్లా బ్యూరో (జనంసాక్షి):

జిల్లాలోని ప్రతీ ఇంటికి తప్పనిసరిగా మరుగు దొడ్డి ఉండాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. నారాయణపేట జిల్లా కలెక్టరేట్‌లోని వీసీ హాల్‌లో మంగళవారం అంతర్జాతీయ మరుగు దొడ్ల దినోత్సవం సందర్భంగా డీడబ్ల్యూఎస్ఎం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మల్టీపర్పస్ వర్కర్లు గ్రామ అభివృద్ధికి కృషి చేయాలన్నారు.గ్రామాల్లో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మరుగు దొడ్డిని నిర్మించుకునే విధంగా వర్కర్లు వారికి అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలోని అన్ని గ్రామాల్లో వంద శాతం మరుగుదొడ్లు తప్పనిసరిగా ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు.జిల్లాలోని గ్రామాల వారీగా మంజూరైన మరుగుదొడ్లు, విడుదల చేసిన నిధుల వివరాలను అధికారులు ఎజెండా ద్వారా వెల్లడించారు. అనంతరం నారాయణపేట మండలం కోటకొండ గ్రామానికి చెందిన

మల్టీపర్పస్ వర్కర్స్ భారతమ్మ, జాజాపూర్ గ్రామానికి చెందిన మణెమ్మ, ఎక్లాస్ పూర్ గ్రామానికి చెందిన సిద్ధిరాములు, అభంగాపూర్ గ్రామానికి చెందిన కనకప్పను జిల్లా కలెక్టర్ శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ గరీమా నరుల,డి ఆర్ డిఓ మొగులప్ప. డిపిఓ కృష్ణ, డిఇఓ అబ్దుల్ ఘని, జిల్లా వైద్యానికి శాఖ అధికారిని డాక్టర్ సౌభాగ్య లక్ష్మి, డిపిఆర్ఓ రషీద్, డీఏవో జాన్ సుధాకర్,డి డబ్ల్యు ఓ జయ, ఎంపీడీవో సుదర్శన్, ఎంఈఓ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ పనులపై అటవీశాఖ అధికారులతో ఎంపీ, ఎమ్మెల్యే ప్రత్యేక భేటీ

సానుకూలంగా స్పందించిన అటవీ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ డోబ్రియల్



వనపర్తి బ్యూరో నవంబర్19 (జనంసాక్షి)

వనపర్తి నియోజకవర్గ పరిధిలో గతంలో చేపట్టిన పనులకు సంబంధించి పలు సమస్యల కారణంగా పెండింగ్లో ఉన్న పలు అభివృద్ధి పనులపై మంగళవారం ఎంపి మల్లు రవి,ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సంబంధిత అటవీశాఖ అధికారులతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు.ఈ మేరకు సమస్యల పరిష్కారానికి అటవీశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ డోబ్రియల్ సానుకూలంగా స్పందించినట్లు వారు పేర్కొన్నారు. 1 వనపర్తి నుంచి బైపాస్ రోడ్ రాజపేట తాండ వరకు, కొత్తకోట -ఆత్మకూరు రోడ్డుకు అనుసంధానం 2. వనపర్తి పాలకేంద్ర నుంచి అంజనగిరి వరకు బైపాస్ రోడ్డు,కొల్లాపూర్ రోడ్డుకు అనుసంధానం, గాను సర్వేనెంబర్ 55, 56 నుంచి 17.139 "హెక్టార్లను" కేటాయిస్తూ రావాల్సిన ప్రభుత్వ అనుమతులపై, 3 స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటుకు సంబంధించి సర్వేనెంబర్ 86 నుంచి 12 ఎకరాల 8 గుంటలు అదేవిధంగా సర్వేనెంబర్ 25 నుంచి 12 గుంటల భూమిని సేకరణపై, అదేవిధంగా అంజనిగిరి తాండకు బీటీ రోడ్డు కోసం సర్వేనెంబర్ 6 నుంచి 0.69 హెక్టార్ల సేకరణ గురించి, చెరువు ముందరి తండా వయా పెద్దతండ నుంచి బుద్వా నాయక్ తండ వరకు సర్వే నెంబర్ 455 నుంచి 0.87హెక్టార్ల కేటాయింపు పై,కాన్ చెరువు కెనాల్ కోసం 45 సర్వే నెంబర్ నుంచి 2.13 గుంటల భూమి 500 ఎంటీఎస్ కెనాల్ పొడవు కేటాయింపు కోసం, వనపర్తి మునిసిపాలిటీలోని 8వ వార్డు శ్రీనివాసపురంకు స్మశాన వాటిక కోసం సర్వేనెంబర్ 55లో 1ఎకరం భూమి సేకరణ కోసం.హాకీ స్టేడియం నిర్మాణం కోసం సర్వే నెంబర్ 56లో ఐదు ఎకరాలను కేటాయింపు సమస్యలపై వెంటనే ప్రభుత్వం అనుమతులు జారీ చేయాలని వారు కోరినట్లు పేర్కొన్నారు. వనపర్తి నియోజకవర్గ పరిధిలో చేపట్టే ఈ అభివృద్ధి పనులకు సంబంధించి త్వరలోనే పూర్తిస్థాయిలో అనుమతులు అందుతాయని అనుమతులు అందిన వెంటనే పనులు మొదలవుతాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో వనపర్తి అటవి శాఖ జిల్లా అధికారి రామాంజనేయులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఇథానాల్ కంపెనీ మాకొద్దు..!

గద్వాల నడిగడ్డ, నవంబర్ 19 (జనంసాక్షి)

జోగులంబా గద్వాల జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో పెద్ద ధన్వాడ గ్రామ రైతులు, ప్రజలు గ్రామ శివారులో భూమిలో గాయత్రి ఇథానాల్ కంపెనీ వారు పనులు నిలిపి వేయాలని మంగళవారం జిల్లా కలెక్టర్ సంతోష్‌కి బిజెపి జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి, రైతులు, ప్రజలు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ.. ఇథనాల్ కంపెనీ వలన చుట్టూ ప్రక్కల గ్రామాలు కేవలం మా గ్రామానికి 2-3 కిమీల దూరంలో వున్న గ్రామాలు చిన్న దన్వాడ, నసనూర్, మాన్ దొడ్డి, చిన్న తాండ్రపాడు, నౌరోజ్ క్యాంపు, వేణి సొంపురం, కేశవరం గ్రామాలలోకి ఈ కంపెనీ నుండి వచ్చే జల కాలుష్యం, వాయు కాలుష్యం వలన మా గ్రామాల పంట పొలములు బీడు భూములుగా మారే ప్రమాదమున్నదన్నారు. ఈ కంపెనీ నుండి విడుదలయ్యే కలుపితమైన నీటి వలన ప్రజలకు అనేక రకమైన రోగాలు వచ్చే ప్రమాదమున్నదని, ఈ కంపెనీ ప్రక్కనే పెద్ద దన్వాడ గ్రామానికి ప్రభుత్వం దళితులకు 152 ఎకరాలు పంట భూమి ఇచ్చారని, 173 సర్వే నంబర్ చిన్న దన్ వాడ దళితులకు గృహ నిర్మాణం కోసం 2009 సం"లో వరదల సమయంలో ప్రభుత్వం వారు 6 ఎకరాల భూమి ఇచ్చారన్నారు. అయినప్పటికీ కంపెనీ వారు పనులు నిలిపివేయకుండా విద్యుత్ స్తంభాలు పాతడం కొరకు వచ్చారని, ఈ పరిశ్రమ వస్తే తమ గ్రామాలకు రేడియేషన్ సమస్యలు వస్తాయని బాధిత గ్రామాల రైతుల ఆవేదన

ఇథనాల్ పరిశ్రమ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రపోజల్ పెట్టకుండానే కేంద్రం అనుమతి ఇస్తదా అన్నారు. వ్యవసాయ భూములలో పరిశ్రమలు పెట్టాలని ఎవరూ అనుమతించరని పూర్తిస్థాయి డీపీఆర్ పంపాలని కలెక్టర్‌ను ఎంపీ డికె అరుణ అడిగారని గుర్తు చేసారు. బాధితులకు పూర్తిస్థాయి అవగాహన కల్పించకుండా ఇథనాల్ పరిశ్రమ పనులు మొదలు పెట్టొద్దని అన్నారు. నిబంధనల ప్రకారం 10 కిలో మీటర్ లోపు ఎలాంటి గ్రామం ఉండకూడదని, సాగులోకి ఉన్న భూములు ఈ ఫ్యాక్టరీకి వాడకూడదని, ప్రభుత్వం వేసిన రోడ్డు ఈ యొక్క ఫ్యాక్టరీకి ఉండకూడదు అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు జయరామ్ రెడ్డి, నారాయణ,నరసింహులు, తిమ్మప్ప, శేషి రెడ్డి,జేమ్స్, దిలీప్ రెడ్డి, వీరభద్రయ్య, సత్యనారాయణ, రాజశేఖర్, శ్రీను, హనుమంతూ, సుధాకర్ గౌడ్, రాఘవ రెడ్డి,సవారీ, విష్ణు వర్ధన్ రెడ్డి, బాబు రావు, నరసింహా గౌడ్, గాలి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా అధికారులు పని చేయాలి

జిహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి

హైదరాబాద్ సిటీ, నవంబర్ 19(జనంసాక్షి):

ప్రజావాణిలో వస్తున్న ఫిర్యాదులను 15 రోజుల్లోగా పరిష్కరించాలని జీహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధికారులకు సూచించారు. మంగళవారం మేయర్ గద్వాల్ విజయలక్ష్మి జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్ లో అడిషనల్ కమిషనర్లు, జోనల్ కమిషనర్లు, హెచ్ఓడిలతో ప్రజావాణి, మై జీహెచ్ఎంసీ యాప్, ట్విట్టర్, ఆన్ లైన్ ఫిర్యాదుల పరిష్కారం పై సమీక్షించారు. జిహెచ్ఎంసి హెడ్ ఆఫీస్, జోనల్, సర్కిల్ స్థాయిలో ప్రజావాణిలో ఎక్కువగా టౌన్ ప్లానింగ్ పైన ఫిర్యాదులు వస్తున్నాయని, అందుకు గల కారణాలు సంబంధిత అధికారులను అడిగారు. ఫిర్యాదుల పరిష్కారంపై విశ్లేషిస్తూ టౌన్ ప్లానింగ్ కు సంబంధించి ప్రారంభ దశలోనే ఫిర్యాదు వచ్చినట్లయితే ఎంక్వయిరీ, తనిఖీ చేసి చర్యలు తీసుకోవాలని సూచించారు. సమస్య పరిష్కరించ గలిగినదైతే వారంలోగా పరిష్కరించాలని, పరిష్కారం కాలేనిదైతే అందుకు గల కారణాలను ఫిర్యాదుదారుకు తెలియజేయాలన్నారు. మై జీహెచ్ఎంసీ యాప్, ట్విట్టర్, ఆన్ లైన్ లో వస్తున్న ఫిర్యాదులను నిర్ణీత సమయంలోగా వెంటవెంటనే పరిష్కరించాలని మేయర్ సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ కమిషనర్లు శివకుమార్ నాయుడు, నళిని పద్మావతి, గీతా రాధిక, స్నేహ శబరీష్, సుభద్ర దేవి, సత్యనారాయణ, వేణుగోపాల్ రెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, పంకజ, సరోజ, రఘు ప్రసాద్, అశోక్ సామ్రాట్, జోనల్ కమిషనర్లు హేమంత్ కేశవ్ పాటిల్, అనురాగ్ జయంతి, అపూర్వ చౌహాన్, రవి కిరణ్, ఉపేందర్ రెడ్డి, సిఎంహెచ్వో పద్మజారాణి, చీఫ్ వెటర్నరీ డాక్టర్ అబ్దుల్ వకీల్ తదితరులు పాల్గొన్నారు.

పౌల్ట్రీ పరిశ్రమపై ఆస్తి పన్ను బకాయిలను రద్దు చేయండి

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 19 (జనంసాక్షి):

పౌల్ట్రీ పరిశ్రమలపై ఆస్తి పన్ను బకాయిలను వెంటనే రద్దు చేయాలని, పౌల్ట్రీ రైతులకు ఉపశమనం కల్పించాలని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సీడీఎంఏ డైరెక్టర్ శ్రీదేవిని మంగళవారం కలుసుకొని సమస్యను వివరించారు. షాద్ నగర్ మున్సిపల్ పరిదిలోని చటాన్ పల్లి, సోలిపూర్ ప్రాంతాలకు చెందిన పౌల్ట్రీ రైతుల సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే శంకర్ ఇదివరకే వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని ప్రత్యేకంగా కలుసుకున్నారు. మంత్రిని కలిసిన అనంతరం మున్సిపల్ వ్యవహారాల శాఖ డైరెక్టర్ టికే శ్రీదేవిని కలుసుకొని వినతిపత్రం సమర్పించారు. గతంలో తెలంగాణలో మున్సిపాలిటీ పరిధిలో ఉన్న పౌల్ట్రీలపై ఆస్తి పన్ను వేసిన దాఖలాలు లేవని, కేవలం ఒక్క షాద్ నగర్ మున్సిపాలిటీలోనే పౌల్ట్రీలపై ప్రాపర్టీ టాక్స్ విధించారని శ్రీదేవి దృష్టికి తీసుకువచ్చారు. సహేతుకం కానీ ఇట్టి బకాయిలను రద్దు చేయాలని గతంలో కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చినట్లు తెలిపారు. రైతుల సమస్యను పరిష్కరించాల్సిందిగా ఎమ్మెల్యే కోరారు.

సమస్యల పరిష్కారానికి జోనల్ కమిషనర్‌ను కలిసిన కార్పొరేటర్

అల్వాల్ నవంబర్ 19(జనం సాక్షి):

అల్వాల్ మచ్చ బొల్లారం డివిజన్ పరిధిలోని సీసీ రోడ్లు, చెరువుల అభివృద్ధి, శానిటేషన్ సమస్యలపై కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ శ్రీ అపూర్వ్ చౌహాన్‌ని డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేంద్ర నాథ్, కాంగ్రెస్ ప్రతినిధులు కలిసి వినతి పత్రం సమర్పించారు. భారత్ నగర్, ఇతర కాలనీల్లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, నీటి లైన్ల పనులు పూర్తయ్యిన తర్వాత సీసీ రోడ్లను పునరుద్ధరించాలని కమిషనర్ కి విజ్ఞప్తి చేశారు. అదే విధంగా, చెరువుల పరిరక్షణ, శానిటేషన్ సమస్యలపై కూడా సుదీర్ఘంగా చర్చ జరిగింది. కమిషనర్ అపూర్వ్ చౌహాన్ ప్రతినిధుల అభ్యర్థనలపై సానుకూలంగా స్పందించి, సమస్యలను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేంద్ర నాథ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

మత్స్యకారుల జీవనోపాధికి ప్రభుత్వం అండ

మత్స్యకారుల సంఘం అధ్యక్షులు బుడాల అరుణ్ కుమార్ ముదిరాజ్

రాజేంద్రనగర్, నవంబర్19(జనం సాక్షి)

రాష్ట్రంలో మత్స్యకారులకు భరోసా కల్పిస్తూ ఉపాధి హామీ కోసం రాష్ట్ర ప్రభుత్వం చేప పిల్లలను పంపిణీ చేయడం మత్స్యకారుల జీవితంలో ఆనందం నింపుతుందని వట్టినాగులపల్లి గ్రామం మత్స్యకారుల సంఘం అధ్యక్షులు బుడాల అరుణ్ కుమార్ ముదిరాజ్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం రూ. 50 వేల ఉచిత చేప పిల్లలను పంపిణీ చేసిందని, గ్రామంలోని గౌను చెరువు, ఎర్రగుంట చెరువు లో చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా బుడాల అరుణ్ కుమార్ మాట్లాడుతూ మత్స్యకారుల జీవనోపాధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉండి ప్రతి గ్రామంలో చేపలను పంపిణీ చేసి, మత్స్యకారుల ఆర్థికంగా ఎదగడానికి తోడ్పాటు నందించడం పట్ల మత్స్యకారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మొద్దు ధర్మపురి ముదిరాజ్, ఉపాధ్యక్షులు చిగురూ బలరాజ్ ముదిరాజ్, సోమేయాల రాజు ముదిరాజ్, ఎస్. మల్లేష్ ముదిరాజ్, బుడాల రాజు ముదిరాజ్, గొఱెంకల నరసింహ ముదిరాజ్, ముదిరాజ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం
20 నవంబర్ 2024

పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి..!

జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి బ్యూరో నవంబర్19 (జనంసాక్షి)

జిల్లాలో తాగు నీరు, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని కలక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలక్టర్ అధ్యక్షతన జిల్లాస్థాయి తాగు నీరు, పారిశుధ్య కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మరుగుదొడ్లు లేని ఇల్లు ఉండకుండా చూడాలని, పేదలకు స్వచ్ఛ భారత్ కింద ఉచిత మరుగుదొడ్లు నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. మరుగుదొడ్లు లేని ఇళ్ళు జిల్లాలో 365 గుర్తించడం జరిగిందని జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి కలక్టర్ దృష్టికి తీసుకురాగా గుర్తించిన వాటికి వెంటనే మంజూరు చేసి యుద్ధప్రాతిపదికన కట్టించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అన్ని గ్రామ పంచాయతీలోని పాఠశాలలు, హెల్త్ సెంటర్లు, అంగన్వాడి కేంద్రాల్లో, పంచాయతీ భవనాల్లో, గ్రామ మురుగు నీరు కాలువ చివరలో కమ్యూనిటీ ఇంకుడు గుంతలు చేయించాలని తద్వారా నీరు భూమిలో చేరి భూగర్భజలాలు పెంచేందుకు దోహదపడుతుందన్నారు. ప్లాస్టిక్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలని 50 మైక్రాన్ కంటే తక్కువ ఉన్న ప్లాస్టిక్ అమ్మిన వారిపై జరిమాన విధించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. సేకరించిన తడి చెత్త నుండి సేంద్రియ ఎరువులు తయారు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, పిడి. డిఆర్డిఏ ఉమాదేవి, మిషన్ భగీరథ కార్యనిర్వహక ఇంజనీరు మేఘా రెడ్డి, డిపిఓ సురేష్, జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్, డిపిఆర్ఓ సీతారాం తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పాలన ప్రారంభించి ఏడాది పూర్తి

తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన ప్రారంభించి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజాపాలన విజయోత్సవ కళాయాత్రను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి కోరారు. ప్రజా పాలన ద్వారా ప్రజలకు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూ ఏడాది పూర్తి అగుచున్న సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో నవంబర్ 19 నుండి డిసెంబర్ 7 వరకు ప్రజా పాలన విజయోత్సవ కళా యాత్ర నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. మంగళవారం అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్, అదనపు కలక్టర్ రెవెన్యూ జి.వెంకటేశ్వర్లుతో కలిసి ఐడిఓసి ప్రాంగణం నుంచి ప్రజా పాలన విజయోత్సవ కళా యాత్రను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా పౌర సంబంధాల అధికారి, సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ప్రజా పాలన విజయోత్సవ కళా యాత్ర చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి పి. సీతారాం, డిపిఒ సురేష్, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మమ్మ, ఏఓ భాను ప్రకాష్, సంస్కృతిక శాఖ కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పాలన కళాయాత్ర ప్రారంభం

- జెండా ఊపి కళాయాత్ర వాహనాన్ని ప్రారంభించిన కలెక్టర్
- డిసెంబర్ 7 దాకా జిల్లావ్యాప్తంగా కొనసాగనున్న కళాయాత్ర ఉత్సవాలు

నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, నవంబర్ 19(జనంసాక్షి):

ప్రజా పాలన కళాయాత్ర సమాచార, జిల్లా పౌర సంబంధాల శాఖ ఆద్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక కళాకారులతో వాహనాన్ని ప్రత్యేకంగా ఫ్లెక్సీ బ్యానర్ల తో సిద్ధం చేయగా మంగళవారం నాగర్ కర్నూల్ సమీకృత కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జెండా ఊపి కళాయాత్ర వాహనాన్ని ప్రారంభించారు. ప్రజాపాలన – ప్రజా విజయోత్సవాలుఈ నెల 19 నుండి డిసెంబర్ 7 దాకా జిల్లాలోని 04 మున్సిపాలిటీలు, 20 మండలాల్లోని ఆయా గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వ అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలు మహాలక్ష్మి, ఇందిరా మహిళాశక్తి, గృహ జ్యోతి, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్ల, ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు, స్కిల్ డెవలప్ మెంట్ పై నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా నాగర్ కర్నూల్, కల్వకుర్తి, కొల్లాపూర్, అచ్చంపేట మున్సిపాలిటీలతో పాటు, 20 మండలాల్లోని మండలానికి మూడు గ్రామాల చొప్పున ఎంపిక చేసిన మేజర్ గ్రామపంచాయతీలలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో కొనసాగుతున్న పథకాలపై కళాకారులు ప్రజలకు వివరించి, ప్రచారం చేయనున్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 7 వ తేదీ నాటికి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలోని ఏర్పాటుచేసిన సంక్షేమ పథకాలను తెలంగాణ సంస్కృతిక కళాకారులు గ్రామ గ్రామాన ప్రజలకు అవగాహన కల్పించి ప్రభుత్వ పథకాల లబ్ధి అంశాలపై ప్రజల్లో మరింత అవగాహన పెంచేందుకు కళాకారులు విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కళాజాత బృందాన్ని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం, జిల్లా పౌర సంబంధాల అధికారి కిరణ్ కుమార్, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, డిపిఆర్ఓ కార్యాలయ సిబ్బంది, తెలంగాణ సాంస్కృతిక శాఖ కళాజాత బృందం సభ్యులు భాస్కర్, శివ, జెల్లి కృష్ణ, పార్వతమ్మ, శైలజ తదితరులు పాల్గొన్నారు.

కులగణన చేశాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

మహబూబ్ నగర్ జిల్లా రాంచంద్రాపురం గ్రామంలో సమగ్ర కుటుంబ సర్వే చేస్తున్న ఎన్యుమరేటర్ లను మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ కలసి సర్వే చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ఏ ఒక్క ఇంటిని వదలకుండా కుటుంబ సభ్యుల వివరాలు మరియు కులము, ఉప కులం తప్పకుండా నమోదు చేయాలని, ఇంటి నంబర్ లేని ఇండ్లకు బై నంబర్ వేసి వివరాలు నమోదు చేసుకొవాలని సూచించారు. సమగ్ర కుల గణన జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు ఖరారు చేసి, ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.

సురక్షితమైన మరుగుదొడ్లను నిర్మించండి

మహిళల ఆత్మ గౌరవాన్ని కాపాడండి

మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్

మెదక్ బ్యూరో/ నర్సాపూర్, నవంబర్ 19(జనం సాక్షి):

మహిళలు ఆత్మగౌరవంగా ఉండాలంటే మరుగుదొడ్లు తప్పనిసరి అని అదనపు కలెక్టర్ నగేష్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని నర్సాపూర్ మండలం గుడెం గడ్డ గ్రామంలో ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డి ఆర్డిఓపిడి శ్రీనివాసరావు, సంబంధిత ఎంపీడీవో మధులతతో కలిసి అదనపు కలెక్టర్ నగేష్ మోడల్ టాయిలెట్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ నర్సాపూర్ నియోజకవర్గంలో గూడెం గడ్డ గ్రామం నూరు శాతం మరుగుదొడ్లు నిర్మించుకుని ఉపయోగిస్తూ పర్యావరణాన్ని పారిశుద్ధ్యాన్ని నిర్మూలిస్తూ ఆదర్శవంతంగా నిలవడం అభినందనీయమని అన్నారు. మహిళలు ఆత్మ గౌరవం కాపాడడంలో మరుగుదొడ్ల ప్రధాన పాత్ర వహిస్తాయని చెప్పారు. అనంతరం మరుగుదొడ్లను ఉపయోగించండి, పరిసరాలను పారిశుద్ధ్య నుండి కాపాడండి అనే నినాదాలతో ర్యాలీగా గ్రామంలో పర్యటించిన జరిగింది. గూడెం గడ్డ గ్రామం ప్లాస్టిక్ రహిత గ్రామంగా ముందుకు పోతుందని చెప్పారు. ఈ గ్రామంలో సంబంధిత ఎంపీడీవో ఆధ్వర్యంలో స్టీల్ బ్యాంక్ ఏర్పాటు చేయడం జరిగిందని ఈ స్టీల్ బ్యాంక్ ముఖ్య ఉద్దేశం ఏమిటంటే ప్రతి ఒక్కరూ భోజనానికి స్టీల్ ప్లేట్లు, నీరు సేవించడానికి స్టీల్ గ్లాసులు ఉపయోగించాలని, ప్లాస్టిక్ పూర్తిగా నిషేధమని చెప్పడమే దీని ముఖ్య ఉద్దేశం అన్నారు. గూడెం గడ్డ గ్రామాన్ని ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దడంలో మండల అభివృద్ధి అధికారి పాత్ర అభినందనీయమని కొనియాడారు.

మాదకద్రవ్యాలు లేని జిల్లాగా మార్చాలి

జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):

నారాయణపేట జిల్లాలో మాదకద్రవ్యాల నిషేధాన్ని పగడ్బందీగా అమలు చేసి నారాయణ పేటను మాదకద్రవ్యాలు లేని జిల్లాగా మార్చాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని విసి హాల్ లో మాదకద్రవ్యాల నిషేధం(యాంటీ నార్కోటిక్)పై ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్‌తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..జిల్లాలో గంజాయి సాగు జరగకుండా వ్యవసాయ శాఖ అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.జిల్లాలోని అన్ని జూనియర్, డిగ్రీ కళాశాలలో యాంటీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేయాలని, ఆయా కమిటీల నేతృత్వంలో మాదకద్రవ్యాల నిషేధంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. పట్టణ గ్రామీణ ప్రాంతాలలో రెగ్యులర్‌గా ఎన్ పోర్స్ మెంట్ తనిఖీలు నిర్వహించాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో అవగాహన కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహించాలని ఆమె సూచించారు.జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ..షెడ్యూల్ ప్రకారం జిల్లాలో మాదకద్రవ్యాల నిషేధంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.అయితే జిల్లాలో మూడు డ్రగ్స్ కేసులు నమోదు కాగా వాటిలో ఒకటి మద్దూరులో ఇంకో రెండు ఒరిస్సా రాష్ట్రానికి చెందిన వలస కార్మికులపై నమోదు అయినట్లు డిఎస్‌పి నల్లపు లింగయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ బేన్ షాలం, ట్రైనీ కలెక్టర్ గరీమా నరుల, కలెక్టరేట్ ఏవో జయసుధ, డిఆర్డిఓ మొగులప్ప,డిఎంఅండ్ హెచ్ ఓ డాక్టర్ సౌభాగ్య లక్ష్మి, ఎక్సైజ్ అధికారి అశోక్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

పత్తి రైతులకు టోకెన్లు జారీ చేయాలి

జిల్లా కలెక్టర్ సంతోష్

గద్వాల నడిగడ్డ, నవంబర్ 19 (జనంసాక్షి)

పత్తి కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా టోకెన్లు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ అన్నారు. మంగళవారం ఉండవల్లి శివారులోని వరసిద్ధి వినాయక పత్తి మిల్లులో ఏర్పాటు చేసిన సీసీఐ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మితంగా తనిఖీ చేసి, కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మిల్లులో రైతులు తెచ్చిన పత్తి నాణ్యతను పరిశీలించారు. ప్రత్యేకంగా పత్తి తేమ శాతాన్ని తేమమీటర్ ద్వారా తనిఖీ చేశారు. రైతులు ప్రభుత్వ నిబంధనలు ప్రకారం కొనుగోలు కేంద్రాలకు పత్తిని ఆరబెట్టి తీసుకొని వస్తే గిట్టుబాటు ధర లభిస్తుంది అన్నారు. సీసీఐ కొనుగోలు కేంద్రాల వద్ద రద్దీ పెరగకుండా రైతులకు టోకెన్లు జారీ చేయాలని, టోకెన్‌లో సూచించిన విధంగా ఆయా తేదీలలో మాత్రమే రైతులు మిల్లులోకి అనుమతించి కొనుగోలు ప్రక్రియను కొనసాగించాలని అధికారులకు ఆదేశించారు. ప్రతి వారం నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేసి, సేకరించిన ప్రతి వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. అలాగే రైతుల వివరాలు తెలిపే చార్ట్ సిద్ధం చేయాలని, అందులో రైతుల సంఖ్య, వారు కలిగి ఉన్న పత్తి పరిమాణం, రైతు పేరు, ఫోన్ నంబర్, ఎకరాల సంఖ్య, మిల్లుకు తీసుకువచ్చే పత్తి పరిమాణం వంటి వివరాలు ఉండాలి వ్యవసాయ అధికారులకు ఆదేశించారు. ఈ జాబితాను మార్కెటింగ్ అధికారి,పోలీసు శాఖ, సీసీఐ అధికారులకు, మిల్లర్లకు అందజేయాలని, జాబితాలో ఉన్న వివరాల ఆధారంగా మాత్రమే రైతులను మిల్లులోకి అనుమతించాలని అన్నారు. ప్రతి రైతును ఒక రోజు ముందు ఫోన్ ద్వారా సంప్రదించి వారి పత్తిని మిల్లుకు తీసుకొని రావలసిందిగా తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి పుష్పమ్మ,జిల్లా వ్యవసాయ అధికారి సక్రియా నాయక్, అలంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్ప, సీసిఐ. ప్రతినిధి రాహుల్, సంబంధిత అధికారులు వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

పాలమూరు-రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ పనులు వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

పాలమూరు-రంగా రెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ అర్‌అండ్‌అర్ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పాలమూరు-రంగా రెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ అర్‌అండ్‌అర్ పనులు సమీక్షించారు. అర్‌అండ్‌ఆర్ అవార్డ్ రెవెన్యూ అధికారులు పూర్తి చేయాలని అన్నారు. ఇంజనీరింగ్ అధికారులు అంతర్గత రోడ్లు, కమ్యూనీటి భవనాలు, మిషన్ భగీరథ పనులు వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు, స్పెషల్ కలెక్టర్ మధుసూదన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మవిశ్వాసం పట్టుదల ఉంటే దివ్యాంగులు అద్భుత విజయాలు సాధించవచ్చు

- జాతీయ దివ్యాంగుల క్రీడలు పోటీలు ప్రారంభం
- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 19(జనం సాక్షి)

ఆత్మవిశ్వాసం పట్టుదల ఉంటే దివ్యాంగులు అద్భుత విజయాలు సాధించవచ్చని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి పేర్కొన్నారు. మంగళవారం సంగారెడ్డి పట్టణంలోని అంబేద్కర్ స్టేడియంలో జాతీయ దివ్యాంగుల క్రీడలను జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైకల్యం శరీరానికి మాత్రమేనని మనసుకు కాదన్నారు. ఆత్మవిశ్వాసం, పట్టుదల ఉంటే దివ్యాంగులూ అద్భుత విజయాలను సాధించగలరని తెలిపారు. దివ్యాంగుల క్రీడల ప్రాముఖ్యత, స్ఫూర్తిదాయకమైన విజయాలగురుంచి కలెక్టర్ వారికి వివరించారు. జీవితంలో విద్య ప్రాముఖ్యత గురించి వివరించారు. జీవితంలో చదువు అత్యంత కీలకమైనది. చదువుతోనే మనం మంచి భవిష్యత్‌ను నిర్మించుకోవచ్చని పేర్కొన్నారు. ఐఏఎస్ శిక్షణ సమయంలో తన బ్యాచ్‌మేట్ అజయ్ అరోరా గురించి ఆమె ప్రస్తావిస్తూ, ఆయన పూర్తిగా అంధుడు,తను పట్టుదలతో ఐఏఎస్ సాధించి, ప్రస్తుతం రాజస్థాన్ క్యాడర్‌లో సమర్థవంతంగా విధులు నిర్వర్తిస్తున్నారు అని ఉదాహరణగా పేర్కొన్నారు.మీరు చదువులో మంచి స్థాయిని సాధించి జీవితంలో ముందుకు వెళ్లాలన్నారు. మీ ప్రయత్నం మీ కుటుంబానికి, సమాజానికి గర్వకారణం కావాలన్నారు. దివ్యాంగులు ఉన్నత శిఖరాలు అందుకోవాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోలార్ సొసైటీ ప్రెసిడెంట్ జుబేదా చూపిన ప్రేరణను ప్రశంసించారు. సోలార్ సొసైటీని స్థాపించి, తానే ఆదాయం పొందడమే కాకుండా, ఇతరులకు ఉపాధి కల్పించడం ద్వారా అందరికి ఆదర్శంగా నిలిచారని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి, యువజన సంక్షేమ శాఖ అధికారి కాసిం బేగ్, దివ్యాంగుల అసోసియేషన్ సభ్యులు సాయికుమార్, రవి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల దృష్టి మరల్చేందుకే లగచర్లపై ప్రభుత్వ రాద్ధాంతం

ప్రజా పాలన కాదు..వంచన పాలన

బిజెపి లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ

నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):

ప్రజల దృష్టి మరలచెందుకే ప్రభుత్వం లగచర్ల రాద్ధాంతం సృష్టించిందని నారాయణ పేట జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు నామా జీ ఒక ప్రకటనలో విమర్శించారు. రాష్ట్రంలో నడుస్తున్నది ప్రజా పాలన కాదని ప్రజా వంచన పాలన అనిపేర్కొన్నారు.ఏమి సాధించారని ప్రజా పాలన ఉత్సవాలు జరుపుతారని ప్రశ్నించారు. లగచర్ల సంఘ టనలో పాలమూరు ఎంపి డికె. అరుణ, మల్కాజిగిరి ఎంపి ఈ టల రాజేందర్, బిజెపి పక్షనేత మహేశ్వర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యుడు నాగురావు నామా జీ ఇతర నాయకులను లగచర్ల పర్యటన సందర్భంగా అరెస్ట్ చేయడం ప్రభుత్వ నాటకంలో భాగమేనని అన్నారు. బీజేపీ నాయకులను పోలీసులు అరెస్టు చేయడం సిగ్గుచేటనీ అన్నారు. పార్లమెంటు ఎన్ని కల సమయంలో ఓట్లకోసం కొడంగల్ నియోజ కవర్గంలో మండలానికి 2,3 సమావే శాలు నిర్వహించిన ముఖ్య మంత్రి మరి ఈరోజు ఎందుకు మౌనంగా ఉన్నారో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు లగచర్లలో భూమి సేకరణ కోసం అధికారులు వెళ్లిన సమయంలో ఏమి జరిగిందో జ్యూడిషియల్ విచారణ జరిపించాలని, అలాగే అక్కడి రైతులతో స్వయంగా ముఖ్యమంత్రి చర్చించి వారి అనుమానాలు నివృత్తి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఇదే రకంగా అక్రమ అరెస్టులతో ప్రతిపక్షాలను అడ్డుకున్న కేసీఆర్ గతి ఏమైందో ఒక్కసారి రేవంత్ రెడ్డి ఆలోచించాలని లేదంటే మీకు అదే గతి పడుతుందనీ హెచ్చరించారు.కాగా ఏ ఒక్క హామీ అమలు చేయకుండా విజయోత్సవాలు జరుపుకోవడం సిగ్గు చేటని విమర్శించారు.

సన్నబియ్యం జనవరి నుంచి లేనట్లేనా..!

కమీషనర్ ప్రకటనతో పేదల్లో సందేహాలు

ప్రజల దృష్టి మరల్చడానికే ప్రయత్నాలు

వనపర్తి,నవంబర్19(జనంసాక్షి):

అమలుకాని హామీలు ఇవ్వడం, తొందరపాటు నిర్ణయాలు తీసుకోవడం తెలంగాణ ప్రభుత్వానికి పరిపాటిగా మారింది. ప్రజలెవరూ అడగని వాగ్దానాలు చేసి వాటిని అమలు చేయడానికి అవరోధాలున్నాయని బుకాయించడం కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలకు అలవాటయిందని పలువురు రాజకీయ పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. దుందుడుకు నిర్ణయాలను ప్రకటించడం, వాటి అమలును ఎలా సాగదీయాలన్న సాకులను ప్రభుత్వం వెతుకున్నదని విమర్శిస్తున్నారు. ఎన్నికల ముందు నుంచి ఇప్పటిదాకా ప్రకటించిన హామీలను అమలు చేయడంలో రేవంత్ రెడ్డి సర్కార్ ఘోరంగా విఫలం అవుతున్నదని ప్రజలు, ప్రతిపక్షాల నాయకులు ఆరోపిస్తున్నారు.తెలంగాణలో ఆర్థిక స్థితిగతులు సరిగా లేవని తెలిసి కూడా అధికారంలోకి రావడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల మానిఫెస్టోలో పెట్టిన 6 గ్యారెంటీల అమలు నత్త నడకన సాగుతోందని, ఫ్రీబస్ ప్రయాణం తప్పా మిగిలిన పథకాలన్నీ అరకొరగా అందుతున్నాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

సంక్రాంతికి సన్న బియ్యం బువ్వ లేనట్లే

జనవరి నుంచి రేషన్ కార్డులకు సన్న బియ్యం

సరఫరా చేస్తామని ముఖ్యమంత్రితో పాటుగా మంత్రులు ఎమ్మెల్యేలు ఆర్భాటంగా చేస్తున్న ప్రకటనలకు ఆదిలోనే హంసపాదు ఎదురుకానుంది. అయితే జనవరిలో సన్న బియ్యం పంపిణీ చేయడానికి ఇబ్బంది లేదని, కాని కొత్త బియ్యం వంట సరిగా రాదని,అంటే అన్నం మెత్తగా అవుతుందన్న భావాన్ని తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమీషనర్ డీఎస్ చౌహాన్ సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వెల్లడించడం చర్చకు దారితీసింది.సన్న వడ్ల సేకరణ జాప్యం అవుతుండడం వాటిని మిల్లింగు చేసే సీఎంఆర్ ప్రక్రియకు ప్రభుత్వం, మిల్లర్ల మధ్య అవగాహన కుదరని నేపథ్యంలో జనవరి నెల ప్రారంభం నాటికి సన్న బియ్యం అందుబాటులోకి రావన్న అభిప్రాయానికి పౌరసరఫరాల శాఖ వచ్చినట్లు తెలుస్తున్నది. అందుకే కొత్త బియ్యం అన్నం సరిగా రాదన్న సాకు చూపించి ప్రజలను మానసికంగా సిద్ధం చేయడానికే పౌర సరఫరాల శాఖ కమీషనర్ ద్వారా ప్రభుత్వం ఆ ప్రకటన చేయించిందని ప్రతిపక్షాల నాయకులు అంటున్నారు. కొత్త బియ్యం కనీసం మూడు నెలల పాటు మక్కితే తప్పా అన్నం సరిగా రాదని పేర్కొనడం విడ్డూరంగా ఉందని అంటున్నారు.

ఖరీఫ్ ధాన్యం 9 నెలలకే సరిపోతుంది

రాష్ట్రంలో గల 2.81 కోట్ల మందికి రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేసేందుకు 2 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం అవసరం అవుతాయని ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. సన్న బియ్యమే పంపిణీ చేయాలంటే సంవత్సరానికి 36 లక్షల మెట్రిక్ టన్నుల సన్న రకాల వరిధాన్యం అవసరం అవుతోంది . అయితే ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ లో కొనుగోలు కేంద్రాల నుంచి 70 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లను సేకరిస్తే అందులో 35 లక్షల టన్నులు మాత్రమే సన్నాలు వస్తాయని, వీటి ద్వారావచ్చే సన్న బియ్యం రేషన్ కార్డులకు 9 నెలలకు సరి పోతాయన్నది అధికారుల అంచనా. అందుకే ఉగాది నుంచి సన్న బియ్యం పంపిణీ చేయాలని భావిస్తున్న ప్రభుత్వం కొత్త బియ్యం బువ్వ మంచిగా రాదని ప్రజలను మానసికంగా సమాయత్తం చేయడానికే ఈ ప్రకటనలు చేయిస్తున్నదని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. ఏదేమైనా, జనవరి నుంచి సన్న బియ్యం భోజనం తింటామని ఆశించిన పేదలకు నిరాశే ఎదురు కానుందనేది నగ్న సత్యం.

సన్నాలు కొనుగోలు కేంద్రాలకే ఎక్కువ

ఖరీఫ్‌లో దొడ్డు రకంతోపాటు సన్నరకం వరి సాగు చేసిన రైతులు ఇంటి అవసరాలతో పాటు ప్రైవేట్ వ్యాపారులకు విక్రయించారు. ఖరీఫ్ సీజన్‌లో కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తక్కువగా వస్తుండగా రబీ సీజన్‌లో ఎక్కువగా వస్తుంది. గతేడాది వరిధాన్యం ప్రభుత్వ మద్దతు ధర దొడ్డురకం క్వింటాల్‌కు రూ.2,125, సాధారణ రకం రూ.2,183 ఉండగా ఈ ఏడాది దొడ్డు రకం రూ.2275, సన్నరకం రూ. 2300గా నిర్ణయించింది. సన్నరకం ధాన్యానికి అదనంగా రూ.500 బోనస్ ప్రభుత్వం చెల్లించనుంది. దీంతో సన్న రకానికి క్వింటాల్‌కు రూ.2800 ధర దక్కనుంది. గతంలో రైతులు ప్రైవే ట్ వ్యాపారులకు రూ. 2,300 నుంచి రూ.2,600 మధ్య ధరతో విక్రయించారు. ప్రస్తుతం ప్రభుత్వమే రూ.2,800 చెల్లించనుండడంతో రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించనున్నారు. రైతులు సాగు చేసిన సన్నరకం దిగుబడి వచ్చిన ధాన్యాన్ని గుర్తించి కోత సమయంలోనే టోకెన్లు జారీ చేస్తే అక్రమాలకు తావులేకుండా ఉండే అవకాశం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

సింగరేణి కార్మికుడికి కార్ల్ మార్క్స్ నేషనల్ అవార్డు

- డిసెంబర్ 15న ఢిల్లీలో త్రిపుర గవర్నర్‌చే ప్రధానం
- సీనియర్ కార్మిక నాయకుడు ఏబూసి ఆగయ్య

భూపాలపల్లి, నవంబర్ 19 (జనం సాక్షి):
జయశంకర్ భూపాలపల్లి జిల్లా లోని భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో నివసిస్తున్న, బహుజన సాహితి అఖాడమి జాతీయ సంస్థ సీనియర్ కార్మిక నాయకుడు తెలంగాణ, సామాజిక ఉద్యమకారుడు, జర్నలిస్ట్ ఏబూసి ఆగయ్య కు ప్రపంచ ఆర్థిక, సామజిక, రాజకీయ విప్లవ సిద్ధాంతకర్త, తత్వ వేత్త కార్ల్ మార్క్స్ నేషనల్ అవార్డుకు ఎంపిక చేసింది. ఈ మేరకు సోమ వారం అఖాడమి హైదరాబాద్ కార్యాలయంలో జాతీయ అధ్యక్షులు ఎన్. రాధ కృష్ణ అవార్డు ఎంపిక పత్రాన్ని ఏబూసి ఆగయ్యకు అందజేశారు. ప్రతీ ఏటా ప్రజా ఉద్యమకారులకు, సంఘ సేవకులకు కవులు, రచయిత లు, దళిత, శ్రామిక హక్కుల కోసం పని చేస్తున్న వారికి పూలే, అంబేద్కర్, కార్ల్ మార్క్స్, మహనీయుల అవార్డులకు ఎంపిక చేసి ప్రముఖుల ద్వారా అందజే స్తున్నట్లు రాధాకృష్ణ విడుదల చేసిన ప్రకటన లో తెలిపారు. ఈ అవార్డు ను డిసెంబర్ 15న ఢిల్లీలో త్రిపుర గవర్నర్ ఇంద్రసేన రెడ్డి చే అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. 27 రాష్ట్రాలనుంచి 1000మంది వివిధ హోదాలోని ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. ఏబూసి ఆగయ్య గత 40సంవత్సరాలుగా విప్లవ, సామాజిక ఉద్యమ కార్యకర్తగా, పాత్రికేయునిగా, సింగరేణి కార్మిక నాయకునిగా ముఖ్య భూమిక పోషిస్తున్నారు. తెలంగాణ ఉద్యమ నాయకునిగా కీలకంగా పని చేసారు. సింగరేణి జెఏసి కన్వీనర్‌గా పనిచేసారు. ఫలితంగా పలు పోలీస్ కేసులు ఎదుర్కొవడమే కాకుండా సింగరేణి ఉద్యోగం నుంచి 2సంవత్సరాల పాటు తొలగించ బడ్డాడని అయన వెల్లడించారు. గుర్తింపు కార్మిక సంఘం కేంద్ర నాయకునిగా, చర్చల ప్రతినిధిగా సింగరేణి కార్మికుల కు పలు హక్కుల సాధనలో భాగస్వామిగా పనిచేసారు.
ఆగయ్యకు తత్వవేత్త, సోషలిస్టు మార్గ సృష్టి కర్త, సామ్యవాద వ్యవస్థ నిర్మాణ మార్గదర్శి కమ్యూనిస్ట్ సిద్ధాంత రూపకర్త కార్ల్ మార్క్స్ నేషనల్ అవార్డు కు ఎంపిక చేసినట్లు తెలిపారు. అయితే ఏబూసి ఆగయ్య కు 2016 లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శ్రమ శక్తి అవార్డు కూడా అందజేసింది. ఈ సందర్భంగా తనకు కార్ల్ మార్క్స్ జాతీయ అవార్డు కు ఎంపిక చేసిన బి ఎస్ ఏ జాతీయ అధ్యక్షులు రాధాకృష్ణ కు, తాటికొండ ఐలయ్య కు సెలక్షన్ కమిటి సభ్యులకు ఆగయ్య కృతజ్ఞతలు తెలిపారు.

ఫ్రీడం ఆయిల్‌కు అనుకూలంగా వెలువడిన తీర్పు



ఖైరతాబాద్, నవంబర్ 19 (జనం సాక్షి) :
కొత్త 'కోర్టురూమ్' క్యాంపెయిన్‌లో స్వచ్ఛత కోసం పోరా డిన ఫ్రీడమ్ కుకింగ్ ఆయిల్, ప్రముఖ నటులు యష్, రాధిక చేసిన ఆకర్షణీయమైన ప్రదర్శనకు సంబందించి ఫ్రీడం ఆయిల్‌కు అనుకూలంగా తీర్పు వెలువడినట్లు జెమినీ ఎడిబుల్స్, ఫ్యాట్స్ ఇండియా లిమిటెడ్ మార్కెటింగ్ జనరల్ మేనేజర్ చేతన్ పింపాల్‌ఖుటే మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ..'కోర్ట్‌రూమ్' ప్రచారం ఆరోగ్యకరమైన జీవనం కోసం సమాచార ఎంపికలతో వినియోగదారులకు సాధికారత కల్పించడంలో ఫ్రీడమ్ కుకింగ్ ఆయిల్ యొక్క అంకితభావాన్ని ప్రతిబింబిస్తుందన్నారు. డైనింగ్ టేబుల్ వద్ద హ్యాపీ ఫ్యామిలీకి సంబం ధించిన సాధారణ స్టీరియోటైప్ ఎడిబుల్ ఆయిల్ కేటగిరీ టీవీ వాణిజ్య ప్రకటనల బారి నుండి హాస్యం, నాటకీయతతో పాటు ప్రధాన బ్రాండ్ విలు వలను నిలబెట్టుకోవడం సవాలుగా మారిందన్నా రు. పారదర్శకత, నాణ్యత పట్ల మా నిబద్ధతతో హాస్యం మరియు నాటకీయతను కలపడం ద్వారా, ఫ్రీడమ్ సన్‌ఫ్లవర్ ఆయిల్ ఆరోగ్యాన్ని ప్రోత్సహిం చడంలో మరియు కుటుంబాలు ఆరోగ్యకరమైన వంట నిర్ణయాలు తీసుకునేలా చేయడంలో విశ్వస నీయ భాగస్వామిగా దాని స్థానాన్ని బలోపేతం చేసుకుంటుందని అన్నారు. జెమినీ ఎడిబుల్స్, ఫ్యాట్స్ ఇండియా లిమిటెడ్, సేల్స్, మార్కెటింగ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ పి.చంద్ర శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ..'ఫ్రీడమ్ వద్ద తాము నమ్మకం, స్వచ్ఛతకు అధిక ప్రాధాన్యతనిస్తామన్నారు. తమ 'కోర్టురూమ్' ప్రచారం ద్వారా, ఉత్పత్తి నాణ్యతను గుర్తించడం, సమాచార ఎంపికలు చేయడం యొ క్క ప్రాముఖ్యత గురించి అవగాహన పెంచడం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.

ఆయిల్ ఫామ్ రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించాలి

రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 19 (జనంసాక్షి):
జిల్లాలో పదివేల ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగుకు రైతుల నుండి ఈనెల 30వ తేదీ వరకు ఏఈవోలు ద్వారా దరఖాస్తులు స్వీకరించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని మినీ సమావేశం మందిరం నుండి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు ఎంఈఓలు, మెడికల్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏఈఓ లు క్లస్టర్ కు 200 ఎకరాల లక్ష్యంగా ఆయిల్ ఫామ్ సాగుకు రైతుల నుండి దరఖాస్తుల స్వీకరించాలని అన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో 1590 ఎకరాలు ఆయిల్ ఫామ్ సాగులో ఉందని, ఆయిల్ ఫామ్ పది వేల ఎకరాల్లో సాగు చేస్తే మన జిల్లాకు కంపెనీ వస్తుందని అన్నారు. ఎన్.ఆర్.జి.ఎస్ ద్వారా మొక్కలు నాటడం, మొక్కల పెంపకం కూడా చేపడుతున్నారని అన్నారు. ఈ నెల 21 గురువారం నుండి జిల్లాలోని హాస్టల్స్ పాఠశాలలు, హాస్పిటల్స్ లో ఎలాంటి పిచ్చి మొక్కలు లేకుండా పరిశుభ్రంగా ఉండే విధంగా స్పెషల్ డ్రైవ్ వారం రోజులపాటు నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మొత్తం పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా స్పెషల్ డ్రైవ్ చేపట్టి గ్రాస్ కటింగ్ మిషన్లను కొనుగోలు చేసి ఎలాంటి గడ్డి పిచ్చి మొక్కలు లేకుండా ఈ డ్రైవ్ చేపట్టాలని అన్నారు. ఆ తదుపరి జిల్లా ప్రత్యేక అధికారులు ప్రతి హాస్టల్లో హాస్పెటల్ లో, పాఠశాలలో పరిశుభ్రతల పై తనిఖీలు నిర్వహిస్తారని తెలిపారు. జిల్లాలోని పాఠశాలలో హాస్టల్స్ లో హాస్పిటల్స్ లో ముందస్తు అనుమతి లేకుండా అధికారులు సిబ్బందికి గైర్హాజరు అయితే అలాంటి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ అధికారులను హెచ్చరించారు. తదుపరి ఆరోగ్య శాఖపై సమీక్షిస్తూ ప్రభుత్వ ఆసుపత్రులలో డెలవరీల శాతం తక్కువగా ఉన్నందున దాన్ని అధిగమించేందుకు డాక్టర్లు సిబ్బంది కృషి చేయాలని అన్నారు. గర్భిణీలకు అవసరమైన పరీక్షలు నిర్వహించాలని, అదే విధంగా అవసరమైన మందులను అందజేయాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలో డెలివరీలు, చేసుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని వైద్యాధికారులను ఆదేశించారు.
ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం విక్రయించిన రైతులకు సకాలంలో బిల్లులు చెల్లింపులు జరిగేలా ధాన్యం సేకరణ జరిగిన వెంటనే ఆన్లైన్లో ఓ పి ఎం ఎస్ వివరాలు నమోదు చేసే పక్కాగా పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు ధాన్యం తరలింపును వెంటనే చేపట్టాలని ఏఈవోలు తమ పరిధిలోని కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని సౌకర్యాలు ఉండేలా చూడాలని ఆదేశించారు. పత్తి కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బంది ఏర్పడకుండా చూడాలని అధికారులకు సూచించారు కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అడిషనల్ కలెక్టర్ ప్రతిమా సింగ్,జిల్లా రెవెన్యూ అధికారి సంగీత,జిల్లా ప్రణాళిక అధికారి పి.సౌమ్య,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సబ్ స్టేషన్ల నిర్మాణానికి భూమిని కేటాయించండి

హెచ్ఎండిఏ కమిషనర్‌కు అరికెపూడి వినతి

శేరిలింగంపల్లి, నవంబర్ 19 (జనంసాక్షి) : మయూరి నగర్, నల్లగండ్ల హుడా కాలనీ పరిధిలో మరో ఎకరం స్థలాన్ని విద్యుత్ సబ్ స్టేషన్‌ల నిర్మాణంకోసం కేటాయించాల్సిన అవసరం ఉందని ప్రజాపద్దుల కమిటీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ పేర్కొన్నారు. ఈ మేరకు హైదరాబాద్ మెట్రో డెవలప్మెంట్ అథారిటీ విభాగం కమిషనర్ సరఫరాజ్ అహ్మద్ ను మంగళవారం ఆయన కార్యాలయంలో కలిసి అరికెపూడి గాంధీ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యుత్ సబ్ స్టేషన్ల ఆవశ్యకత శేరిలింగంపల్లికి ఎంతో ఉందని, వాటి నిర్మాణానికై మయూరి నగర్ లో ఎకరం భూమి, నల్లగండ్ల హుడా కాలనీలో మరో ఎకరంచొప్పున స్థలం అవసరమవుతుందన్నారు. ఇదే విషయమై హెచ్ఎండిఏ కమిషనర్ ను అమీర్ పేట్ లో కలిసి స్థలం కేటాయింపు విషయంలో మాట్లాడడం జరిగిందని ఎమ్మెల్యే అరికపూడి వివరించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు మరియు అభివృద్ధి కార్యక్రమాలను గూర్చి కమిషనర్ తో మాట్లాడడం జరిగిందని, ఆయననుండి సానుకూల దృక్పథం లభించిందన్నారు. మయూరి నగర్, నల్లగండ్ల హుడా కాలనీలో ప్రజా సౌకర్యార్థం, కాలనీల సౌకర్యాల కోసం కెటయించిన స్థలంలో సబ్ స్టేషన్ ల నిర్మాణంకోసం ఎకరం చొప్పున స్థలం కెటయించేలా అనుమతి ఇవ్వాలని, సబ్ స్టేషన్ నిర్మాణం కోసం ప్రత్యేక చొరవ తీసుకోవాలని హెచ్ఎండిఏ కమిషనర్ కు వివరించడం జరిగిందన్నారు. ఎటువంటి అంతరాయం లేకుండా శేరిలింగంపల్లి ప్రాంతానికి నిరంతరం విద్యుత్ ను అందించాలంటే ఆ ప్రాంతంలో సబ్ స్టేషన్ల ఆవశ్యకత చాలా ఉందన్నారు. ఏ ప్రాంత అభివృద్ధికైనా విద్యుత్తు కీలకమైన మౌలిక సదుపాయం అని, దీన్ని దృష్టిలో పెట్టుకొని వీలైనంత త్వరగా భూమిని కేటాయించి విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్మాణానికి తోడ్పాటును అందించాలని ఎమ్మెల్యే పునరుద్ఘాటించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం హెచ్ఎండిఏ పరిధిలోని ప్రభుత్వ స్థలంలను, పార్క్ లనుసైతం కబ్జాల నుండి పరిరక్షించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

నార్మ్ లో ఏటిఏఆర్‌ల పరిశోధన సమావేశం

రాజేంద్రనగర్, నవంబర్ 19(జనం సాక్షి) :
అగ్రికల్చరల్ టెక్నాలజీ అప్లికేషన్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్స్ పరిశోధన సలహా కమిటీ సమావేశం నార్మ్ లో మంగళవారం జరిగింది. ఏటిఏఐఆర్ల లలో తదుపరి 2 సంవత్సరాలకు కొత్త పరిశోధ న ప్రతిపాదనలు, ప్రాజెక్ట్ ప్లానింగ్ అమలు గురించి చర్చించడానికి ఈ సమావేశం ఏర్పాటు చేశారు. దాదాపు 24 మంది డైరెక్టర్లు, 11 మంది ఎటిఎఆర్ల ల ప్రిన్సిపల్ సైంటిస్టులు, 2 వైస్ ఛాన్సలర్లు ఇతర ముఖ్యమైన వాటాదారు లు సంప్రదింపులు జరుపుతున్నారు. దేశంలోని 732 కెవికెల డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, రైతులకు పర్యావరణ వ్యవస్థ సేవలు, వాతావరణ స్థితిస్థాపకత కోసం వ్యూహాలు, నూనెగింజలపై క్లస్టర్ ఎఫ్ఎల్‌డిలు, ఎఫ్‌పిఓల ప్రభావ అంచనా మొదలైన అధునాతన కాన్సెప్ట్‌లపై నెట్‌వర్క్ ప్రాజెక్టులపై సమావేశంలో చర్చించారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు పెంచాలి

- హాస్టల్లో ప్రత్యేక క్యాంపులు నిర్వహించాలి
- వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్ జిల్లా బ్యూరో నవంబర్ 19 (జనం సాక్షి):
ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు జరిగేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ వైద్యాధికారులను ఆదేశించారు. మంగళవారం నవాబ్ పేట్ మండల పర్యటనలో భాగంగా ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో చేపడుతున్న పనులు, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థుల సమస్యలపై కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన సేవలందించాలన్నారు. గర్భిణీ స్త్రీలను నిమిత్తం వేరే ఆసుపత్రులకు పంపించకుండా స్థానిక ఆసుపత్రిలోనే ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవా లని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేపడుతున్న మరమ్మత్తులను డిసెంబర్ 25 లోపు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పనులు చేపట్టే క్రమంలో నాణ్యత లోపం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, 10 రోజుల తర్వాత మళ్లీ ఆసుపత్రిని సందర్శిస్తానని తెలిపారు. జిల్లాలో 25 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనులు చేపట్టడం జరుగుతుందని, నవాబ్ పేట్ ఆసుపత్రి ఆదర్శంగా ఉండేలా తీర్చిదిద్దాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ వసతి గృహాలను సందర్శిస్తూ విద్యార్థిని, విద్యార్థులకు ప్రత్యేక క్యాంపులో నిర్వహించి ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.
ప్రజల్లో ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తూ ప్రాథమిక పరీక్షలు చేపట్టాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి వచ్చిన వృద్ధ మహిళ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల్లో ప్రబలుతున్న డెంగ్యూ, మలేరియా, టైఫాడ్, ఫుడ్ పాయిజన్ వంటి కేసులపై కూడా వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో నిర్వహిస్తున్న ఔట్ పేషెంట్, ఏఎంసీ తదితర రిజిస్టర్ లను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. డార్మెంటరీ, పాఠశాల గదులను సందర్శించిన క్రమంలో విద్యార్థినీల చదువు, ఆరోగ్యం, కంటి సమస్యలను గురించి అడిగి కలెక్టర్ తెలుసుకున్నా రు. పడక గదులు సరిపాడు సరిపోవడం లేవని విద్యార్థినీలు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా విద్యార్థినిల సౌకర్యార్థం ఏర్పాట్లను చేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా అంచనాలను సమర్పించాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ ఆకస్మిక పర్యటనలో డిఎంహెచ్ఓ వెంకటరవణ, తహసిల్దార్ జయరాం, ఎంపీడీవో అనురాధ, పిహెచ్ సి వైద్యాధికారి డాక్టర్ రోహిత్ లు ఉన్నారు.

పవన్ మోటార్స్ షోరూంలో మారుతీ సుజుకీ కారు ప్రారంభం

ఇబ్రహీంపట్నం, నవంబర్ 19 (జనంసాక్షి) : మార్కెట్‌లో మారుతి కార్లకు భలే మంచి డిమాండ్ ఉందని ఆదిభట్ల మున్సిపల్ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆదిభట్ల మున్సిపల్ పరిధిలోని బొంగులూర్ పవన్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్ షోరూంలో మారుతి సుజుకి న్యూ డాజ్ లింగ్ డిజైర్ లాంచింగ్ కారును ఇబ్రహీంపట్నం ఏసీపీ కేవీపీ రాజుతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ... నూతన మారుతి సుజుకి కారులో 6 ఎయిర్ బ్యాగ్స్, సేఫ్టీలో ఫైవ్ స్టార్ రేటింగ్, సరికొత్త డిజైన్, మంచి మైలేజ్ తో మార్కెట్ లోకి విడుదల చేశారని అన్నారు. నిజంగా మార్కెట్ లోకి సరికొత్త డిజైన్ల కార్లను తీసుకురావడం శుభసూచకం అన్నారు. సరికొత్త మారుతి సుజుకి కారును ప్రారంభిం చడం సంతోషంగా ఉందన్నారు. వినియోగదా రులు మారుతి సుజుకి కార్లను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం నూతన మారుతి సుజుకి కారును ఆయన నడిపారు. ప్రారంభోత్సవానికి విచ్చేసిన మున్సిపల్ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి, ఏసీపీ కేవీపీ రాజులను మోటార్స్ షోరూం సిబ్బంది శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పల్లె గణేష్ గౌడ్, మేనేజర్ నరేష్, శ్రీనివాస్, రిషీకేశ్ రెడ్డి, పవన్ మోటార్స్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పిల్లల్లో ఊహాశక్తికి సన్‌ఫీస్ట్ డార్క్ ఫాంటసీ స్పేస్‌షిప్

ఖైరతాబాద్, నవంబర్ 19 (జనం సాక్షి) : బెంగళూరు, చెన్నైలలో విజయవంతమైన పర్యట నను పూర్తి చేసిన తర్వాత ఐటిసి సన్‌ఫీస్ట్ డార్క్ ఫాంటసీ యొక్క ఐకానిక్ ఫాంటసీ స్పేస్‌షిప్ తన బ్రాండ్ యొక్క వినూత్న ప్రచారం 'బిగ్ ఫాంటసీస్ : గివ్వింగ్స్ టు యువర్ ఇమాజినేషన్'ను కొనసాగిస్త ప్రయాణం యొక్క తదుపరి దశ కోసం హైదరాబా ద్‌కు చేరుకుంది. నాగార్జున మాంటిస్సోరి ఐఐటి కాన్సెప్ట్ స్కూల్‌లో ఈ కార్యక్రమం జరిగింది. తమ ఊహలకు జీవం పోసిన ఉత్సాహభరితమైన విద్యార్థుల బృందంను ఇది కలుసుకుంది. ఐటిసి లిమిటెడ్, బిస్కెట్స్ అండ్ కేక్స్ క్లస్టర్, ఫుడ్స్ డివిజ న్ హెడ్ అలీ హారిస్ షేర్ ఈ కొత్త కార్యక్రమంను ప్రారంభించడంపై వ్యాఖ్యానిస్తూ సన్‌ఫీస్ట్ డార్క్ ఫాంటసీ వద్ద, పిల్లల జీవితాన్ని సాధారణత నుంచి అసాధారణంగా మార్చేందుకు ఫాంటసీ ఊహ శక్తి కీలకమని తాము నమ్ముతున్నామని అన్నారు. 'బిగ్ ఫాంటసీస్'తో, భారత దేశంలో చక్రాలపై ము నుపెన్నడూ చూడని సాంకేతికతను తీసుకురావ డానికి గర్వపడుతున్నామని అన్నారు. పిల్లలు తమ భావాలను వ్యక్తీకరించడానికి వారి కల్పన లను సజీవంగా చూడడానికి ఒక ప్రత్యేకమైన వేదికను ఇది అందిస్తుందని అన్నారు. రాబోయే నెల రోజులలో నగరంలోని చాలా మంది పిల్లలకు ఈ అనుభవాన్ని అందించాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. ఫాంటసీ స్పేస్‌షిప్-అధునాతన ఇంటరా క్టివ్ స్క్రీన్‌లతో ప్రత్యేకంగా రూపొందించబడిన బస్సు, అత్యాధునిక సాంకేతికత కలయికతో ఇది ఉంటుందన్నారు. ఇది పిల్లల చేతితో గీసిన డిజైన్ లను శక్తివంతమైన డిజిటల్ క్రియేషన్‌లుగా మారు స్తుందని చెప్పారు.

క్రీడా పోటీలలో చిలుకూరు గురుకులాల విద్యార్థుల ప్రతిభ

మొయినాబాద్, నవంబర్ 19 (జనంసాక్షి) :
మండల పరిధిలో చిలుకూరు గ్రామం తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల శివారెడ్డి పేట్ వికారాబాద్ జిల్లా టెన్త్ జోనల్ స్థాయి స్పోర్ట్స్ ను నిర్వహించడం జరిగింది. క్రీడల్లో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల చిలుకూరు విద్యార్థులు అండర్ 14 విభాగంలో క్యారమ్స్ మొదటి స్థానం అండర్ 17 విభాగంలో ద్వితీయ స్థానం చెస్ ప్రథమ స్థానం టెన్నికాయిట్ ప్రథమ స్థానం అండర్ 19 విభాగంలో టెన్నికాయిట్ ప్రథమ స్థానం ఫుట్ బాల్ ద్వితీయ స్థానం వంద మీటర్ల పరుగు పందెం ప్రథమ స్థానం 400 మీటర్ల పరుగు పందెంలో మొదటి స్థానం హై జంప్ లో ద్వితీయ స్థానం 200 మీటర్స్ లో ద్వితీయ స్థానం సాధించి 1500 మీటర్స్ లో ద్వితీయ స్థానం 4×100 మీటర్స్ రిలేలో ద్వితీయ స్థానంలో డిస్కస్ త్రో ద్వితీయ స్థానం సాధించి పాఠశాలకు చిలుకూరు గురుకుల పాఠశాలకు మంచి పేరు తీసుకురావడం జరిగింది.
ఈ విద్యార్థులకు గెలుపొందారు పట్ల విద్యార్థులకు అభినందన సభ ఏర్పాటు చేయడం. ఈ కార్యక్రమంలో పాఠశాల కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ శౌరి రాజు, పేరెంట్స్ కమిటీ అధ్యక్షులు బేగరి రాజు వారు మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు అన్ని రంగాలలో రాణించినప్పుడే విజ్ఞానవంతులు గా ఎదుగుతారని అన్నారు క్రీడలు శరీర దృఢత్వ ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు క్రీడల్లో, చదువులో రాణించి ఉన్నత స్థాయి శిఖరాలకు, అధిరోహించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ దామోదర్ గౌడ్, పిడి ఆది బాబు, పిఈటి గురవయ్య,క్రికెట్ కోచ్ విష్ణు కాంత్,జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ పండారి,సునీత లక్ష్మణరావు, రమేష్ తదితరు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయరాలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

లగచర్ల కేసులు నిందితుడు సురేష్ అరెస్ట్

- కొడంగల్ కోర్టులో హాజరు పరిచిన పోలీసులు
- 14 రోజులు రిమాండ్ విధించిన న్యాయమూర్తి

వికారాబాద్ జిల్లా బ్యూరో నవంబర్ 19 (జనం సాక్షి): దుద్యాల మండలంలగచర్ల గ్రామంలో అధికారులపై దాడి కేసులో కీలక నిందితుడు బోగమోని సురేశ్ ఎట్టకేలకు పోలీసుల ఎదుట లొంగి పోయినట్లు తెలుస్తోంది. మంగళవారం ఈ కేసులో నిందితుడు సురేశ్‌ను కొడంగల్ కోర్టులో పోలీసులు హాజరుపర్చారు. నిందితుడికి న్యాయమూర్తి 14 రోజులు రిమాండ్ విధించారు. కాగా, కలెక్టర్‌పై దాడి కేసులో సురేశ్‌ను ఏ2గా పోలీసులు ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. ఈ ఘటన జరిగిన నాటి నుంచి నిందితుడు సురేష్ పరారీ ఉండి మంగళవారం ఉదయం పోలీసుల ఎదుట ప్రత్యక్ష మైనట్లు తెలుస్తుంది. జిల్లా రెవెన్యూ యంత్రాంగం ప్రజాభిప్రాయ సేకరణ వేదిక వద్ద నుంచి ఊరిలోకి తీసుకెళ్లడంలో నిందితుడు సురేశ్ కీలకంగా వ్యవహరించాడు. అక్కడికి వెళ్లిన వెంటనే ఆందోళనకారులు నినాదాలు చేస్తూ ముందుకు దూసుకురావడంతో గందరగోళం నెలకొంది. ఆ సమయంలో నిందితుడు సురేశ్ సైతం నినాదాలు చేసినట్లు వీడియోల్లో కనిపించడంతో ఆయనే పక్కా పథకంతో అధికారుల్ని అక్కడికి రప్పించి ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు. అప్పటికే వారిని రెచ్చగొట్టి దాడికి సిద్ధం చేసి ఉంటాడని.. జిల్లా కలెక్టర్ వాహనం దిగిన క్షణాల వ్యవధిలోనే ఆందోళనకారులు ఆయనపైకి దూసుకురావడంతోపాటు కాడ ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డిని వెంటాడి కొట్టేందుకు అదే కారణమై ఉంటుందని పోలీసులు అనుమానిస్తున్నారు. దీంతో నిందితుడు సురేశ్‌ను పోలీస్ కస్టడీకి తీసుకొని విచారించే అవకాశముంది.

సమగ్ర ఇంటింటి సర్వేలో జాగ్రత్త లోటుపాట్లు లేకుండా చూసుకోవాలి

శామీర్ పేట్ (జనంసాక్షి) :
తుంకుంట మున్సిపల్ కమీషనర్ వెంకట గోపాల్ ఆధ్వర్యంలో సూపర్ వైజర్లు, ఎన్యూమ రేటర్లకు సమగ్ర ఇంటింటి సర్వే పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఇంటింటి సర్వేలో ఎన్యుమరేటర్లు ఎదుర్కొంటున్న సమస్య లపై నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో శామీర్ పేట్ ఎంపీడీఓ మమత భాయి, మూడు చింతల పల్లి ఎంపీడీఓ వత్సలాదేవి, ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు పుస్తక పఠనంపై మక్కువ పెంచుకోవాలి

- జ్ఞానానికి మరో నిదర్శనం పుస్తకం
- తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డాక్టర్ రియాజ్

ముషీరాబాద్, నవంబర్ 19 (జనంసాక్షి) : విద్యార్థులు పుస్తక పఠనంపై మక్కువ పెంచుకోవాలి. జ్ఞానానికి మరో నిదర్శనం పుస్తకం అని తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డాక్టర్ రియాజ్ బాలల దినోత్సవం పురస్కరించుకొని సోమవారం బాగ్లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం వద్ద నవతెలంగాణ పబ్లిషింగ్ హౌస్ జనరల్ మేనేజర్ వాసు ఆధ్వర్యంలో పిల్లల పుస్తక ప్రదర్శనను చైర్మన్ రియాజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గ్రంథాలయం ఒక దేవాలయం వంటిదని ప్రతి ఒక్క పుస్తకం అపారమైన జ్ఞానానికి నిదర్శనంగా ఉంటుంద న్నారు. విద్యార్థులు విద్యార్థి దశ నుంచి పుస్తక పటనాన్ని అలవాటు చేసుకోవాలని పుస్తకం మంచి స్నేహితుని వలె అండగా ఉంటుంద న్నారు. నేటి ఆధునిక సమాజంలో చిన్నారులు విపరీతంగా సెల్ఫోన్ వాడకానికి అలవాటు పడి చెడు సావాసాల బారిన పడుతున్నారన్నారు. కనీసం పుస్తకం దాని విలువలు కనుమరుగయ్య

జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం
20 నవంబర్ 2024
తెలంగాణ

ప్రభుత్వ ఆస్పత్రి నిర్మాణానికి స్థల పరిశీలన..

ప్రభుత్వ స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే, రెవెన్యూ అధికారులు

దేవరకొండ నవంబర్ 19 (జనంసాక్షి)
దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి 100 పడకల ఆసుపత్రి నుంచి 200 పడకల ఆసుపత్రిగా చేయబోతున్న సందర్భంగా సోమవారం స్థానిక శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ రెవెన్యూ అధికారులతో కలిసి పట్టణంలోని ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. అన్ని సదుపాయాలతో ప్రభుత్వ ఆసుపత్రి ఏర్పాటు చేయడానికి అనువైన స్థలాన్ని గుర్తించడానికి పర్యటించారు. వారితో పాటు మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,, మాజీ ఎంపీపీలు గోవింద్ యాదవ్,బిక్కు నాయక్, మాజి జడ్పీటీసీ హరి నాయక్,మండల రాజస్వ అధికారి రమణా రెడ్డి, తహసీల్దార్ సంతోష్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి

దళారులను ఆశ్రయించి నష్టపోవద్దు

మిల్లర్లు దిగుమతులలో జాప్యం లేకుండా చూడాలి

ధాన్యలక్ష్మి ఫర్ బాయిల్డ్ రైస్ మిల్లు ను ఆకస్మిక తనిఖీ

రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి

భువనగిరి కలెక్టరేట్ ,నవంబర్ 19 (జనంసాక్షి)
ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు.మంగళవారం భువనగిరి మండలంలోని బొల్లెపల్లి గ్రామంలో ఐకెపి, పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలు, వలిగొండ మండలం లోని సంగెం గ్రామంలో ఐకెపి, పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలలు, సంగెం లోని ధాన్యలక్ష్మి పార్ బాయిల్డ్ రైస్ మిల్ ను పరిశిలించిచారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న రైతులకు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.రైతులు తెచ్చిన ధాన్యాన్ని పరిశీలించారు. ఎట్టి పరిస్థితుల్లో కూడా ఏ ఒక్క రైతు కూడా నష్టపోవడానికి వీలు లేదని, దళారులను ఆశ్రయించి తక్కువ ధరకు ధాన్యం కొనుగోలు చేయవద్దని , ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలు సద్వినియోగం చేసుకొని మద్దతు ధర పొందాలన్నారు.కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించాలన్నారు. రైతుల వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేసి రైతులకు సకాలంలో చెల్లింపులు అందేలా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన దాన్యం తేమ శాతాన్ని పరిశీలించారు. కో నుగోలు కేంద్రాల వద్ద రైతులు తెచ్చిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేస్తున్నారా లేదా అని సంబంధిత రిజిస్టర్లను పరిశీలించారు.అనంతరం వలిగొండ మండలంలోని సంగెం గ్రామంలో ఉన్న ధాన్యలక్ష్మి పార్ బాయిల్డ్ రైస్ మిల్లును అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించారు. వచ్చిన ధాన్యాన్ని ఎప్పటికపుడు అన్లోడ్ చేసుకోవాలని ,ధాన్యం సేకరణలో రైతులకు ఇబ్బంది కలగకుండా మిల్లర్లు అప్పటికప్పుడే కొనుగోలు చేయాలన్నారు.మిల్లర్లు దిగుమతు లలో జాప్యం లేకుండా చూడాలని రైస్ మిలర్లకు ఆదేశించారు. ఏమైనా సమస్యలు వస్తే వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలన్నారు.

క్రీడా ప్రాంగణం ఏర్పాటుచేసిన ఎమ్మెల్యే జారే..

దమ్మపేట నవంబర్ 19 (జనంసాక్షి):
దమ్మపేట మండలం అంకంపాలెం ఆశ్రమ పాఠశాల విద్యార్థినులకు గత 10 సంవత్సరముల నుండి సరైన ఆటస్థలం లేక క్యాంపస్ లోపల వున్న కొద్దిపాటి స్థలంలోనే ఇబ్బంది పడుతూ అరకొర స్థలంలోనే ఆటలు ఆడుతూ జిల్లా,రాష్ట్ర,జాతీయ స్థాయి ఆటల పోటీలలో పాల్గొంటూ మంచి ప్రతిభ కనపరుస్తూ,అంకంపాలెం విద్యార్థినీలు పథకాలు సాధిస్తున్నారు. ఇటీవల కాలంలో అశ్వారావుపేట శాసన సభ్యులు జారే ఆదినారాయణ అంకంపాలెం ఆశ్రమ పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అవసరమైన వసతులు కల్పించడం జరిగింది.ఈ క్రమంలోనే క్రీడా ప్రాంగణం లేక విద్యార్థులు ఆటలు ఆడటం కష్టంగా ఉందని ఆశ్రమ పాఠశాల సిబ్బంది ఎమ్మెల్యేకు తెలపగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే విద్యార్థుల అవసరానికి కావాల్సిన స్థల సేకరణ విషయంలో ఒక అడుగు ముందుకేసి పాఠశాల పక్కన ఉన్న కాళీ స్థలాన్ని యజమానితో మాట్లాడి పాఠశాల సిబ్బందికి అప్పగించడం జరిగింది.ఈరోజు శాసన సభ్యులు జారే ఆదినారాయణ ఆదేశానుసారం గ్రౌండ్ పనులను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారద,ఫీజికల్ డైరెక్టర్ వెంకన్న,స్థానిక కాంగ్రెస్ నాయకులు వాడే వెంకట్రావు, పెనుబల్లి రమేష్ బాబు,కాక ప్రసాద్,యువ నాయకులు కాక రమేష్, కూరం నాగేష్,కొండ్రు సాయి, నందిగాం గౌతం,కూరం సతీష్, జయంత్, వెంకటేష్,అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

కళారూపాలే ప్రజలను ఆకట్టుకుంటాయి

ప్రజా పాలనలో ప్రభుత్వ పథకాలు విస్తృతంగా ప్రచారం

ప్రజా విజయోత్సవాలు 2024 లో నవంబర్ 19 నుండి డిసెంబర్ 7 వరకు ప్రజాపాలన కళాయాత్ర

కలెక్టర్ హనుమంతరావు

భువనగిరి కలెక్టరేట్ ,నవంబర్ 19 (జనంసాక్షి):
ప్రజా పాలన ప్రభుత్వ పథకాలను, ప్రజలకు విస్తృతంగా ప్రచారం చేయడానికి, కళారూపాలు ప్రజలను ఆకట్టుకుంటాయని కలెక్టర్ హనుమంతరావు తెలిపారు.మంగళవారం రోజు కలెక్టరేట్ ప్రాంగణంలో ప్రజా పాలన కళా యాత్ర ప్రచార వాహనాన్ని జెండా ఊపి కలెక్టర్ ప్రారంభించారు. ప్రజా పాలన కళాయాత్ర సమాచార, జిల్లా పౌర సంబంధాల అధికారి ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక కళాకారులతో వాహనాన్ని ప్రత్యేకంగా ఫ్లెక్సీ బ్యానర్ల తో సిద్ధం చేయడం జరిగిందన్నారు. ప్రజా విజయోత్సవాలు నవంబర్ 19 నుంచి డిసెంబర్ 7 వరకు కొనసాగనుంది అని వివరించారు.జిల్లాలోని మున్సిపాలిటీలు, మండ లాల్లోని ఆయా గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వ అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలలో భాగంగా మహాలక్ష్మి, ఇందిరా మహిళాశక్తి, గృహ జ్యోతి, రైతు రుణమాఫీ (భరోసా), ఇందిరమ్మ ఇండ్ల , యువతకు ఉద్యోగ అవకాశాలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,స్కిల్ యూనివర్సిటీ , రెసిడెన్షియల్ స్కూల్స్, స్వయం సహాయక సంఘాల పై ప్రచారం చేయనున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో రెండు టీం లుగా ఏర్పడి మున్సిపాలిటీలోని ఆయా వార్డుల్లో, ప్రతి మండలం, గ్రామాల్లో తెలంగాణ సాంస్కృతిక కళాకారులచే(తెలంగాణ సాంస్కృతిక సారథి)ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా పౌర సంబంధాల అధికారి యు. అరుంధతి , అడ్మినిస్ట్రేషన్ అధికారి జగన్మోహన్ ప్రసాద్, కార్యాలయం సిబ్బంది,తెలంగాణ సాంస్కృతిక కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పాలనలో సంక్షేమ పథకాల పేదల జీవితాల్లో వెలుగులు

కౌన్సిలర్ పడిగల రేణుక ప్రదీప్

భువనగిరి కలెక్టరేట్, నవంబర్ 19 (జనం సాక్షి):
ప్రజా పాలనలో సంక్షేమ పథకాల అమలుతో, పేదలజీవితాల్లో వెలుగులు నింపు తున్నాయని, కౌన్సిలర్ కౌన్సిలర్ రేణుక ప్రదీప్ తెలిపారు. సామాజిక, ఆర్థిక,విద్య, ఉపాధి,రాజకీయ, కుల సర్వే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని కౌన్సిలర్ పరిశీలించారు. పట్టణంలోని 23 వ వార్డులో రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక,విద్య, ఉపాధి,రాజకీయ మరియు కుల సర్వే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ఎన్యుమరేటర్ ఆఫీసర్లు నిర్వహిస్తున్న సర్వేను ఇంటింటా తిరుగుతూ పరిశీలించిన కౌన్సిలర్ తో పాటు మున్సిపల్ కమిషనర్ రామాంజులు రెడ్డి పాల్గొన్నారు. సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ఏర్పడి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారం చేపట్టి తొమ్మిది నెలలలో నే అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ఎన్నికల సందర్భంగా ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను ఉచిత బస్సు సౌకర్యం 500 రూ లకే ఉచిత గ్యాస్ సిలిండర్ ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఆరోగ్య శ్రీ పథకాన్ని 10 లక్షలు పెంచి పేద ప్రజలకు ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స అందిస్తూ గత ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చిన్న భిన్నం చేసినప్పటికీ రేవంత్ రెడ్డి పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూ మరోపక్క పార్లమెంట్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా సమగ్ర కుటుంబ కుల గణన నిర్వహిస్తున్న మాటను దేశంలోనే మొట్టమొదటి గా తెలంగాణ రాష్ట్రంలో ఇంటింటా కుటుంబ సర్వేను నిర్వహించడం అందరిలో హర్షం వ్యక్తం అవుతుందన్నారు. ఈ కుటుంబ సర్వే నిర్వహించడం వల్ల ప్రజల యొక్క కుటుంబం యొక్క ఆర్థిక సామాజిక అనేక అంశాలు ప్రభుత్వం తెలుసుకోవడం కోసం ప్రభుత్వం నుండి ఎలాంటి పథకాలు లబ్ధి పొందుతున్నారో ఇంకా లబ్ధి పొందని వారు ఎంతమంది ఉన్నారు అనేక విధాలుగా ఈ సర్వే ఉపయోగకరంగా ఉంటదని ముఖ్యంగా పేద ప్రజలు ఆర్థికంగా, విద్యాపరంగా, రాజకీయ పరంగా ఎదుగుదలకు ఎంతో ఉపయోగపడు తుందని అన్నారు . ఎలాంటి భయభ్రాంతులకు గురి కాకుండా ప్రతిపక్ష పార్టీల చేస్తున్న అసత్య ప్రచారాలను నమ్మకుండా ఈ సర్వేలో సంపన్న వర్గాల ప్రజలు పాల్గొని సర్వే చేయించు కోవాలని అన్నారు వివిధ గ్రామాలలో ఉద్యోగరీత్యా ఉన్న వాళ్లు కూడా మీ సొంత గ్రామాలకు విచ్చేసి ఇట్టి సర్వే కార్యక్రమం చేయించుకోవాలని ప్రజలను కోరడం జరిగింది 23 వ వార్డులో ఇద్దరు ఎన్యుమరేషన్ ఆఫీసర్లను ప్రభుత్వం నియమించడం జరిగింది ఇప్పటికీ వరకు 78 శాతం సర్వేను పూర్తి చేయడం జరిగింది అన్నారు. ఈ సర్వేకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియ జేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎన్యు మరేటర్స్ పుష్పలత ,మంజుల సూపర్వైజర్ మరియు మున్సిపల్ మేనేజర్ ప్రశాంతి వార్డు కాంగ్రెస్ నాయకులు బండారు రవివర్ధన్ ,గోపే బాబు, మాటూరి ఆంజనేయులు ,బర్రె వెంకటయ్య, కోళ్ల లక్ష్మీనారాయణ ,కృష్ణవేణి, లక్ష్మీ, పద్మ ,అంజలి ,సుధా, భవాని, నవనీత ,మంజుల తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య చికిత్సలు అందించండి

డాక్టర్లు అందుబాటులో ఉండాలి

సమయపాలన పాటించని డాక్టర్లకు సిబ్బందికి చర్యలు తప్పవు

అపరిశుభ్రంగా ఉన్న బెడ్ షీట్ పిల్లో కవర్ల పై ఆగ్రహం

శానిటేషన్ ఏజెన్సీకి మేమో జారీ

జిల్లా కేంద్ర ఆసుపత్రి ఆకస్మికంగా తనిఖీ

కలెక్టర్ హనుమంతరావు

భువనగిరి కలెక్టరేట్, నవంబర్ 19 (జనంసాక్షి):
వివిధ సమస్యలతో ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు, మెరుగైన వైద్య చికిత్స అందించే విధంగా డాక్టర్లు , సిబ్బంది అందుబాటులో ఉండాలని కలెక్టర్ హనుమంతరావు ఆదేశించారు. మంగళవారం పట్టణంలోని జిల్లా కేంద్ర ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆసుపత్రిలోని అన్ని వార్డులను సునిశితంగా పరిశీలించి అక్కడ ఉన్న పరిస్థితులను, రోగులకు అందిస్తున్న వైద్య సేవలను క్షుణంగా పరిశీలించారు. వైద్య సదుపాయాలు గురించి వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఎన్ని సాధారణ ప్రసవాలు జరుగుతున్నాయని, ఎంత మంది పేషంట్లు వస్తారని పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అటెండెన్స్ రిజిస్టర్ ను పరిశీలించారు, వైద్య సిబ్బంది ఎంత మంది విధులు నిర్వహిస్తున్నారని ఆరా తీశారు. సమయ పాలన పాటించని డాక్టర్లు,సిబ్బంది పై చర్యలు తప్పవని హెచ్చరించారు. అవుట్, ఇన్ పేషెంట్ రిజిస్టర్ ను పరిశీలించడం జరిగింది.ఎమర్జెన్సీ వార్డును కలియ తిరిగారు. అక్కడ అందుతున్న వైద్య సేవల గురించి పేషంట్లను అడిగి తెలుసుకున్నారు. మందుల కొరత లేకుండా చూడాలని, మందుల కొరత ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఆసుపత్రిలో పనిచేస్తున్న .ఆసుపత్రికి వచ్చిన రోగుల శాంపిల్స్ ను ప్రైవేట్ ల్యాబ్ కు పంపిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న రోగులకు బెడ్ షీట్లు, పిల్లో కవర్ లు పరిశుభ్రంగా లేనందున కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసుపత్రి ఆవరణలో పరిసరాల ప్రాంతాలు పరిశుభ్రంగా లేనందున శానిటేషన్ సూపర్వైజర్ పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ శానిటేషన్ ఏజెన్సీకి మెమో జారీ చేశారు.తీరు మారకపోతే తొలగించడం జరుగుతుందని సంబంధిత అధికారులకు ఆదేశించారు. పేషంట్ల తో వచ్చే వారికి మౌలిక వసతులు లేవన్ని ప్రశ్నిస్తూ వారికి వెంటనే మౌలిక సదుపాయాలను కల్పించాలని, డి సి హెచ్ ఎస్ ను ఆదేశించారు.వీల్ చైర్స్ లేక ఇబ్బంది పడుతున్నం అని పేషంట్స్ తెలిపినందున వెంటనే ఎండీ టిజిఎంఐడిసి (టి జి ఎం ఐ డి సి) కి ఫోన్ ద్వారా మాట్లాడి వెంటనే జిల్లా ఆసుపత్రి కి వీల్ చైర్స్ పంపాలని కోరారు.ఈ కార్యక్రమం లో జిల్లా వైద్యశాఖ అధికారి మనోహర్, ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ రాజరామ్ , మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ రమేష్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

రాజస్థాన్ ఉప ముఖ్యమంత్రి తో పార్లమెంటరీ పట్టణ అభివృద్ధి స్టాండింగ్ కమిటీ

భువనగిరి కలెక్టరేట్ ,నవంబర్ 19 (జనంసాక్షి):
రాజస్థాన్ ఉప ముఖ్యమంత్రి యువరాణి ఏలియాస్ కుమారిదియా జి ఆహ్వానం మేరకు జైపూర్‌లోని సిటీ ప్యాలెస్‌ని చైర్మన్ కమిటీ సభ్యులతో పాటు సందర్శించిన భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సమావేశ మయ్యారు. పట్టణాభివృద్ధి, ప్రజా రవాణా,హెరిటేజ్ టూరిజం మరియు మెరుగుపరచడానికి ఎదుర్కొంటున్న సవాళ్ల గురించి సుదీర్ఘంగా చర్చించారు.

ఆయిల్ పామ్ సాగు చేసి అధిక ఆదాయం పొందాలి

రైతులు నిపుణుల సూచనలు పాటించాలి

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
ఆయిల్ పామ్ సాగు చేసే రైతులు నిపుణులు అందించే సూచనలు సలహాలు పాటిస్తూ అధిక దిగుబడులు సాధించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ అన్నారు.మంగళవారం చివ్వెంల మండలం దురాజ్ పల్లి శివారులోని బ్రాహ్మణ సదన్ లో పతంజలి ఆయిల్ పామ్ కంపెనీ, ఉద్యాన శాఖ వారు ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు నిర్వహించిన అవగాహనా సదస్సులో పాల్గొని మాట్లాడారు. ప్రస్తుతం ఆయిల్ పామ్ కు మార్కెట్ లో మంచి డిమాండ్ ఉందని, ఈ ప్రాంత రైతులు నీటి వసతి ఉంటే వరికి ప్రత్యామ్నాయం గా ఆయిల్ పామ్ తోటలు సాగుచేయాలని కోరారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే రాయితీలను సద్వినియోగం చేసుకొని ఆయిల్ పామ్ సాగు చేసినట్లయితే మంచి దిగుబడులు సాధించి, ఆర్థికంగా అభివృద్ధి సాధించవచ్చని అన్నారు.గతంలో కంటే ఈ సంవత్సరం ఆయిల్ పామ్ గెలల ధర బాగా పెరిగాయని, ఇప్పుడు ఈ పంట సాగుచేసే విధంగా రైతులను చైతన్యవంతులను చేయాల్సిన బాధ్యత వ్యవసాయ అనుబంధం శాఖల పైనే ఉందన్నారు.సదస్సు వద్ద ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశిలీంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా ఉద్యాన అధికారి తీగల నాగయ్య, ఆగ్రోనామిస్ట్ సుబ్బారావు ,పతంజలి డిజిఎం బి.యాదగిరి, ఉద్యాన అధికారులు మహేష్, కట్ట స్వాతి, ప్రమిత, ప్రదీప్తి, పతంజలి మేనేజర్ జె.హరీష్, జూనియర్ మేనేజర్ శశి కుమార్, ఫిల్డ్ ఆఫీసర్లు వెంకట్, సాయి, అశోక్, రవి కుమార్, సిబ్బంది రంగు ముత్యంరాజు, సుధాకర్ రెడ్డి, భద్రాచలం, లక్ష్మినారాయణ, పలువురు రైతులు,తదితరులు పాల్గొన్నారు.

వినియోగదారుల మన్ననలు పొందాలి

● సూర్యాపేట డీఎస్పీ రవి

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వశక్తితో రాణించాలనుకోవడం అభినందనీయమని సూర్యాపేట డీఎస్పీ రవి అన్నారు. మంగళవారం పట్టణంలోని పాత మున్సిపల్ కార్యాలయ షాపింగ్ కాంప్లెక్స్ లో నూతనంగా ఏర్పాటు చేసిన డివైన్ ఇంటిరీయల్ ఎక్స్ టీరియర్ సొల్యుషన్స్ ను ప్రారంభించి మాట్లాడారు. నమ్మకంతో వ్యాపారం నిర్వహించి నాణ్యమైన పనితో వినియోగదారుల మన్ననలు పొంది వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు. నిర్వాహకులు మహ్మద్ ఇమ్రాన్, లక్ష్మికాంత్, తరుణ్ మాట్లాడుతూ నూతన ఇండ్లకు రంగులతో పని లేకుండా తక్కువ ఖర్చుతో తమ ఇంటీరియర్స్ ద్వారా హై క్లాస్ లుక్ ఇస్తామన్నారు. సీలింగ్, టివి యూనిట్లను ఏర్పాటు చేస్తామన్నారు.తుప్పు పట్టకుండా తక్కువ ధరలో వచ్చే డివైన్ ఇంటీరియర్ ఎక్స్ టీరియర్ సోల్యూషన్స్ సేవలను పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో అఖిల్, రాహుల్, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

మద్దతు ధరపై పత్తి పంటను కొనుగోలు చేయాలి..

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్..

ఖమ్మం రూరల్, నవంబర్ 18 (జనంసాక్షి):
జిన్నింగ్ మిల్లులకు వచ్చేపత్తి పంటను మద్దతు ధరపై కొనుగోలు చేయాలని, తేమ శాతం ఆధారంగా రైతులకు చెల్లింపులు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులకు సూచించారు. సోమవారం జిల్లా కలెక్టర్, ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్లు జిన్నింగ్ మిల్లును అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, శిక్షణ సహాయ కలెక్టర్ మృణాల్,పి. శ్రీజ, శిక్షణ సహాయ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠలతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పత్తి పంట ఎన్ని ఎకరాలలో పండించారు, ఎప్పుడు తీసుకొని వచ్చారు, తేమ శాతం ఎంత ఉంది, మొదలగు వివరాలను రైతులను అడిగి తెలుసుకున్నారు.పత్తి పంట 8 శాతం తేమ ఉంటే క్వింటాల్ 7521 రూపాయల మద్దతు ధర వస్తుందని, 8 నుంచి 12 శాతం వరకు పెరిగే ఒక్కో శాతానికి 75 రూపాయల చొప్పున క్వింటాల్ కు మద్దతు ధర తగ్గించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. జిన్నింగ్ మిల్లుకు వచ్చిన తర్వాత తేమ శాతం రాని పక్షంలో రైతులు రవాణా ఖర్చులు నష్టపోతున్నారని, గ్రామాల వద్ద, రైతుల పొలాల వద్దే తేమ శాతం పరిరక్షించేందుకు గల అవకాశాలను పరిశీలించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

ధాన్యం అమ్మిన 48 గంటల్లోనే రైతు

కౌలు రైతుల వద్ద నుంచి కూడా పంట కొనుగోలుకు నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.అనంతపురం జిల్లా కలెక్టర్ జిన్నింగ్ మిల్లులో పత్తి ప్రాసెసింగ్, ప్యాకింగ్ తీరును పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. తనిఖీ సమయంలో జిన్నింగ్ మిల్ వద్ద మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బి. హరినాథ్ బాబు, సెక్రటరీ సి వీరాంజనేయులు తలంపాడు ఏఈఓ వి హిమబిందు ఖమ్మం రూరల్ ఏవో ఉమా నగేష్, అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

లాభాలతో ముగిసిన స్టాక్ మార్కెట్

● 239 పాయింట్లు లాభపడిన సెన్సెక్స్

న్యూఢిల్లీ, నవంబర్19 (జనంసాక్షి) : దేశీయ స్టాక్ మార్కెట్‌లో వరుస నష్టాలకు బ్రేక్ పడింది. గత కొద్ది రోజులుగా సూచీలు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నాయి. లక్షల కోట్ల పెట్టుబడిదారుల సంపద ఆవిరైపోయింది. మొత్తానికి వారం రోజుల తర్వాత మంగళవారం మన మార్కెట్‌కు మంచి రోజులొచ్చాయి. ఉదయం లాభాలతో ప్రారంభమైన సూచీలు.. చివరిదాకా లాభాల్లోనే ట్రేడ్ అయ్యాయి. కొద్ది నిమిషాల్లోనే ఇన్వెస్టర్లు రూ.6.50 లక్షల కోట్లకు పైగా రికవరీ చేశారు. ఇక ముగింపులో సెన్సెక్స్ 239 పాయింట్లు లాభపడి 77, 578 దగ్గర ముగియగా.. నిఫ్టీ 64 పాయింట్లు లాభపడి 23, 518 దగ్గర ముగిసింది. ఇక రూపాయి మారకం విలువ డాలర్‌తో పోలిస్తే రూ. 84.41 దగ్గర ముగిసింది. నిఫ్టీలో ఎం అండ్ ఎం, ట్రెంట్, టెక్ మహీంద్రా, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐషర్ మోటార్స్ భారీ లాభాల్లో కొనసాగగా.. ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, రిలయన్స్ ఇండస్ట్రీస్, టాటా కన్స్యూమర్, హిందాల్కో నష్టపోయాయి. సెక్టార్లలో మీడియా, ఆటో, రియల్టీ, ఐటీ, ఫార్మా 0.5-2.5 శాతం, మెటల్, ఆయిల్ అండ్ గ్యాస్, పీఎస్‌యూ బ్యాంక్ 0.5 శాతం చొప్పున క్షీణించాయి. బిఎస్ఇ మిడ్‌క్యాప్ మరియు స్మాల్‌క్యాప్ సూచీలు దాదాపు 1 శాతం పెరిగాయి. అమెరికా ఎన్నికలకు ముందు అనిశ్చితి కారణంగా మన మార్కెట్ తీవ్ర నష్టాలను ఎదుర్కొంది. ఎన్నికల ఫలితాల తర్వాత డొనాల్డ్ ట్రంప్ ఘన విజయం సాధించారు. దీంతో మార్కెట్లు బాగా పుంజుకుంటాయని నిపుణులు భావించారు. కానీ అంతా రివర్స్ అయింది. నవంబర్ 6న అమెరికా ఎన్నికల ఫలితాల రోజునే లాభాలు అర్జించింది. మిగతా రోజులన్నీ నష్టాలను చవిచూసింది. మొత్తానికి ఇన్ని రోజుల తర్వాత మన మార్కెట్‌లో కొత్త కళ సంతరించుకుంది.బుధవారం మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. దీంతో స్టాక్ మార్కెట్‌కు నవంబర్ 20న సెలవు ప్రకటించారు. తిరిగి గురువారం స్టాక్ మార్కెట్ ఓపెన్ అవుతోంది. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల సమయంలో కూడా స్టాక్ మార్కెట్‌కు సెలవు ప్రకటించారు. ఎన్నికల నేపథ్యంలో అన్ని సంస్థలు సెలవులు ప్రకటించాయి. ఓటింగ్ పెంచేందుకు ఎన్నికల సంఘం తీవ్ర కసరత్తు చేస్తోంది.

రామ్ రాజ్ ప్రచారకర్తగా అభిషేక్ బచ్చన్..!

న్యూఢిల్లీ, నవం బర్ 19 (జనంసాక్షి) : రామ్‌రాజ్ కాటన్ ప్రచారకర్తగా బాలీవుడ్ నటుడు అభిషేక్ బచ్చన్ ఎంపికయ్యారు. తమ బ్రాండ్ అంబాసిడార్‌గా అభిషేక్ బచ్చన్ నియామకం పట్ల రామ్‌రాజ్ కాటన్ యాజమాన్యం ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేసింది. కంపెనీ విస్తరణ, దుస్తుల విభాగంలో తమ ఉనికి బలోపేతానికి ఆయన నియామకం ఉపకరిస్తుందని పేర్కొంది.

'మా కుటుంబంలోకి అభిషేక్ బచ్చన్‌ను స్వాగతించడం ఆనందదాయకం. దేశవ్యాప్తంగా ప్రజలందరితో ఆయనకు గల అనుబంధాన్ని దృష్టిలో పెట్టుకుని అభిషేక్ బచ్చన్‌ను ప్రచారకర్తగా ఎంపిక చేశాం. ఈ నియామకంతో మా వ్యాపారం మరింత మందికి చేరువ కావాలని కోరుకుంటున్నాం' అని రామ్‌రాజ్ కాటన్ ఫౌండర్ కం చైర్మన్ కేఆర్ నాగరాజన్ తెలిపారు. రామ్‌రాజ్‌తో భాగస్వామ్యం పట్ల ఆనందం వ్యక్తం చేసిన అభిషేక్ బచ్చన్.. ఆ సంస్థతో కలిసి పని చేయడానికి ఆసక్తితో ఉన్నానని పేర్కొన్నారు.

సరికొత్త చరిత్ర సృష్టించిన ఓలా ఎలక్ట్రిక్..

న్యూఢిల్లీ, నవంబర్ 19 (జనంసాక్షి) : దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈవీ యూవీలర్ మేకర్ ఓలా సమస్యలతో పాటు విజయాలనూ రుచిచూస్తోంది. ప్రధానంగా కంపెనీ సేల్స్ విషయంలో మార్కెట్ లీడర్?గా కొనసాగుతున్నప్పటికీ.. సర్వీస్ విషయంలో మాత్రం భారీగా విమర్శలు ఎదుర్కొంటోంది. ఈ క్రమంలో నవంబర్ నెలలో శ్రీలంకలో జరిగిన క్వాలిటీ కంట్రోల్ సర్కిల్స్‌పై 49వ ఇంటర్నేషనల్ కన్వెన్షన్‌లో ఓలా ఎలక్ట్రిక్, భారతదేశపు అతిపెద్ద ఫ్యూర్-ప్లే ఈవీ కంపెనీగా ఉన్న ఓలా.. తన ఫ్యూచర్‌ఫ్యాక్టరీలో మొత్తం మహిళా వర్క్‌ఫోర్స్‌తో మైలురాయి విజయాన్ని సాధించింది. 14 దేశాల నుండి పరిశ్రమ సహచరులతో పోటీ పడి ఓలా ఎలక్ట్రిక్ మొదటి భారతీయ ఈవీగా చేసింది. అయితే కంపెనీ దీనిని సాధించటానికి నాణ్యత, ఆవిష్కరణ, కార్యాచరణ నైపుణ్యంలో నాయకత్వాన్ని ప్రదర్శించింది. ఫ్యాక్టరీలోని పెయింట్ షాప్, మోటార్ షాప్, జనరల్ అసెంబ్లీ లైన్, బ్యాటరీ షాప్, వెల్డింగ్ షాప్‌లో గ్రామీణ నేపథ్యం నుంచి వచ్చిన మహిళలు తమ పనిని చూపించారు. ఇది ఖర్చు సామర్థ్యాలు, నాణ్యత, భద్రత మెరుగుదలతో పాటు ఉత్పాదకత పెంపుదలకు దోహదపడే పరిష్కారాలతో స్థిరత్వంపై కంపెనీ దృష్టిని ప్రతిబింబిస్తుంది. ఐసీక్యూసీసీలో ఈ గుర్తింపు మా ఫ్యూచర్‌ఫ్యాక్టరీలో ఈవీ విప్లవానికి నాయకత్వం వహిస్తున్న అద్భుతమైన ప్రతిభావంతులైన మహిళలు నిదర్శనమని కంపెనీ ప్రతినిధి వెల్లడించారు. భారతీయ ఆటోమోటివ్ మాన్యుఫ్యాక్చరింగ్ ల్యాండ్‌స్కేప్‌లో ఈ మార్పును ప్రారంభించినందుకు తాము చాలా సంతోషంగా ఉన్నాని, ఎక్కువ మంది మహిళలను షాప్ ఫ్లోర్‌లపైకి తీసుకురావడానికి కట్టుబడి ఉన్నామని ఆయన పేర్కొన్నారు.

అవార్డు గెలుచుకున్న ప్రాజెక్ట్‌లు..

ఈ క్రమంలో శ్రీలంకలో పెయింట్ షాప్, మోటర్ షాప్, జనరల్ అసెంబ్లీ లైన్, బ్యాటరీ షాప్, వెల్డ్ షాప్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న ఐదు టీమ్స్ క్రింది ప్రాజెక్ట్‌లకు గోల్డ్ అవార్డును గెలుచుకున్నాయని కంపెనీ వెల్లడించింది.

పెయింట్ షాప్: ఆపరేటింగ్ ఖర్చులను తగ్గించడంలో సహాయపడే వినూత్న ఆప్టిమైజేషన్ వ్యూహాలను ప్రదర్శించడంలో ప్రాజెక్ట్ ఇమిడి ఉంది.

మోటార్ విభాగం : కాస్ట్ ఆఫ్ పూర్ క్వాలిటీని తగ్గించడం ద్వారా ఉత్పత్తి పోటీతత్వాన్ని పెంపొందించడంలో ఓలా ప్రయత్నాలను ప్రాజెక్ట్ హైలైట్ చేసింది.

జనరల్ అసెంబ్లీ: ఫ్రంట్ ఫోర్క్ సబ్-అసెంబ్లీ ప్రక్రియలో సామర్థ్యాన్ని పెంచడం ద్వారా బృందం సమర్థవంతంగా సమయానుకూలంగా మార్కెట్‌ను వేగవంతం చేసింది.

బ్యాటరీ షాప్: పెరుగుతున్న కస్టమర్ డిమాండ్‌లను తీర్చడానికి బ్యాటరీ ప్యాక్ ఉత్పాదకతను పెంచడంపై ఈ ప్రాజెక్ట్ దృష్టి పెట్టింది.

వెల్డ్ షాప్: ఈ ప్రాజెక్ట్ ఆపరేటింగ్ సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి, వర్క్‌ఫ్లోలను క్రమబద్ధీకరించడానికి రోబోటిక్స్ నిర్గమాంశను మెరుగుపరచడానికి ప్రాధాన్యతనిచ్చింది.

విపణి

వార్తలు మెటాపై రూ.231 కోట్ల జరిమానా

● డేటా షేరింగ్ పై యూజర్ల ఆందోళన..

న్యూఢిల్లీ, నవంబర్ 19 (జనంసాక్షి) : ఈ రోజుల్లో డేటా షేరింగ్, డేటా బ్రీచ్ గురించి మనం తరచుగా చూస్తున్నాము. అయితే దీనికి సంబంధించి తాజాగా కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) మెటా(వాట్సాప్ పేరెంట్ కంపెనీ) పై రూ. 213.14 కోట్ల జరిమానా విధించింది. వాట్సాప్ 2021 ప్రైవసీ విధానాన్ని ఉల్లంఘించినందుకు ఈ జరిమానా విధించారు. ఇందుకు కారణం వాట్సాప్, ఫేస్‌బుక్ వంటి ఇతర మెటా సంస్థల మధ్య డేటా షేరింగ్‌ను మెటా తప్పనిసరి చేసింది, దింతో యూజర్ ప్రైవసీ గురించి ఆందోళనలను లేవనెత్తింది . యాంటీ-ట్రస్ట్ రెగ్యులేటర్ ఆదేశాలు జారీ దీని పై సీసీఐ రెండు సంబంధిత మార్కెట్‌లను గుర్తించింది. ఒకటి భారతదేశంలో స్మార్ట్‌ఫోన్‌ల ద్వారా ఓటీటీ మెసేజింగ్ యాప్స్ మరొకటి భారతదేశంలో ఆన్‌లైన్ డిస్ ప్లే యాడ్స్. వీటిలో వాట్సాప్ ఆధిపత్యంగా ఉండగా ఇంకా మెటా ప్రముఖ స్థానంలో ఉంది. 2021 ప్రైవసీ విధానం ప్రకారం, యూజర్లు వాట్సాప్‌ను ఉపయోగించడాదానికి డేటా కలెక్షన్ అండ్ ఫేస్‌బుక్‌తో తప్పనిసరి షేరింగ్‌ని అంగీకరించాలి. సీసీఐ ఈ టేక్-ఇట్-ఆర్-లీవ్-ఇట్ విధానాన్ని అన్యాయమైన షరతుగా పరిగణించింది, ఇలా చేయడం కాంపిటేషన్ చట్టం, 2002లోని సెక్షన్ 4(2)(ఏ)(ఐ)ని ఉల్లంఘించినట్లే. దీనికి తోడు వాట్సాప్ యూజర్ డేటా (సెక్షన్ 4(2)(సి))ని ఉపయోగించుకోవడం ద్వారా ఆన్‌లైన్ డిస్‌ప్లే అడ్వర్టైజింగ్ మార్కెట్‌లో పోటీదారులకు ఎంట్రీ పై అడ్డంకులు సృష్టించినందుకు మెటాని దోషిగా సీసీఐ కనుగొంది.

కాంపిటేషన్-వ్యతిరేక పద్ధతులను అరికట్టడానికి, సీసీఐ మెటా అండ్ వాట్సాప్‌లకు కొన్ని ఆదేశాలు జారీ చేసింది, వీటిలో ముఖ్యమైనవి ప్రకటనల కోసం డేటాను షేర్ చేయడం. దీని ప్రకారం వాట్సాప్ ఐదేళ్లపాటు ప్రకటనల కోసం మెటా కంపెనీలతో యూజర్ డేటాను షేర్ చేయడం నిషేధించబడింది. అయితే మెరుగైన ట్రాన్స్పరెన్సీ కూడా ఖచ్చితం చేసింది, దీనిలో వాట్సాప్ మెటా కంపెనీలతో షేర్ చేసిన డేటాను స్పష్టంగా వివరించాలి. ఇంకా, ఆప్ట్-అవుట్ ఆప్షన్ కింద యాప్‌లో నోటిఫికేషన్స్ అండ్ యాప్ సెట్టింగ్‌ల ద్వారా సర్వీస్-సంబంధిత డేటా షేరింగ్‌ని నిలిపివేయగల అప్షన్ యూజర్లకు ఉండాలి. వాట్సాప్ ప్రైవసీ పాలసీ అప్‌డేట్‌పై దర్యాప్తు జనవరి 2021లో ప్రకటించిన పాలసీ అప్‌డేట్ యూజర్స్ డేటాను వాట్సాప్ పేరెంట్ సంస్థ ఫేస్‌బుక్ (ఇప్పుడు మెటా)తో షేర్ చేసుకోవాలని లేదా ప్లాట్‌ఫారమ్‌కు యాక్సెస్ కోల్పోయే ప్రమాదం ఉందని తప్పనిసరి చేసింది. దీని ద్వారా యూజర్ ప్రైవసీ ఇంకా డేటా భద్రతపై హెచ్చరికను పెంచింది ఇంకా ప్రపంచవ్యాప్తంగా యూజర్ల నుండి ఎదురుదెబ్బ తగిలింది. అయితే గతంలో కూడా డేటా షేరింగ్ సంబంధించి చాల వార్తలు వెలుగులోకి వచ్చిన సంగతి మీకు తెలిసిందే.

జాతీయం అంతర్జాతీయం

ప్రాణం తీసిన రీల్స్ పిచ్చి..

● నీటిలో దూకి ప్రాణం తీసుకున్న యువకుడు

అమరావతి, నవంబర్19 (జనంసాక్షి) : రీల్స్ పిచ్చి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఎక్కడపడితే అక్కడే రీల్స్ చేస్తుంటారు. లైకుల కోసం, షేర్ల కోసం ప్రాణాల మీదకు తెచ్చుకుంటారు. కొంతమంది రైల్వే ట్రాకుల మీద రీల్స్ చేస్తూ ప్రాణాల మీదకు తెచ్చుకుంటే మరికొందరు ఎత్తైన ప్రదేశాల్లో రీల్స్ చేస్తూ ప్రాణాల మీదకు తెచ్చుకుంటారు. ఇక మరికొంతమంది అయితే నీళ్లలో దూకి స్టంట్స్ చేస్తుంటారు. అలానే ఓ యువకుడు రీల్స్ పిచ్చితో నీటిలో దూకి ప్రాణం తీసుకున్నాడు. ఈత వస్తే నీటిలో దూకచ్చు రీల్స్ చేయొచ్చు.కానీ కనీసం ఈత కూడా రాకుండా నీళ్లలో దూకడం ఆశ్చర్యకరం. పరిగెత్తుకుంటూ వచ్చిన యువకుడు కాలువలో దూకేశాడు. కానీ ఆ కాలువలో నుండి తిరిగి పైకి రాలేదు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. నీటిలో దూకిన యువకుడి కోరిక కూడా వీడియో వైరల్ అవ్వడమే. వీడియో అయితే వైరల్ అయింది కానీ ఆ లైకులు, షేర్లు చూసుకునేందుకు యువకుడు లేకుండా పోయాడు. నీటిలో దూకి తిరిగి లేవకపోవడంతో స్నేహితులు వెళ్లి చూడగా అప్పటికే ప్రాణాలు కోల్పోయాడు. వీడియో వైరల్ అవ్వడంతో నెటిజన్లు తమదైన రీతిలో కామెంట్లు పెడుతున్నారు. ఈత రానిదే అందులో ఎందుకు దూకావు రా అంటూ ఓ నెటిజన్లు కామెంట్ పెడితే మరో నెటిజన్ బ్రో అనుకున్నదే జరిగింది. బాగా వైరల్ అయ్యాడు..కానీ సక్సెస్ చూసుకోలేకపోయాడు అంటూ వ్యంగ్యంగా కామెంట్ పెట్టాడు. సోషల్ మీడియా పిచ్చితో కేవలం ప్రాణాలు పోవడమే కాదు.. పరువు పోవడం, సంసారాలు నాశనం అవ్వడం లాంటి ఘటనలు కూడా జరుగుతూనే ఉన్నాయి.

థాయిలాండ్‌లో నరకయాతన

● 80గంటల పాటు చిక్కుకున్న ప్రయాణికులు

న్యూఢిల్లీ, నవంబర్ 19 (జనంసాక్షి) : థాయ్‌లాండ్ నుంచి దిల్లీకి బయలుదేరిన ఎయిరిండియా ప్రయాణికులకు చేదు అనుభవం ఎదురైంది. విమానంలో పలుమార్లు సాంకేతిక లోపం తలెత్తడంతో వారంతా 80 గంటలుగా ఆ దేశంలోనే చిక్కుపోయారు. ఈ మేరకు సంఘటనకు సంబంధించి ప్రయాణికులు సోషల్ మీడియాలో పెట్టిన పోస్టులు వైరల్‌గా మారాయి. ఎయిరిండియాకు చెందిన ఓ విమానం 100 మందికి పైగా ప్రయాణికులతో నవంబరు 16న థాయ్‌లాండ్ నుంచి దిల్లీకి బయలుదేరింది. టేకాఫ్ అయిన కాసేపటికే దానిలో సాంకేతిక లోపం తలెత్తింది. దీంతో గంటల పాటు ప్రయాణికులు వేచి చూడాల్సి వచ్చింది. అలా 80 గంటలుగా థాయ్‌లాండ్‌లోని ఫుకెట్‌లో చిక్కుకుపోయాం అంటూ సామాజిక మాధ్యమాల్లో పోస్టు పెట్టారు. దిల్లీకి వెళ్లేందుకు ప్రయాణికులంతా సిద్ధమయ్యారు. కానీ, విమానంలో చిన్న సాంకేతిక లోపం తలెత్తినట్లు ఎయిర్‌లైన్స్ మాకు తెలియజేసింది. దీంతో తొలుత ఆరు గంటల పాటు ఎయిర్‌పోర్టులోనే వేచి చూశాం. ఆ తర్వాత సిద్ధంగా ఉన్న విమానంలో మమల్ని ఎక్కించారు. టేకాఫ్ అయిన రెండు గంటల తర్వాత ఫుకెట్‌లో మళ్లీ విమానాన్ని ల్యాండ్ చేశారు. మరోసారి సాంకేతిక లోపం కారణంగానే అత్యవసర ల్యాండింగ్ చేసినట్లు సిబ్బంది తెలిపారు. అలా 80 గంటలుగా ఎయిర్‌పోర్టులోనే చిక్కుకుపోయాం. చిన్నారులు, పెద్దలు ఎంతో ఇబ్బంది పడుతున్నారని ఓ ప్రయాణికుడు పోస్టు పెట్టాడు. ఈ సంఘటనపై ఎయిర్‌లైన్స్ సంబంధిత వర్గాలు స్పందించాయి. టేకాఫ్ తర్వాత సాంకేతిక లోపం కారణంగా అత్యవసర ల్యాండింగ్ చేయాల్సి వచ్చింది. ప్రయాణికులకు వసతులు కల్పించాం. కొందరిని వారి గమ్యస్థానాలకు చేర్చేందుకు ఏర్పాట్లు చేశాం. మరో 40 మంది ఇప్పటికీ ఫుకెట్‌లోనే ఉన్నారు. మరి కొన్ని గంటల్లో వారిని కూడా సురక్షితంగా పంపించేందుకు ప్రయత్నిస్తున్నామని పేర్కొన్నాయి.

ఇంటిలిజెన్స్ చీఫ్‌గా తులసీ గబ్బార్డ్

● పాక్ ఉగ్రవాదంపై గట్టి చర్యలకు ఛాన్స్

న్యూఢిల్లీ, నవంబర్19(జనంసాక్షి) :త్వరలో అమెరికాలో ఏర్పాటు కాబోయే ట్రంప్ ప్రభుత్వంలో ఓ మహిళ నియామకం పాకిస్థాన్‌ను భయపెడుతుంటే.. భారత్‌ను సంతోషపెడుతోంది. ఆమే తులసీ గబ్బార్డ్. నూతన కార్యవర్గంలో అగ్రరాజ్య నేషనల్ ఇంటెలిజెన్స్ అధిపతి. ఆమె ఉగ్రవాద చర్యలకు పూర్తిగా వ్యతిరేకం. పాక్ అనుసరిస్తున్న ఉగ్రవాద చర్యలను ఎప్పుడూ ఖండిస్తూ వచ్చారు. ఒక హిందువు ఈ పదవిని అధిష్ఠించడం ఇదే తొలిసారి. ఉగ్రవాదాన్ని ఏమాత్రం ఉపేక్షించరని ఆమె గత ప్రకటనలు చూస్తే ఇట్టే అర్థమవుతుంది. తులసి భారత మూలాలున్న మహిళనాకాదు..! పూర్తిగా అమెరికా జాతీయురాలు..! అమెరికాలోని మొత్తం 18 నిఘా సంస్థలు డీఎన్ఐ హోదాలో తులసి పర్యవేక్షణలో పనిచేస్తాయి. ప్రపంచంలో ఏ మారుమూల ఏం జరిగినా.. ఇవి సమాచారాన్ని క్షణంలో సేకరిస్తాయి. చివరికి సీఐఏ అధిపతి కూడా ఆమెకు రిపోర్టు చేస్తారు. నిఘా సమాచారాన్ని క్రోడీకరించి రోజువారీ కీలక సమాచారాన్ని అధ్యక్షుడికి ఆమె వెల్లడిస్తారు. 9/11 దాడుల తర్వాత ఏర్పడిన కమిషన్ సూచనల మేరకు ఏర్పాటు చేసిన అత్యంత కీలక పదవి ఇది. అమెరికా కాంగ్రెస్‌లో రిపబ్లికన్లకు మెజార్టీ ఉండటంతో తులసి నియామకానికి తేలిగ్గా ఆమోదముద్ర పడుతుంది. తులసి భారత్‌ను అమితంగా ఇష్టపడతారు. ఆమె మూలాలు ఇక్కడ ఉన్నాయని చాలా మంది భావించేంతగా అభిమానిస్తారు. అయితే.. 2012లో తాను భారతీయురాలిని కాదని ఆమె స్వయంగా వివరణ ఇవ్వాల్సి వచ్చింది. జమ్మూకశ్మీర్‌లో పాక్ ఉగ్రవాదాన్ని తులసి పలు సందర్భాల్లో బహిరంగంగానే తప్పుపట్టారు. పుల్వామా దాడి వేళ సంతాపం తెలిపారు. ఉగ్రవాదులకు వ్యతిరేకంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. టెర్రరిస్టులకు ఆశ్రయం ఇవ్వడం పాక్ మానుకోవాలని హెచ్చరించారు.

బ్రెజిల్ అధ్యక్షుడి హత్యకు కుట్ర

● ఐదుగురు అధికారుల అరెస్ట్..!

బ్రసిల్లా, నవంబర్ 19 (జనంసాక్షి) : బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లులా డసిల్వాను హత్య చేసేందుకు కుట్ర జరిగింది. ఈ కుట్రతో సంబంధం ఉన్న ఐదుగురు అధికారులను బ్రెజిల్ పోలీసులు అరెస్ట్ చేశారు. 2022 ఎన్నికల్లో ఏర్పాటైన ప్రభుత్వాన్ని కూల్చేయడానికి కూడా కుట్ర దారులు ప్లాన్లు వేశారని పోలీసులు తెలిపారు. దేశ ఉపాధ్యక్షుడు గెరాల్డో అల్కిమిన్, సుప్రీంకోర్టు న్యాయమూర్తి అలెగ్జాండ్రే డీ మొరాయిస్ లను కూడా హత్య చేసేందుకు వారు కుట్ర పన్నారని తమ విచారణలో తేలిందని దర్యాప్తు అధికారులు తెలిపారు.

కుట్ర దారుల్లో నలుగురు మిలిటరీ అధికారులు, ఒకరు పోలీసు అధికారి ఉన్నారు. వీరిని అదుపులోకి తీసుకునేందుకు ఐదు అరెస్ట్ వారంట్లు, మూడు సెర్చ్ అండ్ సీజర్ వారంట్లు జారీ చేసినట్లు పోలీసులు తెలిపారు. అనుమానితుల పాస్ పోర్టులను కూడా జప్తు చేసినట్లు చెప్పారు. ఈ కుట్ర అమలు చేసేందుకు ఆర్మీ ప్రత్యేక దళాల్లో మిలిటరీ జవాన్లకు శిక్షణ ఇచ్చారని తేలింది. వీరితోపాటు రిటైర్డ్ ఆర్మీ అధికారి కూడా భాగస్వామిగా ఉన్నాడు. వీరిని అరెస్ట్ చేయడానికి పోలీసు అధికారులకు అలెగ్జాండ్రియా డీ మోరాయిస్ ఆదేశాలు జారీ చేశారు. 2022 నవంబర్, డిసెంబర్ నెలల్లో ఈ కుట్ర జరిగినట్లు తేలింది.

విశాఖతీరంలో వెనక్కి వెళ్లిన సముద్రం

● 200 మీటరల్ఉ వెనక్కి వెళ్లినట్లు గుర్తింపు

విశాఖపట్టణం, నవంబర్19 (జనంసాక్షి) : విశాఖ తీరంలో సముద్రం సయ్యాట ఆడుతోంది. అలలతో ఉవ్వెత్తున ఎగసిపడుతూ ఉండే సముద్రం ఉన్నట్లుండి 200 మీటర్లు వెనక్కి వెళ్లింది. నిత్యం అలలు ఎగసిపడి బీచ్ రోడ్డును తాకేవి. అలాంటిది అలల తాకిడి లేకపోగా సముద్రం వెనక్కి వెళ్లిపోవడంతో స్థానికులు ఆశ్చర్యంతో పాటు భయాన్ని కూడా వ్యక్తం చేస్తున్నారు. వీటితో పాటు సముద్రంలో ఇసుక కోత కూడా ఓ కారణమని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఓషనోగ్రఫీ సైంటిస్టులు అంటున్నారు. అయితే సముద్రంలో ఇలా మార్పులు వచ్చినప్పుడు సందర్శకులు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. విశాఖ బీచ్‌లో మారుతున్న కెరటాల ఆటుపోట్లతో, సాధారణ సమయంలో కనిపించని దృశ్యాలు కనిపిస్తున్నాయి. సముద్రం వెనక్కి వెళ్లిపోవడంతో తీరంలో రాళ్లు తేలి కనిపిస్తున్నాయి. కార్తీక పౌర్ణమి తర్వాత మళ్లీ కెరటాలు వెనక్కి వెళ్ళినట్టు కనిపించాయి. ఆ తర్వాత రోజు కూడా అటువంటి దృశ్యాలే కనిపించాయి. ఇవి పర్యాటకులను తెగ ఆకర్షిస్తున్నాయి. బీచ్‌కు వచ్చిన టూరిస్టులు, సరదాగా ఫొటోలు తీసుకుంటూ సందడి చేస్తున్నారు. గతంలోనూ ఇటువంటి పరిస్థితులు ఏర్పడినప్పటికీ.. వెనక్కు వెళ్లిన సముద్రం మళ్ళీ సాధారణంగా మారింది. పున్నమికి, అమావాస్యకు ఇలా జరగడం సహజమే అంటున్నారు స్థానిక మత్స్యకారులు.

త్వరలో భారత పర్యటనకు రష్యా అధ్యక్షుడు పుతిన్

న్యూఢిల్లీ, నవంబర్ 19 (జనంసాక్షి) : రష్యా అధ్యక్షుడు వ్లాదిమర్ పుతిన్ త్వరలో భారత్‌లో పర్యటించనున్నారు. ఈ మేరకు ఆ దేశ అధ్యక్ష కార్యాలయం క్రెమ్లిన్ ఓ ప్రకటన విడుదల చేసింది. త్వరలో అధ్యక్షుడు పుతిన్ భారత్‌లో పర్యటిస్తారని ఆ ప్రకటనలో పేర్కొంది. పర్యటన తేదీల ఖరారుపై భారత్‌తో చర్చిస్తున్నామని క్రెమ్లిన్ తెలిపింది. పుతిన్ భారత పర్యటన ఖరారైతే రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైన తర్వాత పుతిన్ భారత్‌లో పర్యటించడం ఇదే తొలిసారి కానుంది. గత నెలలో బ్రిక్స్ సదస్సులో భాగంగా రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో సమావేశమైన మోదీ.. వచ్చే ఏడాది భారత్‌లో జరగనున్న 23వ భారత్-రష్యా వార్షిక సదస్సుకు రావాలని పుతిన్‌ను ఆహ్వానించారు. ఈ ఏడాది ఇప్పటికే ఇరువురు నేతలు రెండుసార్లు సమావేశమై ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఉక్రెయిన్‌తో వివాదాలను చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని మోదీ ఇప్పటికే పలుమార్లు రష్యాకు సూచించారు. రష్యా-ఉక్రెయిన్ దేశాల మధ్య శాంతిని పునరుద్ధరించడానికి సహకారం అందిస్తామని మోదీ చెప్పారు. అందులో భాగంగా అప్పుడు జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్‌ను మాస్కోకు పంపించారు.

జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం
20.11.2024

సంక్షిప్తంగా..

హత్య కుట్రపై సమగ్ర విచారణ చేయాలి

మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఫిర్యాదు

మంథని, (జనంసాక్షి) : తనను హత్య చేసేందుకు కుట్ర జరిగినట్లు కాటారం మాజీ జెడ్పీటీసీ, బీజేపీ నాయకులు చల్లా నారాయణరెడ్డి చేసిన వ్యాఖ్యలపై సమగ్ర విచారణ చేయాలని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ స్థానిక టిఆర్ఎస్ నాయకుల ద్వారా మంథని పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం ఫిర్యాదు చేశారు. విచారణ చేసి తన హత్య కుట్రలో బాగస్వాములైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన ఫిర్యాదులో కోరారు.

ఆరుగురు పంచాయతీరాజ్ సిబ్బంది సస్పెన్షన్

కలెక్టర్ ఆదేశాలు

ముత్తారం(జనంసాక్షి): ముత్తారం మండలంలోని పంచాయతీరాజ్ శాఖలో విధులు నిర్వహిస్తున్న ఆరుగురు వ్యక్తులపై సస్పెండ్ చేసినట్లు కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ముత్తారం మండల అభివృద్ధి కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సిబ్బంది కొరత కనిపించడంతో విధులకు గైర్హాజర్ అయిన సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యాలయంలో బయోమెట్రిక్ అటెండెన్స్ రిజిస్టర్లు పరిశీలించగా ఆ ఆరుగురు సిబ్బంది అనుమతి లేకుండా చాలా రోజులుగా విధులకు రావడంలేదని తెలపడం జరిగిందని. పలుమార్లు మెమోలు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్‌కు తెలుపడంతో విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడాన్ని తీవ్రంగా పరిగణిస్తూ సస్పెండ్ చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన ముత్తారం మండలం ఎంపీడీవో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ ఎండి. ఖాదర్ పాషా, జూనియర్ అసిస్టెంట్ వి. నరేష్, కార్యాలయ సభ ఆర్డినేట్ ఎండి. ఫయాజ్, ఎంపీడీవో కార్యాలయలో సిబ్బందిగా పని చేస్తున్న పంచాయతీ కార్యదర్శులు సురేందర్, జైపాల్,ఫయాజ్ లను సస్పెండ్ చేసినట్లు కలెక్టర్ తెలిపారు.

పేదలకు సేవ చేయడం బాధ్యతగా భావించాలి

మాజీ శాసనసభ్యులు, జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు కోరుకంటి చందర్..

గోదావరిఖని, జనంసాక్షి: సేవ చేయడం బాధ్యతగా భావించాలని రామగుండం మాజీ శాసనసభ్యులు, పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. మంగళవారం కోరుకంటి చందర్ కుమార్తే కోరుకంటి ఉజ్వల జన్మదినం సందర్భంగా శ్రీధర్మశాస్త నిత్యాన్నదాన వేదిక ద్వారా గోదావరిఖని ప్రధాన చౌరస్తా పోచమ్మ గుడి వద్ద మహ అన్నదానం కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ చేసారు. ఆయన మాట్లాడుతూ సేవ చేయడం ప్రతి ఒక్కరు తమ విధిగా భావించాలన్నారు. కార్పోరేటర్లు గాధం విజయ కల్వచర్ల కృష్ణ వేణి జనగామ కవిత సరోజినీ బాదె అంజలి శ్రీధర్మశాస్త నిత్యాన్నదాన వేదిక బాధ్యులు కౌటం బాబు , చల్లా రవీందర్ రెడ్డి , నాయకులు నారాయణదాసు మారుతి, బోడ్డుపల్లి శ్రీనివాస్, పిల్లి రమేష్, బోడ్డు రవీందర్, నూతి తిరుపతి , మేతుకు దేవరాజ్ , సట్టు శ్రీనివాస్, కిరన్ జీ, సతీష్, ఇరుగురాల్ల శ్రావన్ , చింటూ, ముద్దసాని సంధ్యా రెడ్డి, రమ్య లక్ష్మి, స్వప్న పాల్గొన్నారు.

రామగుండం సీపీని కలిసిన ఆర్జీ-2 ఏరియా జిఎం

యైటింక్లయిన్ కాలనీ నవంబర్ 19 (జనంసాక్షి) : రామగుండం పోలీస్ కమిషనర్ ఏం.శ్రీనివాస్‌ని మంగళవారం ఆర్జీ – 2 ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య మర్యాద పూర్వకంగా కలిశారు. ఏరియా జనరల్ మేనేజర్‌గా పదవి భాధ్యతలు స్వీకరించిన సందర్భంగా సిపిని శాలువాతో సన్మానించి పూల మొక్కను అందించి పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు ఏరియాకు సంబంధించిన శాంతి భద్రతల విషయాలపై చర్చించారు. ఆయన వెంట ఏరియా సెక్యూరిటి అధికారి షరీఫ్ మహమ్మద్ ఉన్నారు.

నేడు వేములవాడకు సీఎం

ముఖ్యమంత్రి పర్యటనకు పకడ్బందీ భద్రత ఏర్పాట్లు. సభాస్థలిని పరిశీలించిన కలెక్టర్,ఎస్పీ

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, వేములవాడ(జనంసాక్షి): నేడు వేములవాడలో జరిగే ముఖ్యమంత్రి పర్యటనకు అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు ఆదేశించారు.సీఎం పర్యటన నేపథ్యంలో తీసుకోవాల్సిన భద్రత ఏర్పాట్లు , ఇతర చర్యలపై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఉదయం వేములవాడ లోని ఆలయ పరిసరాలకు సీఎం చేరుకుంటారని, అనంతరం రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని తెలిపారు. వేములవాడలో చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేస్తారన్నారు.వేములవాడలో 76 కోట్లతో చేపట్టే శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధి పనులకు, రూ 235 కోట్లతో 4696 మిడ్ మానేరు రిజర్వాయర్ నిర్వాసితులకు నిర్మించే ఇందిరమ్మ ఇండ్ల పనులకు,రూ 50 కోట్లతో చేపట్టే నూలు డిపో నిర్మాణ పనులకు, రూ 45 కోట్లతో చేపట్టే మూలవాగు బ్రిడ్జి నుంచి దేవస్థానం వరకు రోడ్డు విస్తరణ పనులకు, రూ 166 కోట్లతో చేపట్టే వైద్య కళాశాల, హాస్టల్ బ్లాక్ నిర్మాణ పనులకు,రూ 35 కోట్లతో చేపట్టే అన్నదానం సత్రం నిర్మాణ పనులు, రూ 52 కోట్లతో కొనరావుపేట మండలంలో చేపట్టే హై లెవెల్ బ్రిడ్జి పనులు ,రూ మూడు కోట్లతో నిర్మించే డ్రైన్ పనులు మొదలగు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. జిల్లా కేంద్రంలో రూ 26 కోట్లతో నిర్మించిన ఎస్పీ భవనాన్ని, వేములవాడలో రూ కోటి 45 లక్షలతో నిర్మించిన జిల్లా గ్రంథాలయ భవనం,రూ 4 కోట్ల 80 లక్షలతో నిర్మించిన వర్కింగ్ ఉమెన్ హాస్టల్ భవనాన్ని పీఎఫ్ ప్రారంభించనున్నారు. ముఖ్యమంత్రి పర్యటనలు భాగంగా గల్ఫ్ దేశాలలో మరణించిన 17 కుటుంబాలకు రూ 85 లక్షల పరిహారం, 631 శివశక్తి మహిళా సంఘాలకు రూ 102 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాల చెక్కు పంపిణీ చేయనున్నారు. అనంతరం ముఖ్యమంత్రి బహిరంగ సభలో పాల్గొంటారని, సభ అనంతరం అతిథి గృహం వద్ద భోజనం చేసి హెలికాప్టర్ ద్వారా తిరిగి బయలుదేరుతారన్నారు. ముఖ్యమంత్రి పర్యటన కవరేజీకి వచ్చే మీడియా ప్రతినిధులకు భోజన సౌకర్యం కల్పించాలని కలెక్టర్ తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో విధులు నిర్వహించే సిబ్బందికి ప్రత్యేకంగా గుర్తింపు కార్డులు అందిస్తామని, అవి ఉన్నవారిని మాత్రమే పోలీసులు అనుమతిస్తారన్నారు. పకడ్బందీ భద్రత వ్యవస్థ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. హెలీప్యాడ్, శ్రీగెస్ట్ హౌస్,రాజన్న దేవాలయం, అభివృద్ధి పనుల శంకుస్థాపన జరిగే చోట సిబ్బంది తమకు కేటాయించిన విధులను పకడ్బందీగా జరిగేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ముఖ్యమంత్రి నిర్వహించే ప్రత్యేక పూజలు, చెల్లించుకునే మొక్కులకు పూర్తి ఏర్పాట్లు చేయాలని సూచించారు. పర్యటన నేపథ్యంలో కాన్వాయ్ లో పూర్తి సిబ్బందితో కూడిన అంబులెన్స్ ఏర్పాటు చేయాలని, బహిరంగ సభ వద్ద మెడికల్ క్యాంపు పెట్టాలన్నారు.అయన వెంట జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అదనపు కలెక్టర్ ఖిమ్యా నాయక్, అదనపు ఎస్పీలు చంద్రయ్య, శేషాద్రిని రెడ్డి, సీఎంవో సెక్యూరిటీ సిబ్బంది, వేములవాడ ఆర్డిఓ రాజేశ్వర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

చల్లా నారాయణ రెడ్డి.. అసత్య ప్రచారాలు మానుకో..

కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సమ్మయ్య పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు

మంథని(జనంసాక్షి) : దుద్దిల్ల సోదరులపై అసత్య ప్రచారాలు చేయడం మానుకో.. చల్లా నారాయణ రెడ్డి..!, అని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సూర సమ్మయ్య హెచ్చరించారు. మంగళవారం పాలకుర్తిలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశం ఆయన మాట్లాడుతూ ..శ్రీధర్ బాబు మోచేతి నీళ్లు తాగి 100 ఎకరాలు, కోట్ల రూపాయలు సంపాదించి , అన్నం పెట్టిన దేవుని పై ఇలా అసత్య ప్రచారాలు చేయడం మానుకో చల్లా నారాయణ రెడ్డి అని అన్నారు. మంథని నియోజకవర్గంలో శాంతి భద్రతలకు విఘాతం కలుగ చేయడానికి పుట్ట మధుకర్‌తో కుమ్మక్కై నారాయణరెడ్డి కుట్ర పన్నాడని ఆరోపించారు. చల్లా నారాయణ రెడ్డి, పుట్ట మధుకర్ మీ జీవిత చరిత్ర మంథని ప్రజలందరికి తెలుసన్నారు పాలకుర్తి మండల అధికార ప్రతినిధి తలారి శంకర్, ప్రధాన కార్యదర్శి వేల్పుల రాజ్ కుమార్,అర్కల సతీష్, మాజీ ఉప సర్పంచ్ బాలగొని కుమార్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ బడవత్ శంకర్ నాయక్, సింగిల్ విండో డైరెక్టర్ షకీల్ లాల్, ఎగోలాపు రమేష్ గౌడ్, సంపంగి కుమార్, తువ్వా సతీష్ యాదవ్, చిలగని రాజేష్, బడుగు మహేందర్, అంజి నాయక్, మహ్మద్ రఫీ, మహ్మద్ సఫీ, దాసరి సాగర్, వెగ్గిల్లపు అశోక్, సంపంగి లక్ష్మయ్య, గోలుకొండ శంకర్, ఇస్లావత్ రాజేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

చల్ల నారాయణరెడ్డి పై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు

కాటారం మాజీ జెడ్పిటిసి చల్ల నారాయణరెడ్డి పై కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి సూర సమ్మయ్య ఆధ్వర్యంలో మంగళవారం బసంత్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. చట్టపరంగా చర్య తీసుకొని కేసు నమోదు చేయాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆయన వెంట పాలకుర్తి మండల అధికార ప్రతినిధి తలారి శంకర్, ప్రధాన కార్యదర్శి వేల్పుల రాజ్ కుమార్,అర్కల సతీష్, మాజీ ఉప సర్పంచ్ బాలగొని కుమార్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ బడవత్ శంకర్ నాయక్, సింగిల్ విండో డైరెక్టర్ షకీల్ లాల్, ఎగోలాపు రమేష్ గౌడ్, సంపంగి కుమార్, తువ్వా సతీష్ యాదవ్, చిలగని రాజేష్, బడుగు మహేందర్, అంజి నాయక్, మహ్మద్ రఫీ, మహ్మద్ సఫీ, దాసరి సాగర్, వెగ్గిల్లపు అశోక్, సంపంగి లక్ష్మయ్య, గోలుకొండ శంకర్, ఇస్లావత్ రాజేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

కాంగ్రెస్ ప్రభుత్వంలో అందరికీ సమన్యాయం

ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు

నిజంసాగర్ నవంబర్ 19 (జనంసాక్షి) కాంగ్రెస్ ప్రభుత్వం లో ప్రజలందరి అభివృద్ధికి తోడ్పడుతూ సమన్యాయం పొందేలా పదవులు అప్పగిస్తుందని ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు అన్నారు. ఆయన మంగళవారం నాడు పిట్లం నూతన ఏఎంసి చైర్మన్ చికోటి మనోజ్ కుమార్, వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి పాలకవర్గ ప్రమాణ స్వీకారానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో ఏఎంసీ చైర్మన్ లను ఇష్టానుసారంగా నియమించి రైతుల అభివృద్ధికి అడ్డుపడ్డారన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రతీ కార్యకర్తను గుర్తించి అందరి సూచనలు తీసుకొని పదవులను అప్పగించడం జరుగుతుందని అన్నారు. జుక్కల్ నియోజకవర్గం లోని లెండి ప్రాజెక్టును పూర్తి చేసి తీరుతామని అన్నారు. అలాగే నిజంసాగర్ ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా ఏర్పాటు చేసి నిజంసాగర్ అభివృద్ధి చెందాల చేస్తామని అన్నారు. అన్ని మండలాల్లో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు కృషి చేస్తానని ఇప్పటికే కొన్ని మండలాల్లో పనులు కొనసాగుతున్నాయని అన్నారు. నాగమడుగు ప్రాజెక్టు పూర్తిచేసి ఐదు మండలాల రైతాంగానికి పంటలు పండించుకోవడానికి తీరుతామని అన్నారు. ఏఎంసీ చైర్మన్ చీకోటి మనోజ్ కుమార్ మాట్లాడుతూ ఎమ్మెల్యే తనపై నమ్మకంతో ఏఎంసీ చైర్మన్ పదవిని కట్టబెట్టినందుకు బాధ్యతతో పనిచేస్తూ రైతులందరికీ తన సేవలను అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కైలా శ్రీనివాస్, డిసిసిబి చైర్మన్ రమేష్, రెడ్డి జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి రమ్య, మండల పార్టీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్, రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాంరెడ్డి, ఇమ్రోజ్, ప్రజా ఫండరీ, పిట్లం నిజాంసాగర్ మండల కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

బూటకపు హామీలలో మోసం చేస్తున్న కాంగ్రెస్

మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్

కరీంనగర్ ప్రతినిధి(జనంసాక్షి): కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధాల హామీలను కొనసాగిస్తూ పాలన చేస్తుందని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ అన్నారు. మంగళవారం పట్టణంలోని 37వ డివిజన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన ఏ ఒక్క హామీని ఇంతవరకు నెరవేర్చలేదని అన్నారు.ఎప్పుడు నెరవేరుస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల లో కొనుగోలు సరిగా సాగడం లేదని దీనికి తోడు కాంగ్రెస్ ఏదో సాధించినట్లు విజయోత్సవాలు నిర్వహించేందుకు సిద్ధమైందన్నారు. ఏం సాధించారని విజయోత్సవాలకు సిద్ధమయ్యారని ప్రశ్నించారు. హైడ్రా పేరుతో కూల్చివేస్తున్నందుకా, వ్యవసాయాన్ని నిర్వీర్యం చేసినందుకా, తులం బంగారం ఇవ్వనందుకా, వడ్లు కొనుగోలు చేయనందుకా, చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటున్నందుకా విజయోత్సవాలు చేసుకుంటున్నారో ప్రజలకు జవాబు చెప్పాలన్నారు. కేసీఆర్ రైతు బాంధవుడు అని రైతుబంధు సకాలంలో రైతులకు అందించి సాగు చేసుకునేందుకు సహకారం అందించారన్నారు. ఇటీవల హుజురాబాద్ లో మొన్న

లగేచర్లలో దళితులు గిరిజనులపై దాడులు చేస్తూ కేసులు పెడుతూ జైల్లోకి తరలించడం సరైన చర్య కాదని, ప్రభుత్వం రాష్ట్రంలో ఉందో లేదో తెలియడం లేదు అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో రాక్షస పాలన కొనసాగుతుందని ఎద్దేవా చేశారు. వరంగల్ లో ముఖ్యమంత్రి పాల్గొని ప్రజలకు సమాధానం చెప్పి ఇచ్చిన హామీలు ఎప్పుడూ నెరవేరుస్తారో తెలుపాలని కోరారు. రాష్ట్రంలో విద్యాశాఖ పరిస్థితి ఏంటో ఇప్పటికే అర్థం కావడం లేదని, కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు విద్యార్థులకు పంచభక్ష పరమాన్నం లాంటి భోజనం అందించారని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం పురుగుల భోజనం అందిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర మంత్రులు ఇప్పటివరకు లగిచర్ల ఘటనపై స్పందించడం లేదని అక్కడి ప్రజలను పరామర్శించకుండా కక్ష సాధిస్తున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకపోతే బీఆర్ఎస్ తరపున దశల వారి ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కరీంనగర్ మాజీ గ్రంథాలయ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, బీఆర్ఎస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌వి అపజయోత్సవాలు

ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. వరంగల్ డిక్లరేషన్, మహిళలకు ఇచ్చిన హామీలు ఇప్పటికైనా అమలు చేయాలని కోరారు. పది నెలల్లో రాష్ట్రాన్ని పదేళ్ల వెనక్కి తీసుకువెళ్లారని ఆరోపించారు. మంగళవారం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ ప్రకటనలో కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్ రెడ్డి పై మాజీ మంత్రి హరీష్ రావు ధ్వజమెత్తారు. "ఎవరనుకున్నారు ఇట్లవున్నానని.. ఎవరునుకున్నారు ఇట్లవున్నానని' ప్రజాకవి కాళోజీ నినదించినట్లు కాంగ్రెస్ చేతిలో ప్రజలు దగా పడ్డారు. రైతులు దారుణంగా మోసపోయారు. ఆ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకు, అపజయాలను కప్పిపుచ్చుకునేందుకు వరంగల్ వేదికగా విజయోత్సవాలు జరుపుకోవడం సిగ్గుచేటు. ఏం సాధించారని సంబురాలు జరుపుకుంటున్నారు రేవంత్ రెడ్డి. ఇదే వరంగల్ వేదికగా ఇచ్చిన రైతు డిక్లరేషన్‌కు ఏడాది అయినా అతీగతీ లేదు. డిక్లరేషన్‌లో చెప్పిన మొట్ట మొదటి హామీ రూ. 2లక్షల రుణమాఫీ ఇంకా పూర్తి చేయలేదు. ఉపాధి హామీ రైతు కూలీలకు ఏడాదికి ఇస్తాన్న రూ. 12వేలు ఇవ్వనేలేదు. పది రకాల పంటలకు ఇస్తామన్న బోనస్ బోగస్ చేశారు. ఆనాడు మీరు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి అమలు చేయలేదు.

ఏసీబీకి చిక్కిన అవినీతి అధికారులు

రూ.12వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ వైనం

ఏసీబీ డిఎస్పీ రమణమూర్తి ఆధ్వర్యంలో దాడులు

రామగుండం, జనంసాక్షి: అవినీతికి పాల్పడుతున్న అంతర్గం మండల తహసీల్దార్ ఉయ్యాల రమేష్. ఆర్ఐ శ్రీధర్ లను మంగళవారం ఏసీబీ డిఎస్పీ వివి రమణమూర్తి ఆధ్వర్యంలో అవినీతి నిరోధక శాఖ అధికారులు వల పన్ని పట్టుకున్నారు.గత కొన్నిరోజులుగా రామగుండం పట్టణానికి చెందిన ఆలకుంట మహేష్ అనే ట్రాక్టర్ యజమానిని డబ్బుల విషయంలో వేదించంటంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం గత నెల 27న తాను మండలంలోని లింగాపూర్ గ్రామ శివారులోని గోదావరి నది నుండి ఇసుక తరలిస్తున్నని చెప్పి. అంతర్గం ఎస్ఐ వెంకటస్వామి ట్రాక్టర్ను పోలీస్ స్టేషన్కు తీసుకుపోయి. తనను తహసీల్దార్ ఎదుట బైండొవర్ చేసారని. తనకు జరిమానా విధించిగా పెద్దపల్లి ఆర్డీఓ. పేరుతో బ్యాంకులో 25 వేల రూపాయల డీడీ కట్టానని.ఇటీవల ట్రాక్టర్ రిలీజ్ ఆర్డర్ కోసం తాకసీల్దార్ వద్దకు వెళ్లి కలవటంతో నీ ట్రాక్టర్ రిలీజ్ కావాలంటే లక్ష్య రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేసాడని.ఏ లెక్క ప్రకారం ఇవ్వాలి సార్ నేను ఎక్కడ నుండి కట్టాలి. నేను

పట్టుబడ్డ అధికారి రమేష్

పేదవాడిని అని ప్రాధేయ పడిన వినకుండా తీవ్ర పదజాలంతో దూషించాడని వాపోయాడు. తిరిగి రెండు రోజుల తరువాత తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి తహసీల్దార్ ను కలిసి తహసీల్దార్ రమేష్ ను బ్రతిమాలటంతో. రూ 25వేలు డీడీ కట్టి వచ్చి కలువమని చెప్ప టంతో. మూడు రోజుల క్రితం వచ్చి కలవటంతో రూ 50 వేలు ఇవ్వాలని. ఆర్ఐ శ్రీధర్‌ను కావాలని సూచించాడని. అంత ఇవ్వలేను అనటంతో చివరికి రూ.12 వేలు ఇవ్వమనడంతో. తీవ్ర మనస్థాపానికి లోనై ఏసీబీ అధికారులను ఆశ్రయించానని. రూ 12వేలు లంచం తీసుకోగ ఆర్ఐ శ్రీధర్ ను ఏసీబీ అధికారులు పట్టుకున్నారని బాధితుడు తెలిపాడు. కాగా తహసీల్దార్ ఉయ్యాల రమేష్ ను అదుపులోకి తీసుకోగా ఆర్ఐ శ్రీధర్ పరారిలో ఉన్నాడని ఏసీబీ డిఎస్పీ రమణమూర్తి తెలిపాడు. కాగా తహసీల్దార్ ఉయ్యాల రమేష్ గతంలో ధర్మారం తహసీల్దార్ గా పనిచేసిన సమయంలో సైతం ఏసిబీ వలలో చిక్కాడు. అయితే ట్రాక్టర్ ను ఎస్ ఐ తహసీల్దార్ కార్యాలయానికి తరలించారు.

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్ కోయ శ్రీహర్ష

ముత్తారం(జనంసాక్షి): మండలంలోని మచ్చుపేట, మైదంబండ గ్రామాలలో ఐకేపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం తోపాటు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ కోయ శ్రీహర్ష మంగళవారం సందర్శించారు.ఈ సందర్భంగా గ్రామంలోని రైతులు కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన ధాన్యాన్ని పరిశీలించి, ఇప్పటివరకు ఎంత పరిమాణంలో ధాన్యం సేకరించారు, రైస్ మిల్లులకు ఎంత ధాన్యం తరలించారని తదితర వివరాలను కొనుగోలు కేంద్రాల నిర్వహకులను అడిగి తెలుసుకున్నారు.మిల్లర్ల వద్ద ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా అని ఆరా తీశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో ఎక్కడ కూడా తరుగు, పేరిట కోతలు విధించకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గన్నీ బ్యాగుల కొరత నెలకొనకుండా ఉండే విధంగా చూడాలని, నిర్దేశిత మిల్లులకు వెంట వెంటనే ధాన్యం తరలింపు కోసం లారీలు అందుబాటులో ఉండేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని.

రైతుల ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే ఆన్లైన్ లో టాబ్ ఎంట్రీలను పూర్తి చేయాలని ఎక్కడ కూడా రైతులు ఇబ్బందులు పడకుండా అన్ని కేంద్రాలలో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించడం జరిగిందన్నారు.కొనుగోలు కేంద్రం వద్ద ఉన్న రైతులను కలిసి వారికి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.సన్నాలకు ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర క్వింటాలుకు రూ.2320 తో పాటు బోనస్ రూపేణా ప్రభుత్వం రూ.500 చొప్పున చెల్లించనుందని తెలిపారు. మద్దతు ధర బ్యాంకు ఖాతాలలో జమ అయిన వారం పది రోజుల అనంతరం బోనస్ డబ్బులు కూడా జమ అవుతాయని కలెక్టర్ తెలిపారు.ఏ డి ఏ అంజనీ, ఏ ఓ అనూష, శ్రీలేఖ, మండల అభివృద్ధి అధికారి సురేష్ తోపాటు తదితరులు పాల్గొన్నారు

అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి (జనంసాక్షి) తెలంగాణ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు 2024 సందర్భంగా మంగళవారం స్థానిక కళాభారతి లో రాష్ట్ర స్థాయి కళాకారులచే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు పరుస్తున్నారు అభివృద్ధి సంక్షేమ పథకాల కార్యక్రమాలపై కళాకారులు ప్రదర్శనలు ప్రదర్శిస్తున్నారని, ప్రభుత్వం ఇప్పటివరకు ప్రవేశ పెట్టిన పథకాల పై విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నాదని తెలిపారు. మహిళాశక్తీ కార్యక్రమం క్రింద మైక్రో ఎంటర్ ప్రైసెస్, పాడి పరిశ్రమ, క్యాంటీన్ లో నిర్వహణ వంటి కార్యక్రమాలు చేపట్టడం జరుగుచున్నదని తెలిపారు. జిల్లాలో 423 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, రైతుల సంక్షేమం కోసం పండించిన వరి ధాన్యం ను కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి కొనుగోలు చేస్తున్నదని, సన్న వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ ఇవ్వడం జరుగుచున్నదని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల పై ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, అందులో భాగంగా అంతడుపుల నాగరాజు బృందం చే కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 500 రూ.లకే వంటగ్యాస్ సిలిండర్, రెండు లక్షల రుణ మాఫీ వంటి సంక్షేమ కార్యక్రమాలను అమలు పరుస్తున్నదని తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలిపారు. అనంతరం అంతడుపుల నాగరాజు కళా బృందాలచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. తెలంగాణ పోరాట యోధులు, పోతారాజులు, బతుకమ్మ వంటి వాటిపై నృత్య ప్రదర్శనలు, ప్రజా ప్రభుత్వం పిలిచింది, ప్రజా పాలన వచ్చింది అనే అంశాలపై నాటికలను సుమారు 75 మంది కళాకారులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వి.విక్టర్, శ్రీనివాస్ రెడ్డి, బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, ఆర్డీఓ రంగనాథ్ రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, మహిళలు, పాఠశాల విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో టీడీపీకి పునర్వైభవం తెస్తాం

ఈ నెల 20, 24, 26 తేదీలలో సభ్యత్వ నమోదు ప్రారంభం...

**పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి , పోలిట్ బ్యూరో సభ్యులు బక్కిని నరసింహ

తొలి టెస్ట్‌కు ఆసీస్ తుది జట్టు

క్రికెట్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న బోర్డర్ గవాస్కర్ ట్రోఫీకి సమయం ఆసన్నమైంది. భారత్, ఆస్ట్రేలియా మధ్య జరిగే ఈ ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ నవంబర్ 22 నుంచి ప్రారంభం? కానుంది. తొలి టెస్ట్ పెర్త్ వేదికగా జరుగనుంది. ఈ సిరీస్ ఫలితం వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్స్ బెర్త్‌లను ఖరారు చేస్తుంది. ఈ కారణంగా ఈ సిరీస్‌కు ప్రాధాన్యత మరింత పెరిగింది. భారత్ డబ్ల్యూటీసీ ఫైనల్స్‌కు చేరాలంటే ఈ సిరీస్‌లో ఆసీస్‌ను 4-0 తేడాతో ఓడించాల్సి ఉంది. ఇలా జరగడం అంత ఆషామాషి విషయమేమీ కాదు. ఆసీస్‌ను వారి సొంతగడ్డపై ఓడించాలంటే భారత్ ఎంతో శ్రమించాల్సి ఉంటుంది. భారత్ ఈ సిరీస్‌కు ముందు స్వదేశంలో న్యూజిలాండ్ చేతిలో ఘోర పరాభవం (0-3 తేడాతో సిరీస్ కోల్పోయింది) ఎదుర్కొంది. దీని ప్రభావం బీజీటీపై ఎంతో కొంత ఉంటుంది. మరోవైపు ఈ సిరీస్‌కు ముందు టీమిండియాను గాయాల సమస్య వేధిస్తుంది. తొలి టెస్ట్‌కు శుభ్‌మన్ గిల్ అందుబాటులో ఉండడని సమాచారం. వ్యక్తిగత కారణాల (రెండో సారి తండ్రైనందున) చేత రోహిత్ తొలి టెస్ట్‌కు దూరం కానున్న విషయం తెలిసిందే.

తొలి టెస్ట్‌లో ఆస్ట్రేలియా టీమిండియాను నలుగురు పేసర్లతో అటాక్ చేయనుంది. పేస్ త్రయం పాట్ కమిన్స్, జోష్ హాజిల్‌వుడ్, మిచెల్ స్టార్క్‌తో పాటు మిచ్ మార్ష్ టీమిండియాపై నిప్పులు చెరగనున్నారు. పెర్త్ పిచ్ పేసర్లకు అనుకూలంగా ఉంటుంది. భారత బ్యాటర్లు ఆసీస్ పేసర్లను ఏమేరకు ఎదుర్కొంటారో వేచి చూడాలి. ఆసీస్ బ్యాటింగ్ విభాగం విషయానికొస్తే.. డేవిడ్ వార్నర్‌కు రీప్లేస్‌మెం ట్‌గా నాథన్ మెక్‌స్వీని బరిలోకి దిగడం దాదాపు ఖరారైపోయింది. మెక్‌స్వీని.. ఉస్మాన్ ఖ్వాజాతో కలిసి ఆసీస్ ఇన్నింగ్స్‌ను ప్రారంభిస్తాడు. వన్‌డౌన్‌లో మార్నస్ లబూషేన్ బరిలోకి దిగనుండగా.. స్టీవ్ స్మిత్ నాలుగో స్థానంలో బరిలోకి దిగుతాడు. ఐదో స్థానంలో ట్రవిస్ హెడ్ బరిలోకి దిగనుండగా.. ఆల్‌రౌండర్‌గా మిచ్ మార్ష్.. వికెట్‌కీపర్‌గా అలెక్స్ క్యారీ బరిలో ఉంటారు. తొలి టెస్ట్‌లో ఆసీస్ ఏకైక స్పిన్నర్‌తో బరిలోకి దిగనుంది. స్పిన్ విభాగం నుంచి నాథన్ లియోన్ బరిలో ఉంటాడు.

భారత్‌తో తొలి టెస్ట్ ఆసీస్ తుది జట్టు (అంచనా)..

ఉస్మాన్ ఖ్వాజా, నాథన్ మెక్‌స్వీని, మార్నస్ లబూషేన్, స్టీవ్ స్మిత్, ట్రవిస్ హెడ్, మిచెల్ మార్ష్, అలెక్స్ క్యారీ, నాథన్ లియోన్, పాట్ కమిన్స్, జోష్ హాజిల్‌వుడ్, మిచెల్ స్టార్క్

మరో రికార్డుకు 21 పరుగుల దగ్గర్లో కోహ్లి

బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ నవంబర్ 22 (శుక్రవారం) నుంచి మొదలుకానుంది. పెర్త్‌లోని ఆప్టస్ స్టేడియం వేదికగా తొలి టెస్ట్ మ్యాచ్ జరగనుంది. అయితే.. టీమిండియా స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లి గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. పెర్త్ మైదానంలో అతని రికార్డు అద్భుతంగా ఉంది. అయితే.. ప్రస్తుతం విరాట్ కోహ్లి టెస్ట్ క్రికెట్‌లో ఫామ్ లో లేక ఇబ్బంది పడుతున్న సంగతి తెలిసిందే.. ఈ క్రమంలో పెర్త్ లో రాణిస్తాడని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఇప్పటికే పరుగుల సునామీతో ఎన్నో రికార్డులు సొంతం చేసుకున్న విరాట్ కోహ్లి.. అతనిని మరో రికార్డు ఊరిస్తోంది. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో కేవలం 21 పరుగులు సాధిస్తే చరిత్రలో బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో 2,000 పరుగుల మైలురాయిని చేరుకున్న ఏడవ బ్యాటర్‌గా కోహ్లి నిలుస్తాడు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలలో ఇప్పటివరకు 24 టెస్టుల్లో 42 ఇన్నింగ్స్‌లలో 48.26 సగటుతో 1979 పరుగులు సాధించాడు. ఇందులో 8 సెంచరీలు, 5 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. కోహ్లి కంటే ముందు నలుగురు భారతీయ క్రికెటర్లు మాత్రమే ఈ ఘనత సాధించారు.

సత్తాచాటిన భారతీయ తండ్రీ కొడుకులు

వర్‌లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో రాణించిన వత్సల్ మహేశ్వరి, అతని తండ్రి నిఖిల్ మహేశ్వరి గుజరాత్‌లోని కచ్‌కు చెందిన టీనేజర్ వత్సల్ మహేశ్వరి, అతని తండ్రి నిఖిల్ మహేశ్వరి జంట అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించి భారతదేశానికి కీర్తిని తీసుకువచ్చారు. భుజ్‌కు చెందిన 20 ఏళ్ల టీనేజర్ వత్సల్ మహేశ్వరి రష్యాలో జరుగుతున్న జూనియర్ పవర్‌లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో 3 బంగారు పతకాలు సాధించి భారతదేశాన్ని గర్వించేలా చేసాడు. వత్సల్ పవర్‌లిఫ్టింగ్ డెడ్‌లిఫ్ట్ అంతర్జాతీయ పోటీలలో బంగారు పతకాలను గెలుచుకున్నాడు. చిన్న వయసులోనే పవర్‌లిఫ్టింగ్‌లో అద్భుతంగా రాణించి 3 బంగారు పతకాలు సాధించాడు. గతంలో కజకిస్థాన్‌లో జరిగిన పోటీల్లో కూడా వత్సల్ అద్భుతంగా రాణించి రజతం, బంగారు పతకాలు సాధించాడు. అలా ప్రస్తుతం రష్యాలో జరుగుతున్న ఛాంపియన్‌షిప్‌లో 3 బంగారు పతకాలు సాధించాడు. ఇంతకు ముందు వత్సల్ పవర్‌లిఫ్టింగ్‌లో మూడుసార్లు జాతీయ ఛాంపియన్‌గా నిలిచాడు. అతను ఆసియా డెలిఫ్ట్‌లో బంగారు పతక విజేతగా నిలిచాడు. ఇది కాకుండా, అతను 6 సార్లు రాష్ట్ర బంగారు పతక విజేతగా కూడా నిలిచాడు. రష్యాలో జరుగుతున్న జూనియర్ పవర్‌లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో వత్సల్ 82.5 కిలోల విభాగంలో 76.8 కిలోలతో పాటు డెడ్‌లిఫ్ట్‌లో 230 కిలోలు ఎత్తాడు. 540 కిలోల బరువును పూర్తి బలంతో ఎత్తగా, 205 కిలోల బరువును స్క్వాట్‌లో ఎత్తాడు. దీనితో మూడు పోటీల్లోనూ బంగారు పతకాలు సాధించాడు. ఈ ఛాంపియన్‌షిప్‌లో భారతదేశం నుండి మొత్తం 10 మంది పోటీదారులు వివిధ విభాగాలలో పాల్గొన్నారు. ఇకపోతే మరోవైపు వత్సల్ తండ్రి నిఖిల్ మహేశ్వరి కూడా ఈ ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణ, రజత పతకాలను సాధించి భారత దేశానికీ కీర్తిని కీర్తిని తెచ్చిపెట్టాడు. నిఖిల్ మహేశ్వరి 100 కిలోల విభాగంలో 92.3 కిలోల బరువుతో మొత్తం 3 పతకాలు సాధించాడు. ఇందులో ప్రపంచం నలుమూలల నుండి 5 మంది పోటీదారులు పాల్గొన్నారు. నిఖిల్ మహేశ్వరి ఫుల్ పవర్ లిఫ్టింగ్‌లో 495 కిలోల బరువు ఎత్తి బంగారు పతకం, పుష్ అండ్ పుల్ ఛాంపియన్‌షిప్‌లో బంగారు పతకం, బెంచ్ ప్రెస్ పోటీలో రజత పతకం సాధించారు. ఇలా తండ్రీకొడుకులు ప్రపంచస్థాయిలో పతకాలు సాధించి దేశానికి కీర్తి ప్రతిష్టలు తెచ్చారు.

ఆస్ట్రేలియా సిరీస్‌కు భారత జట్టు ప్రకటన

షెఫాలీ వర్మను జట్టు నుంచి తప్పించిన సెలక్టర్లు

ఆస్ట్రేలియాతో జరగనున్న మూడు వన్డేల సిరీస్‌కు భారత మహిళల జట్టును బీసీసీఐ మంగళవారం ప్రకటించింది. హర్మన్‌ప్రీత్ కౌర్ సారథ్యంలో 16 మందితో కూడిన జట్టును వెల్లడించింది. వచ్చే ఏడాది భారత్‌లో జరగను న్న వన్డే ప్రపంచకప్‌ను దృష్టిలో పెట్టుకుని మహిళల జట్టును నిర్మిస్తోంది. ఈ క్రమంలో గత కొన్నాళ్లుగా పేలవ ప్రదర్శన చేస్తున్న షెఫాలీ వర్మను జట్టు నుంచి తప్పించింది. స్వదేశంలో న్యూజిలాండ్‌తో జరిగిన మూడు వన్డేల సిరీస్‌లో షెఫాలీ వర్మ 56 పరుగులే సాధించింది. వన్డే ఫార్మాట్‌లో చివరిగా 2022 జులైలో హాఫ్ సెంచరీ చేసింది. ఆ తర్వాత నుంచి కనీసం 50 మార్క్‌ను అందుకోలేకపోయింది. గాయం కారణంగా కివీస్ సిరీస్‌లో తుది జట్టులో ఆడలేక పోయిన శ్రేయంక్ పాటిల్ కూడా ఆస్ట్రేలియా పర్యటనకు ఎంపిక కాలేకపోయింది.

డబ్బు కోసం... ఢిల్లీని వదల్లేదు

గవాస్కర్ వ్యాఖ్యలపై రిషభ్ పంత్ మండిపాటు

దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్ వ్యాఖ్యలపై టీమిండియా వికెట్ కీపర్ రిషభ్ పంత్ ఘూటుగా బదులిచ్చాడు. కేవలం డబ్బు కోసమే తాను ఢిల్లీ క్యాపిటల్స్‌ను విడిచిపెట్టలేదని పంత్ పేర్కొన్నాడు. సౌదీ అరేబియాలోని జెద్దా వేదికగా నవంబర్ 24, 25వ తేదీల్లో మెగా వేలంలో జరగనున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఐపీఎల్ రిటెన్షన్-ఆక్షన్ గురించి సునీల్ గవాస్కర్ మాట్లాడాడు. ఢిల్లీ క్యాపిటల్స్-పంత్ గురించి కీలక వ్యాఖ్యలు చేశాడు. "ఐపీఎల్ మెగా వేలం భిన్నమైనది. అది ఎలా సాగుతుందో తెలియదు. అయితే రిషభ్ పంత్‌ను ఢిల్లీ క్యాపిటల్స్ తీసుకోవాలని భావిస్తున్నా. కొన్నిసార్లు ఓ ఆటగాడిని ఓ ఫ్రాంచైజీ ఫీజుల ఆధారంగా రిటైన్ చేసుకునే అవకాశాలు ఉంటాయి. కొంతమంది ఆటగాళ్లు మొదటి ప్రాధాన్యత రుసుము కంటే ఎక్కువ ఆశిస్తూ వేలానికి వెళ్లొచ్చు. అయితే ఢిల్లీ క్యాపిటల్స్ కచ్చితంగా పంత్‌ను తిరిగి సొంతం చేసుకుంటుందని భావిస్తున్నా" "ఎందుకంటే ఢిల్లీ క్యాపిటల్స్‌కు కెప్టెన్ కూడా కావాలి. పంత్ జట్టులో లేకపోతే, వాళ్లు సారథిని వెతుక్కోవాల్సి ఉంటుంది. కాబట్టి పంత్ కోసం ఢిల్లీ కచ్చితంగా ప్రయత్నిస్తుంది" అని సునీల్ గవాస్కర్ పేర్కొన్నాడు. దీనికి సంబంధించిన వీడియోను స్టార్ స్పోర్ట్స్ సోషల్ మీడియా అప్‌లోడ్ చేసింది. దానికి పంత్ ట్విటర్‌లో రియాక్ట్ అయ్యాడు. "నా రిటెన్షన్ గురించి తీసుకున్న నిర్ణయం కచ్చితంగా డబ్బు గురించి అయితే కాదు" అని పంత్ కామెంట్ చేశాడు. రూ.2 కోట్ల కనీస ధరతో ఆక్షన్‌కు వస్తున్న పంత్ మెగా వేలంలో ప్రధాన ఆకర్షణగా నిలిచాడు. అతని కోసం ఫ్రాంచైజీలు రూ.కోట్లు కుమ్మరించడం ఖాయమని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. వికెట్ కీపింగ్‌తో విధ్వంసకర బ్యాటింగ్‌తో జట్టును గెలిపించే సామర్థ్యం ఉన్న రిషభ్ పంత్‌ను ఢిల్లీ క్యాపిటల్స్ వదులుకున్న విషయం తెలిసిందే. రూ.47 కోట్లు వెచ్చించి అక్షర్ పటేల్ (రూ.16.50 కోట్లు), కుల్‌దీప్ యాదవ్ (రూ.13.25 కోట్లు), ట్రిస్టన్ స్టబ్స్ (రూ.10 కోట్లు), అభిషేక్ పోరెల్ (రూ.4 కోట్లు) రిటైన్ చేసుకుంది. మిగిలిన రూ.73 కోట్లతో ఢిల్లీ 21 ప్లేయర్లను కొనుగోలు చేయాల్సి ఉంది. కాగా, 2016లో అరంగేట్రం నుంచి గత సీజన్ వరకు పంత్ ఢిల్లీ తరఫునే కొనసాగాడు.

కోహ్లిలా రోహిత్ కెప్టెన్సీ చేయగలడా?

ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ మైకేల్ వాన్ సొంతగడ్డపై న్యూజిలాండ్ చేతిలో ఘోర పరాజయాన్ని చవిచూసిన భారత్ మరో టెస్టు సిరీస్ సమరానికి సిద్ధమవుతోంది. నవంబర్ 22 నుంచి ఆస్ట్రేలియాతో అయిదు టెస్టుల సిరీస్ ఆడనుంది. వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ (2024-25)లో టీమిండియాకు ఇదే చివరి సిరీస్. ముచ్చటగా మూడోసారి డబ్ల్యూటీసీ ఫైనల్‌కు చేరాలంటే రోహిత్ సేనకు ఈ సిరీస్ అత్యంత కీలకం. ఈ సిరీస్‌ను కనీసం 4-0తో విజయం సాధిస్తే ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడకుండా భారత్ ఫైనల్‌కు చేరుకోగలదు. మరోవైపు ఆస్ట్రేలియాకు ఈ సిరీస్ ఎంతో కీలకం కానుంది. శ్రీలంక సిరీస్‌తో కలిపి ఆడాల్సిన ఏడు మ్యాచ్‌ల్లో అయిదు విజయాలు సాధించాల్సి ఉంది. కాగా, గత రెండు ఆస్ట్రేలియా పర్యటనల్లో టీమిండియానే విజయం సాధించింది. 2018/19, 2020/21లో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ విజేతగా భారత్ నిలిచింది. అయితే గత ఆస్ట్రేలియా పర్యటనల్లో టీమిండియా విజయం సాధించడంలో కెప్టెన్‌గా విరాట్ కోహ్లి, కోచ్‌గా రవిశాస్త్రి ముఖ్య పాత్ర పోషించారని ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ మైకేల్ వాన్ అన్నాడు. ఇప్పుడు అదే తరహా ప్రదర్శన ప్రస్తుత రోహిత్ శర్మ, కోచ్ గౌతమ్ గంభీర్ నుంచి ఆశించవచ్చా అని వాన్ ప్రశ్నించాడు. కోహ్లి నాయకత్వాన్ని రోహిత్ భర్తీ చేస్తాడా లేదా అని చూడాల్సి ఉందని, కానీ రవిశాస్త్రి లాంటి మరో కోచ్ అయితే దొరకడని అభిప్రాయపడ్డాడు. "స్టీవ్ స్మిత్ తిరిగి నాలుగో స్థానానికి వచ్చాడు. అతను నిలకడగా పరుగులు చేస్తున్నాడు. ప్రశాంతతో ఉన్నాడు. ఇక విరాట్ కోహ్లికి ఆస్ట్రేలియాలో గొప్ప సక్సెస్ ఉంది. అయితే ఇరు జట్లలోని నాలుగో స్థానంలో వచ్చే ఈ బ్యాటర్లలో.. ఎవరు అత్యుత్తమ ప్రదర్శన చేస్తారనే దానిపై, ఆయా జట్ల విజయావకాశాలు ఆధారపడి ఉన్నాయి. రెండు దశాబ్దాల క్రితం కంగారూల గడ్డపై తొలి ఇన్నింగ్స్‌లో 500 పరుగులను అంచనా వేయొచ్చు. కానీ బుమ్రా, కమిన్స్, స్టార్క్ వంటి బౌలర్ల ప్రదర్శనతో 350 స్కోరు కూడా తీవ్ర పోటీనిచ్చే స్కోరు" "గత రెండు పర్యటన్లలో భారత్ విజయవంతమైంది. అప్పుడు వాళ్లకు ఆకర్షణీయమైన కోచ్ రవిశాస్త్రి ఉన్నాడు. కెప్టెన్‌గా విరాట్ కోహ్లి ఉన్నాడు. ఆస్ట్రేలియాను ఎదుర్కోవాలంటే ఒక్కటే మార్గమని నేను భావిస్తా. దూకుడుగా ఉంటూ ఓ అడుగు ముందుకేస్తూ ఎదుర్కొనేలా సిద్ధమవ్వాలి.

గిరిజన శాఖలో కాంట్రాక్టు ఉద్యోగులకు రెగ్యులర్ చేయాలి

మంత్రి సీతక్కకు వినతి పత్రం అందజేసిన ఆదివాసి సంఘ నాయకులు

ములుగు ప్రతినిధి, నవంబర్ 19(జనంసాక్షి) :
గిరిజన శాఖలో కాంట్రాక్టు పద్ధతిపై ఉద్యోగం చేస్తున్న వారిని రెగ్యులర్ చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్కకి ఆదివాసీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేంద ర్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు అజ్మీరా పూల్‌సింగ్ నాయక్ ఈ రోజు ములుగు ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. గత 25 సంవత్సరాలుగా కాంట్రాక్టు పద్ధతి పై విధులు నిర్వహిస్తున్న గత పాలకులు మోసం చేశారని వివరించారు. గిరిజన ఆశ్రమ పాఠశాలలో 1804 కాంట్రాక్టు ఉపాధ్యాయులు గిరిజన సంక్షేమ గురుకులలో 491 కాంట్రాక్టు బోధనేతర ఉద్యోగులు,గిరిజన సహకార సంస్థలలో 94 మంది కాంట్రాక్టు ఉద్యోగులు ఉన్నారని, ఉద్యోగ భద్రత లేక ఇబ్బంది పడుతున్నారని మంత్రికి వివరించా రు. తెలంగాణ ఉద్యమ కాలంలో పది సంవత్స రాలు, కెసిఆర్ ప్రభుత్వంలో 10 సంవత్సరాలు కాలయాపన చేసి మోసం చేశారని వివరించారు వినతి పత్రం సమర్పించిన వారిలో ఆదివాసీ హక్కుల పోరాట సమితి (తుడుం దెబ్బ)ముఖ్య సలహా దారు పొదుగు శ్రీనాథ్, ఆదివాసీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు బచ్చల ఎర్రయ్య కాంట్రాక్టు ఉపాధ్యాయులు అజ్మీరా మంజు నాయక్, బి రాజు నాయక్, బి బాలాజీ దాస్, బి రాజు నాయక్ పాల్గొన్నారు.

శస్త్రచికిత్సతో పనిలేకుండా వాల్వ్ మార్పిడి

- దేశ, విదేశాల నుంచి వైద్యుల రాక
- ముగిసిన హైదరాబాద్ వాల్వ్స్ 2024

హైదరాబాద్, నవంబర్ 19 (జనంసాక్షి) : శస్త్రచికిత్సతో పని లేకుండా వాల్వ్ మార్పిడి పద్ధతులు (టీఏవీఐ, టీఎంవీఆర్, టీపీవీఆర్) అభివృద్ధి చేయడం లక్ష్యంగా 2019లో ఏర్పాటైన హైదరాబాద్ వాల్వ్స్ మూడో ఎడిషన్ హైదరాబాదులోని పార్క్ హయత్ లో జరిగింది. రెండు రోజుల ఈ సమావేశం ఆదివారం ముగిసింది. 2002లో ప్రపంచంలో తొలి ట్రాన్స్‌కాథెటర్ ఆర్టిక్ వాల్వ్ మార్పిడి (టీవీవీఆర్) నిర్వహించిన ప్రొఫెసర్ అలైన్ క్రిబియర్ జ్ఞాపకార్థం ఈ ఈవెంట్ నిర్వహించారు. ఈ విప్లవాత్మక సాంకేతికతను ప్రపంచవ్యాప్తం చేసిన ఆయన కృషిని గౌరవిస్తూ.. సమగ్ర అకాడమిక్ అనుభవాన్ని అందించేలా ఈ కార్యక్రమాన్ని రూపొందించారు.

ఈ సందర్భంగా హైదరాబాద్ వాల్వ్స్ సీనియర్ కార్డియాలజిస్ట్, కోర్సు డైరెక్టర్ డాక్టర్ పీసీ రథ్ మాట్లాడుతూ హైదరాబాద్ వాల్వ్స్ ఈ ఈవెంట్‌లో పాల్గొనే వారు తమ నగరాల్లో స్ట్రక్చరల్ హార్ట్ ప్రోగ్రామ్‌లను ప్రారంభించడానికి అవసరమైన జ్ఞానం, నైపుణ్యాలతో వెళ్తారన్నారు. మహమ్మారి అనంతరం పూర్తి స్థాయిలో తిరిగి నిర్వహించిన ఈ సమావేశం నిపుణులు కలుసుకోవడానికి, ఈ రంగంలోని మార్గదర్శకుల నుంచి మరింతగా నేర్చుకునేందుకు ఇది ఒక వేదికగా నిలిచిందని చెప్పారు. రెండు రోజుల ఈ ఈవెంట్‌లో దేశ, విదేశాల నుంచి వచ్చిన ప్రముఖ కార్డియోథొరాసిక్ శస్త్రచికిత్స నిపుణులు, ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్టుల మార్గదర్శకత్వంలో 12 క్లిష్టమైన స్ట్రక్చరల్ హార్ట్ కేసులపై లోతైన చర్చలు జరిగాయన్నారు.

మా ఊరికి దారేది?

గుంతలమాయంగా మారిన మండలంలోని అల్లాపూర్ రోడ్డు

- మండలం లోమారుమూల పల్లెకు మార్గం కరువు
- రోడ్లు, వంతెనలు లేక రాకపోకలకు తిప్పలు
- ఆధునికత విస్తరిస్తున్నా అందని రహదారి సౌకర్యం
- కిలోమీటర్ల పాడవునా కాలి నడకే శరణ్యం
- అటకెక్కుతున్న అభివృద్ధి పథకాలు
- ప్రతిపాదనలకే పరిమితమవుతున్న నిధుల వ్యవహారం

దౌల్తాబాద్ నవంబర్ 19(జనం సాక్షి):
ప్రపంచమంతా ఆధునికత వైపు పరుగులు పెడుతూ అంతరిక్షానికి చేరుకునేందుకు ఉవ్విల్లూరుతున్న సమయంలో ఇప్పటికి కనీసరోడ్డు మార్గం లేక మండలంలో అనేక పల్లెలు తల్లడిల్లుతున్నాయి. ప్రభుత్వం రోడ్ల నిర్మాణాల కోసం కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేస్తున్నట్లు జారీచేస్తున్న ప్రకటనలన్నీ కాగితాలకే పరిమితమైపోతున్నాయన్న విమర్శలున్నాయి. రాజకీయంగా, సామాజికంగా అభివృద్ధిపథంలో పయనిస్తున్నట్లు చెప్పుకుంటున్న మండలం లో మారుమూల పల్లెలకు ఇప్పటికి కనీసస్థాయిలో రోడ్డుసౌకర్యం లేకపోవడం ప్రాధాన్యతను సంతరించుకుంటోంది. మండలం లోని అల్లాపూర్ గ్రామస్తులు తమకు రోడ్డు మార్గాలు కావాలని ప్రజలు ఇప్పటికీ అనేక సార్లు ఆందోళనలు చేసినప్పటికీ వారి ఆందోళనలన్నీ అరణ్యరోదనగానే మారుతున్నాయి. ప్రభుత్వ విధానలోపం ఓ వైపు అటవీశాఖ ద్వారా ఏర్పడుతున్న నిబంధనల ప్రతిబంధకాలు మరోవైపు రోడ్ల నిర్మాణానికి శాపంగా మారుతోంది. దీనికి తోడు పాలకుల చిత్తశుద్ధి కూడా పల్లెవాసులకు రహదారి మార్గాన్ని చేరువచేయలేకపోతోంది. రోడ్లతో పాటు వంతెనల నిర్మాణాలు కూడా జరగని కారణంగా ఇప్పటికీ అల్లాపూర్ గ్రామపంచాయతీకి అనుసంధానంగా ఉన్నటువంటి తిమ్మాయపల్లి గ్రామ ప్రజలు కూడా వాగులు, వంకలు దాటాల్సి పరిస్థితి ఏర్పడుతోంది. వర్షాల కారణంగా వాగులు ఉప్పొంగితే తమ గ్రామాలకు చేరుకోలేక రోజుల తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ముఖ్యంగా తిమ్మాయిపల్లి గ్రామ ప్రజలు రేషన్ బియ్యం కొరకు ప్రతి నెల అల్లాపూర్ గ్రామానికి వెళ్లాల్సి ఉంటుంది. అయితే వర్షాకాలం వస్తే రేషన్ బియ్యం కి వెళ్లాలంటే ఇబ్బందులు మాత్రం తప్పవు ఆ గ్రామ ప్రజలకు. అల్లాపూర్ గ్రామస్తులు రోడ్డుసౌకర్యం కోసం ఏళ్ల నుంచి తల్లడిల్లుతునారు. దశాబ్దాల నుంచి రోడ్డు సౌకర్యానికి నోచుకోక గ్రామా ప్రజలు తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నప్పటికీ పాలకులు మాత్రం రహదారుల సమస్యను కనీసస్థాయిలో కూడా పట్టించుకోకపోవడం విమర్శలకు తావిస్తోంది.మండలం లోని అనేక మారుమూల పల్లెల పరిస్థితి ప్రస్తుతం దయనీయంగా మారింది. రహదారుల సౌకర్యం లేని ఈ మారుమూల గ్రామాలు కిలో మీటర్ల కొద్ది కాలినడకపోతే తమ గమ్యస్థానాలకు చేరుకుంటున్నాయి. అల్లాపూర్, నుండి బలంపేట వరకు రోడ్డు సౌకర్యం లేక ఆ గ్రామా ప్రజలు, విద్యార్థులు ఇబ్బందుల పాలవుతున్నారు. గ్రామంలో కనీసంగా 60 మంది విద్యార్థులు బలంపేట గ్రామానికి చదువు కొరకు రోజు కాలినడకన వెళుతుంటారు. అయితే బాలంపేట చుట్టుముట్టు ఉన్నటువంటి గ్రామలా ప్రజలందరూ నిత్యవసరల వస్తువులకు, కొరకు బలంపేట గ్రామానికి వస్తుంటారు. అయితే ఇక్కడ ఉన్నటువంటి అల్లాపూర్ గ్రామ ప్రజలు కూడా బలంపేట్ గ్రామంలో జరుగుతున్నటువంటి వారాంతపు సంతకు వెళ్లాల్సి ఉంటుంది.

ఈ సమయంలో సంతకు వెళ్లాలన్న ఏ యొక్క పనికి వెళ్లాలన్న రోడ్డు మార్గం తప్పనిసరి అయితే ద్విచక్ర వాహనాలు కూడా వెళ్లని సైతం రోడ్డు మార్గం ఉన్నందువలన ప్రజలకు తీవ్రస్థాయిలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అయితే అధికారులు ఇప్పటికైనా మా గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

రాయపర్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో భారీ చోరీ

ఖాతాదారులు భయపడొద్దని అధికారులు సూచించారు

రాయపర్తి, నవంబర్ 19 (జనంసాక్షి) : ఎస్‌బిఐ బ్యాంకులో దొంగలు భారీ చోరీ చేసిన ఘటన రాయపర్తి మండల కేంద్రంలో సోమవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది.సీఐ కే శ్రీనివాస్ రావు తెలిపిన వివరాల ప్రకారం..సోమవారం అర్ధరాత్రి ఎస్‌బిఐ బ్యాంకులోకి కిటికీ ఊచలు తొలగించి దొంగలు చోరబడ్డారని,లాకర్లను గ్యాస్ కట్టర్ సహాయంతో తొలగించి పెద్ద మొత్తంలో బంగారం దోచుకు వెళ్లారని తెలిపారు.ఎంత బంగారం చోరీ చేశారనేది ఎస్బిఐ అధికారులు వివరాలు తెలిపి ఎఫ్ఐఆర్ బుక్ చేసిన అనంతరం వివరాలు అధికా రికంగా తెలియజేస్తామని అన్నారు.డబ్బులు ఏమాత్రం చోరీ కాలేదని కేవలం బంగారం మాత్రమే ఎత్తుకెళ్లారని తెలిపారు.దొంగలు సీసీ కెమెరా యొక్క హార్డ్ డిస్క్ ను సైతం ఎత్తుకెళ్లారని,దొంగలను వీలైనంత త్వరలో పట్టుకుంటామని అన్నారు. ఎస్బిఐ బ్యాంకులో దొంగలు పడ్డారని విషయం తెలుసుకున్న ఖాతాదారులు అధిక మొత్తంలో బ్యాంకు వద్దకు పరుగులు పెట్టి ఆందోళన వ్యక్తం చేశారు.ఖాతాదారులు భయపడద్దని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారులు సూచించారు.క్లూస్ టీం ఫింగర్ ప్రింట్స్‌ను సేకరించి ల్యాబ్ కు పంపించారు.

జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం
20 నవంబర్ 2024

కార్బన్ డయాక్సైడ్ నుండి మిథనాల్ తయారీ ప్లాంట్ ఏర్పాటు

- సింగరేణిలో దేశంలోనే తొలి ప్రయోగాత్మక ప్లాంట్
- రోజుకు 500 కేజీల కార్బన్ డయాక్సైడ్ నుండి 180 కేజీల మిథనాల్ తయారీ
- కోల్ ఇండియా, ప్రైవేట్ సంస్థలతో కలిసి ఏర్పాటు
- ప్రయోగం సఫలమైతే భారీ మిథనాల్ యూనిట్ స్థాపనకు సంసిద్ధం
- డిసెంబరు 31 నాటికి పూర్తి
- సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్

(ప్రత్యేక ప్రతినిధి / జనం సాక్షి) : సింగరేణి సంస్థ మరో వినూత్న వ్యాపార విస్తరణ ఆవిష్కరణకు రంగం సిద్ధమైంది. దేశంలోనే మొట్టమొదటిసారిగా కార్బన్ డయాక్సైడ్ వాయువు నుంచి మిథనాల ను ఉత్పత్తి చేసే ప్రయోగాత్మక ప్లాంటును సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం ఆధారంగా కంపెనీ ఏర్పాటు చేస్తోంది. సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రంలో బొగ్గును మండించగా వెలువడే వాయువు నుండి రోజుకు 500 కేజీల పరిమాణం గల కార్బన్ డయాక్సైడ్ ను సేకరించి, దీనిని హైడ్రోజన్ వాయువుతో కుదింపు చేసి, చివరిగా మిథనాల్ ద్రవాన్ని పొందే ప్రక్రియను ఈ ప్లాంట్‌లో చేపట్టనున్నారు. ఈ ప్రయోగాత్మక ప్లాంట్ నిర్మాణం ఇప్పటికే ప్రారంభమైందని, డిసెంబర్ 31 నాటికి పూర్తవుతుందని సంస్థ చైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ తెలియజేశారు. ఈ త్వరలో రాష్ట్ర ప్రభుత్వ అనుమతితో లాంఛనంగా ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రంలో బొగ్గు మండించగా వచ్చే కర్బన ఉద్గారాలను 99.9 శాతం వరకు వాతావరణంలో కలవకుండా నివారించడం కోసం ఇఎస్‌పీ (ఎలక్ట్రో స్టాటిక్ ప్రెసిపిటేటర్స్)ను నెలకొల్పడం జరిగిందన్నారు. ఈ విధానంలో చివరిగా వాతావరణంలోకి అనుమతించబడిన వాయువు నుండి మాత్రమే ఈ కార్బన్ డయాక్సైడ్ వాయువును స్వీకరించడం జరుగుతుందన్నారు. థర్మల్ పవర్ ప్లాంట్ చిమ్నికి అనుబంధంగా ఈ ప్రయోగాత్మక ప్లాంట్ నిర్మాణం జరుగుతోందన్నారు.

కార్బన్ డయాక్సైడ్ నుండి మిథనాల్ తయారు చేసే ప్లాంట్ లో ఇప్పటికే సివిల్ నిర్మాణాలు పూర్తయ్యాయి. వీటిలో కార్బన్ డైయాక్సైడ్ను సంగ్రహించే యూనిట్ ను, హైడ్రోజన్ జనరేషన్ యూనిట్ ను, కంప్రెషన్ యూనిట్ ను, మిథనాల్ డిస్టిలేషన్ యూనిట్ ను ఏర్పాటు చేయనున్నారు. ఈ యంత్ర విభాగాలలో కొన్ని ఇప్పటికే నిర్మాణ ప్రాంతానికి చేరుకోగా మరికొన్ని ఈ నెలాఖరుకు చేరుకోనున్నాయి. సింగరేణి సౌజన్యంతో, నిర్మాణ సారథ్యంలో కోల్ ఇండియా అనుబంధ రీసర్చ్ యూనిట్ అయిన సీఎం పిడిఐఎల్ వారి ఆర్థిక సహకారంతో, ఈ ప్లాంట్ నిర్మాణం చేపట్టడం జరిగింది. నిర్మాణ బాధ్యత మరియు ప్లాంట్ నిర్వహణను బెంగళూరుకు చెందిన జవహర్లాల్ నెహ్రూ సెంటర్ ఫర్ అడ్వాన్స్‌డ్ సైంటిఫిక్ రీసెర్చ్, బ్రెత్ అప్లైడ్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ వారికి అప్పగించడం జరిగింది. ఈ ప్లాంట్ నిర్మాణానికి సుమారు 20 కోట్ల రూపాయల ఖర్చు కానుంది.

మిథనాల్‌తో బహువిధ వ్యాపార ప్రయోజనాలు

ఈ ప్రయోగాత్మక ప్లాంటు ప్రారంభమైన తర్వాత రోజుకు 180 కేజీల మిథనాల్ తయారు జరగనుంది. ప్రస్తుతం దీనిని ఎవరికీ విక్రయించ బోవడం లేదు. ప్రయోగం విజయవంతం అయితే పెద్ద ఎత్తున మిథనాల్ ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి సింగరేణి సంసిద్ధంగా ఉంది. మిథనాల్ ను ఎరువుల తయారీలో, అక్రిలిక్ ప్లాస్టిక్, సింథటిక్ ఫైబర్ వస్త్రాల తయారీలో, ప్లైవుడ్, పెయింట్స్ తయారీలో కూడా విస్తృతంగా వినియోగిస్తారు. వ్యాపార విస్తరణ చర్యలో భాగంగా పెద్ద ఎత్తున మిథనాల్ ప్లాంట్ ఏర్పాటు చేసి, ఈ మిథనాల్ ను వివిధ పరిశ్రమలకు సింగరేణి సంస్థ అమ్ముకునే అవకాశం ఉంది. దేశీయ అవసరాల కోసం వినియోగిస్తున్న 120 మిలియన్ టన్నుల మిథనాల్ లో దాదాపు 80 మిలియన్ టన్నులను ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నాం. దేశీయంగా ఉత్పత్తి దిశగా ఈ ప్రయోగాత్మక ప్రాజెక్టు విజయవంతం అయితే అది భవిష్యత్లో ఏర్పాటు చేసే ప్లాంట్ల ద్వారా దేశానికి ఎంతో ఆర్థికంగా ఎంతో లబ్ధి చేకూర్చే అవకాశాలు ఉన్నాయి.

రాజ్యాంగాన్ని మార్చేందుకు బిజెపి కుట్రలు

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

రాజన్న సిరిసిల్ల బ్యూరో నవంబర్ 19 (జనంసాక్షి) : రాజ్యాంగాన్ని మార్చాలని కేంద్రంలోని బిజెపి పార్టీ కుట్రలు చేస్తుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. సోమవారం సిపిఎం పార్టీ మూడవ జిల్లా మహాసభలను పురస్కరించుకొని ఆర్డిఓ కార్యాలయం నుండి మహాసభల ప్రాంగణం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. తమ్మినేని సిపిఎం జెండాను ఆవిష్కరించడంతోపాటు అమరవీరులకు నివాళులు అర్పించారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి మూషం రమేష్ అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. ఒకే చట్టం ఒకే ప్రజలు పేరుతో అధికారం అగ్రకులాల చేతుల్లో పెట్టే కుట్రను ప్రజలు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ప్రజల హక్కులను బిజెపి ప్రభుత్వం కాలరాస్తుందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక విస్మరించిందని అన్నారు. 6 గ్యారంటీలో తో పాటు ఏడవ గ్యారంటీగా ప్రజల హక్కుల రక్షణ కూడా చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను విస్మరించారని అన్నారు. హైడ్రా పేరుతో పేదలకు ఇబ్బందులు కలిగిస్తే చూస్తూ ఊరుకోమని తెలిపారు. రెండు లక్షల రుణమాఫీ చేయకుండా చేసినట్టు ప్రచారం చేయడంపై కాంగ్రెస్ వైఖరిని తప్పు పట్టారు. ప్రజల పక్షాన పోరాటాలు చేయడానికి సిపిఎం వేనుకాడదని అన్నారు. వేములవాడ వస్తున్న సందర్భంగా నేత కార్మికుల సంక్షేమం విషయంలో స్పష్టత ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు. జిల్లా చిన్నదైనా అనేక పోరాటాలు ముందు నిలబడిన జిల్లా కమిటీని అభినందించారు. ప్రజల సమస్యలపై పోరాటాలను విస్తరిస్తూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. మహాసభల సందర్భంగా జిల్లాలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన పోరాటాలకు సంబంధించి ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కూరపాటి రమేష్, తప్పెట్ల స్మైలాబ్ బాబు, జిల్లా కమిటీ సభ్యులు కోడం రమణ, గణేష్, మల్లారపు అరుణ్, ప్రశాంత్, జిల్లాలోని అన్ని ప్రాంతాల నుంచి కార్మికులు పాల్గొన్నారు.

నిజాన్ని వెలికి తీయాలి..

- దోషులను శిక్షించాలి..!
- డీజీపీని కోరిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

మంథని, (జనంసాక్షి) : నిజాన్ని వెలికి తీయాలి.. దోషులను శిక్షించాలని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు రాష్ట్ర డిజిపిని కోరారు. రెండు రోజులుగా ఓ నాయకుడు చేసిన అసత్య ఆరోపణలు, రాజకీయ లబ్ది కోసం, ఎంతకైనా దిగజారిపోయే నీచ సంస్కృతి జుగుత్స కలిగిస్తున్నదని అన్నారు. సామాజిక మాధ్యమాలలో ఏది మాట్లాడినా చెల్లుబాటు అవుతుందన్న ధోరణి పెరిగిపోయిందన్నారు. ఇటువంటి నీచ సంస్కృతికి చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. సామాజిక మాధ్యమాలలో చేసిన అసత్య ఆరోపణల మీద సంపూర్ణ విచారణ జరిపించాలని, నిస్పక్షపాతంగా వ్యవహరించి నిజానిజాలను వెలికి తీయాలని, వాస్తవాలను ప్రజలముందు ఉంచాలని రాష్ట్ర డిజిపి నీ లిఖితపూర్వకంగా కోరినట్లు మంత్రి శ్రీధర్ బాబు ఈ సందర్భంగా తెలిపారు.

ఆల్ఫోర్స్ ఈ-టెక్నో స్కూల్ విద్యార్థినికి నృత్య జ్ఞాన జ్యోతి అవార్డు

కరీంనగర్, నవంబర్ 19 (జనంసాక్షి) : సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు మానసిక ఉల్లాసంతో పాటు కళల పట్ల అవగాహన పెరుగుతుందని, విజయం చాలా సులభంగా సాధించవచ్చని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని ఆల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో విద్యార్థినికి నృత్య జ్ఞాన జ్యోతి అవార్డు రావడం పట్ల ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కళలు విద్యార్థులకు నూతన అధ్యాయాన్ని ఆవిష్కరిస్తుందని, కళలపట్ల అవగహనతో పాటు వాటిలోని విషయాలను సమగ్రంగా తెలుసుకోవడం ద్వారా కళలను, సాంప్రదాయాలను, ఆచారాలను మర్యాదచేసిన వారవుతామని తెలిపారు. మన దేశం విభిన్న కళలకు నిలయమని భారతీయులకు కళల పట్ల అపారమైన గౌరవం ఉన్నదని దీనిని దృష్టిలో పెట్టుకొని పాఠశాలలో సైతం అపార అనుభవం కలిగిన కళాకారులచే విద్యార్థులకు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలలో శిక్షణ ఇప్పిస్తూ వివిధ స్థాయిలలో నిర్వహింపబడే పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో ఇటీవల కాలంలో బాసరలో శ్రీ వాగ్దేవి వాద్య సంగీత కళానృత్య సంస్కృతి సంస్థ వారు నిర్వహించినటువంటి శ్రీ జ్ఞాన సరస్వతికి నృత్య అర్చన లో అద్భుత ప్రదర్శన కనబరిచిన టి.వరుణ్య, 6వ తరగతి, నృత్య జ్ఞాన జ్యోతి అవార్డును ప్రధానం చేయడం జరిగిందని, అద్భుతమైన ప్రదర్శన కనబరిచిన విద్యార్థినిని ఘనంగా సత్కరించారు. రానున్నటువంటి రోజులలో మరిన్ని చారిత్రాత్మక విజయాలను నమోదు చేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రోజుకో చావుతో తెల్లవారుతోంది..

- రాజ్యహింసతో రాష్ట్రం తల్లడిల్లుతుంది
- ఎక్స్ వేదికగా కేటీఆర్ మండిపాటు

హైదరాబాద్, నవంబర్ 19 (జనంసాక్షి) : తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అసమర్థ పాలన కారణంగా ఆర్థికంగా చితికిపోయి రైతులు, ఆటోడ్రైవర్లతోపాటు వివిధ వర్గాలకు చెందిన వారు నిత్యం ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. దీనిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా కవితాత్మంగా, తీవ్రంగా స్పందించారు. రోజుకో చావుతో తెలంగాణ తెల్లారుతోందని, కాంగ్రెసోడి కుట్రలకు బలైపోతున్నదని మండిపడ్డారు. రాజ్యహింసతో రాష్ట్రం నిత్యం తల్లడిల్లుతోందని, గాయాలతో గోడుగోడునా విలపిస్తోందని విమర్శించారు. రైతు రారాజుగా బ్రతికిన తెలంగాణలో అన్నదాతల ఆత్మహత్యలు నిత్యకృత్య మాయెనని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధికి చిరునామాగా మారిన రాష్ట్రంలో జీవనోపాధి కరువై బడుగులు బలిపీఠం ఎక్కవట్టెనని ఆయన వాపోయారు. ఇది ఎవడు చేసిన పాపమని, ముమ్మాటికీ మార్పు తీసుకొచ్చిన శాపమేనని పేర్కొన్నారు.

ఇథనాల్ ఫ్యాక్టరీ పనులు ఆపండి..

- కలెక్టర్‌కు రైతుల వినతి

రాజోలి, నవంబర్ 19 (జనంసాక్షి) : ఇథనాల్ ఫ్యాక్టరీ వల్ల తమ గ్రామా శివారు ప్రాంతంలో ఏర్పాటు చేయడం తగదని, ఆ ఫ్యాక్టరీ నిర్మాణం తక్షణమే రద్దు పరచాలని లేదంటే తాము ప్రాణాలకు తెగించి అయినా పోరాటాలు చేస్తామని పది గ్రామాల ప్రజలు డిమాండ్ చేశారు. మంగళవారం జోగులంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బిజెపి జిల్లా అధ్యక్షులు రామచంద్ర రెడ్డి ఆయా గ్రామాల ప్రజలు కలెక్టర్ సంతోష్ కు వినతి పత్రాన్ని సమర్పించారు. తమ గ్రామ శివారు ప్రాంతంలో ఇథనాల్ కంపెనీ వారి వ్యర్థ పదార్థాల నిల్వల కోసం పనులు ప్రారంభిస్తున్నారని వాటిని వెంటనే నిలిపివేసి ఫ్యాక్టరీ అనుమతులను రద్దు చేయాలని కోరారు. ఇందుకు కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ ఇథనాల్ ఫ్యాక్టరీ వలన ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో చిన్న ధన్వాడ మాజీ సర్పంచ్ కుర్వ నారాయణ, నాగేష్, నరసింహులు, విరభద్రయ్య, సత్యనారాయణ, హనుమంతు, శేషిరెడ్డి, దిలీప్ కుమార్ రెడ్డి, జేమ్స్, చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

రాజన్న ఆలయ అభివృద్ధికి ముందడుగు

- ఆలయ పట్టణ సమాంతర అభివృద్ధికి శ్రీకారం
- నేడు వేములవాడలో ముఖ్యమంత్రి పర్యటన
- అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- నిధుల సాధనలో ఫలించిన ఆది కృషి

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి నవంబర్ 19 (జనంసాక్షి) : తెలంగాణ రాష్ట్రంలోనే అతిపెద్ద శైవ క్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి రాకతో ముందడుగు పడనుంది. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కృషితో ముఖ్యమంత్రి పర్యటనకు ముందుగానే నిధుల వరద పారడంతో ఆలయ పట్టణ సమాంతర అభివృద్ధితో పాటు పలు కార్యక్రమాలను ముఖ్యమంత్రి ప్రారంభించడంతో పాటు ఇతర పనులకు శంకుస్థాపన చేయనున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా ఇప్పటికే విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ఎస్పీ అఖిల్ మహాజన్ ఇతర అధికారులు ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు.

రాజన్న దర్శనం ఆలయ విస్తరణకు భూమిపూజ కొరకు నేడు సిఎం హైదరాబాదు నుండి హెలికాప్టర్లో వేములవాడ గుడి చెరువు వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్దకు చేరుకుంటారు. అక్కడి నుంచి కాన్వాయ్ లో ఆలయ గెస్ట్ హౌస్ కు చేరుకొని స్వామి వారిని దర్శించుకుంటారు. అనంతరం శృంగేరి పీఠాధిపతులు నిర్ణయించిన ముహూర్తానికి ఆలయ విస్తరణ పనులకు భూమి పూజ చేయనున్నారు. ఆలయ విస్తరణ కోసం బడ్జెట్లో ఇప్పటికే రూ 50 కోట్ల కేటాయించగా ఇంజనీరింగ్ అధికారుల సూచనలతో అదనంగా మరో రూ 26 కోట్లను కేటాయిస్తూ పరిపాలన అనుమతులు మంజూరు చేశారు.

సభాస్థలి వద్ద ఇతర పనులకు శ్రీకారం..

సిరిసిల్ల నేత కార్మికుల 30 ఏండ్ల చిరకాల కోరిక వేములవాడలో రూ 50 కోట్లతో నూలు డిపోను ఏర్పాటు చేశారు. సభ వేదిక వద్ద నుంచి సిఎం ప్రారంభించడంతో పాటు జిల్లా కేంద్రంలో నిర్మించిన జిల్లా పోలీస్ కార్యాలయం వర్చువల్ గా ప్రారంభిస్తారు. అనంతరం రుద్రంగిలో మంజూరు చేసిన అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్, మేడిపల్లి మండలానికి మంజూరు చేసిన జూనియర్ కళాశాల,మిడ్ మానేరు ముంపు నిర్వాసితులకు 4696 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయగా వీటిని ప్రారంభిస్తారు. చెరువులో మూలవాగులో మురికి నీరు చేరకుండా ఉండేందుకు మూడు కోట్ల 80 లక్షలతో డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు. పట్టణంలో రోడ్ల విస్తరణ కొరకు రూ 47 కోట్ల నిధులు మంజూరు కావడంతో ఆ పనులకు శ్రీకారం చుడతారు. మూలవాగుపై నిర్మిస్తున్న మూడో బ్రిడ్జి నిర్మాణం అర్ధాంతరంగా ఆగిపోవడంతో భూసేకరణ కోసం ఇటీవల ప్రభుత్వం రూ 6.96 కోట్లు మంజూరు చేసింది ఈ పనులను ఆయన ప్రారంభించనున్నారు.

నిధుల సాధనలో ఫలించిన ఆది కృషి....

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన 11 మాసాల్లోనే నియోజకవర్గ అభివృద్ధిపై విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక దృష్టి సారించారు. నియోజకవర్గంలో క్షేత్రస్థాయిలో పర్యటించిన ఆయనకు ప్రతి సమస్యపై సంపూర్ణ అవగాహన ఉండడంతో నిధుల సాధనకు హైదరాబాదులో నడుము బిగించారు. మంత్రులు, ముఖ్యమంత్రి వద్ద నియోజకవర్గ సమస్యలను ప్రస్తావిస్తూ నియోజకవర్గానికి రావలసిన, కావలసిన నిధులు ప్రాజెక్టులను సాధించారు. వీటితో పాటు ముఖ్యమంత్రి పర్యటన నియోజకవర్గ వర్గంతో పాటు రాజన్న సిరిసిల్ల జిల్లా అభివృద్ధికి ఉపయోగించుకునే విధంగా మరిన్ని నిధులు సాధించుకునేందుకు ఇప్పటికే ప్రత్యేక కార్యచరణ రూపొందించినట్లు తెలిసింది. పలు అంశాలను బహిరంగ సభలో ముఖ్యమంత్రి వద్ద ప్రస్తావించి నిధులు మంజూరు చేయించాలని కోరనున్నట్లు సమాచారం.

సీఎం రాకతో రూపురేఖలు మారనున్న వేములవాడ..

నేడు వేములవాడకు రాష్ట్ర ముఖ్యమంత్రి రావడంతో వేములవాడ రూపు రేఖలు త్వరలో మారనున్నాయి. తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన క్రమంలో గత ముఖ్యమంత్రి రాజన్న ఆలయ అభివృద్ధికి ఏటా వంద కొట్లు ఇస్తానని ప్రకటించిన హామీ అమలు కాలేదు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో ఆలయ అభివృద్ధితో పాటు పట్టణాభివృద్ధికి నిధులు కేటాయించడంతో పాటు నేడు ఆలయ అభివృద్ధి పనులకు సిఎం శంకుస్థాపన చేయడంతో ఆలయ రూపురేఖలతో పాటు పట్టణ రూపురేఖలు మారనున్నాయి.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370